


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 138 పేజీలు: 12 వెల: 6.50


'కబుర్ల దేవత'కు కేంద్ర బాలసాహిత్య పురస్కారం 2లో


స్కూళ్లలో హిందీ తప్పనిసరి కాదు: మహారాష్ట్ర 9లో

# రైతులకు లాభసాటిగా కొనుగోళ్లు

## పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి

## హెచ్డీబర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

## మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడచజూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు.

ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సిఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల 3, గుంటూరు2, పలనాడు 1, ప్రకాశం 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సిఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సిఎం ఆదేశించారు.

**ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి..**

పామ్ ఆయిల్‌పై సుంకంతగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సిఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.

రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయంకూడా జరిగినట్టు తెలిపారు. >>2



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# కేంద్రం నుంచి పూర్తి సాయం

## మంత్రి లోకేష్‌కు హామీ ఇచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

### యేడాది కూటమి పాలన సాధించిన ఫలితాలను వివరించిన మంత్రి

### అమిత్‌షాకు 'యువగళం' పుస్తకం అందజేత

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎపి మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం పలువురు మంత్రులను కలిసారు. అందులో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేష్ వివ >>2



బుధవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు

# మడమ తిప్పిన జగన్.. మాట తప్పని లోకేష్

## తల్లికి వందనంతో తల్లుల కళ్లలో వెలుగులు : మంత్రి అనగాని

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మంత్రి నారా లోకేష్ సత్తా చాటుకుని తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకున్నారని ఆర్థిక శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల క్యాంపెయిన్‌లో వైస్ జగన్ మోహన్ రెడ్డి, జగన్ సతీమణి భారతి రెడ్డి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పారని అన్నారు. భారతి రెడ్డి వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారిందని, తీరా గెలిచాక ఒక్కరికే ఇచ్చి జగన్ మడమ తిప్పారని అన్నారు. 2024 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం విద్యా శాఖలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. కీలకమైన ఈ శాఖను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అప్పగించారని అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు జమ చేసి ఇచ్చిన మాట తప్పకుండా హామీ అమలు చేసి లోకేష్ సత్తా చాటారని అన్నారు.

ఇపుడు రాష్ట్రంలో ప్రతి తల్లి కళ్లలో వెలుగులు నింపిన ఘనత లోకేష్‌కు దక్కుతుందని అన్నారు. దీంతో ఖంగుతిన్న వైఎస్సార్సీ నాయకులు లోకేష్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, అయితే డబ్బులు అందుకున్న తల్లులు వాస్తవాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వంకు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు స్వామి, బిసి జనార్దన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐ లవ్ పాకిస్థాన్

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపించా..

### మోడీ గొప్పవ్యక్తి.. ఆయనతో చాలా విషయాలు మాట్లాడా : ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ మరోసారి ప్రకటించుకున్నారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయంలేదని ఫోన్‌కాల్‌లో ట్రంప్‌నకు ప్రధాని మోడీ స్పష్టంచేసిన గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అదేవిధంగా ప్రధాని మోడీని అద్భుతమైనవ్యక్తిగా ట్రంప్ కొనియాడారు. 'ఐ లవ్ పాకిస్థాన్.. మోడీ >>2

# యుద్ధానికి సిద్ధంకండి

## ట్రంప్‌ను హెచ్చరించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### ఇజ్రాయెల్‌పై దాడులు ముమ్మరం చేసిన ఇరాన్, 10 చోట్ల హైపర్ సోనిక్ దాడులు

### అమెరికా జోక్యం చేసుకొంటే నష్టం మరింత తీవ్రం

### ఇరాన్ అంతు చూసేదాకా వదలబోమన్న నెతన్యాహు



ఇజ్రాయెల్ లోని హాఫియా ప్రాంతంలో ఇరాన్ మిస్సైల్ దాడి జరిపిన దృశ్యం



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని

**టెహ్రాన్, జూన్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి బేషరతుగాలొంగిపోవాలని హెచ్చరికలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఖమేనీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాద జియోనిస్ట్ పాలనకు గట్టి సమాధానం చెప్తామని.. వారి పట్ల కనికరం చూపే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బుధవారం తెల్లవారుజామున ఇరాన్ ఇజ్రాయెల్‌పై రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన కొద్దిసేపటికే ఈ పోస్టు పెట్టడం గమనార్హం. ఇజ్రాయెల్‌తో కలిసి టెహ్రాన్ అణుకేంద్రాలపై దాడులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ అధికారి ఇప్పటికే ఉప్పందించారు. టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ప్రకారం.. మంటపోస్టులో పార్సీ భాషలో 'యుద్ధం ప్రారంభమైంది' అని ఖమేనీ పోస్టుచేశాడు. దానితోపాటు ఖైబర్ చారిత్రాత్మక యుద్ధాన్ని సూచిస్తూ కోటద్వారంలోకి కత్తితోప్రవేశించే వ్యక్తి చిత్రం కూడా ఉంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఆరోరోజుకూడా భీకరపోరు కొనసాగుతోంది.

**రెచ్చిపోయిన ఇరాన్.. 10 చోట్ల హైపర్‌సోనిక్ దాడులు..**

ట్రంప్ కఠిన హెచ్చరికల తర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌లో 10 చోట్ల హైపర్ సోనిక్ క్షిపణులతో దాడులకుతెగబడింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) తాజా దాడిని ఒక ప్రకటనలో ధ్రువీకరించడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బుధవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లోని 10 లక్ష్యాలపై ఫతాహ్-1 హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ఐఆర్‌జిసి ధ్రువీకరించింది. 'ఆపరేషన్ హానెస్ట్ ప్రామిస్ 3'లో 11వ దశ కొనసాగుతోందని ప్రభుత్వ టివి చానల్ ద్వారా వెల్లడించింది. ఆక్రమిత భూభాగాల గగనతలంపై పూర్తి నియంత్రణ సాధించామని ప్రకటించుకుంది. యుద్ధం మొదలైందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రకటన తర్వాత టెహ్రాన్ ఈ దాడులు నిర్వహించింది. కాగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ప్రణాళికలు రచిస్తోంది. ఇరాన్ మీడియా ప్రకారం.. ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలోని ఖోజిర్ >>2

# విజయవాడకు చెవిరెడ్డి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిమద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన వైఎస్సార్సీ నేత చెవిరెడి భాస్కరరెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకొచ్చారు. బెంగుళూరులో మంగళవారం ఆయన్ను అరెస్ట్ చేసారు. విజయవాడ సిట్ కార్యాలయంలో విచారణ అనంతరం ఎసిబి కోర్టులో హాజరు పర్చనున్నారు. చెవిరెడ్డితో పాటు అరెస్ట్ అయిన సన్నిహితుడు వెంకటేష్‌నాయుడిని కూడ నగరానికి తీసుకువచ్చారు. వైఎస్సార్సీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసుపై సిట్ అధికారులు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుండి కొల్లగొట్టిన సొత్తులో కొంత మొత్తాన్ని >>2

# 17 మంది ఖైదీల విడుదలకు ఆదేశం

**విజయవాడ.జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కల్గిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కల్గిన ఖైదీల జాబితా రూపొందించింది. దాన్ని హోంశాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలి >>2

# మరో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేతలు రవి, అరుణ, అంజు హతం



మృతిచెందిన గాజర్ల రవి (ఫైల్)

**చర్ల ,జూన్ 18, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా ఒక వైపు నిరసనలు వెల్లువెత్తుతున్న క్రమంలో మరో వైపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఈ నెల 20న ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులకు మరో బిగ్‌షాక్ తగిలింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మారేడుమిల్లి మండలంలోని కింటుకూరు అటవి ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ ఉదయ్ (బిరుసు) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు (ఏఓబి) సభ్యురాలు కేంద్రకమిటీ కమిటి సభ్యుడు చలపతి భార్య వెంకట లక్ష్మీ ృ చైతన్య ఆలియాస్ అరుణ(రూపే)తో పాటు మరో దళ సభ్యురాలు అంజులు మృతిచెందారు. మారేడుమిల్లి అటవిప్రాంతంలోని కొండ మెదలు చింతకూరు కొయ్యలగూడెం అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరి స్తున్నారన్న సమాచారంతో రంపచోడవరం పోలీసులు గ్రేహండ్స్ బలగాలు సంయుక్తంగా కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఇద్దరు అగ్రనేతలతోపాటు మరో దళ సభ్యురాలు మృతిచెందారు. ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో మూడు ఎకె47 రైఫిల్స్‌తోపాటు మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.. మృతదేహాలను రంపచోడవరం వైద్యశాలకు తరలించనున్నారు..

### బంద్ నేపథ్యంలో అలజడి

**గాజర్ల రవి..శాంతి చర్చల్లో కీలక నేత**

గాజర్ల రవి ఆలియాస్ గణేష్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం ఆయనపై 25 లక్షల రూపాయల రివార్డు ఉంది. నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఉండి అంచెలంచెలుగా >>2

# అమరావతిలో మరో రెండు కీలక ప్రాజెక్టులు

## కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఉమ్మడి సెక్రటేరియట్

### రూ.2787 కోట్లతో నిర్మించేందుకు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో రెండు కీలకమైన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం ఉమ్మడి కేంద్ర సచివాలయం,అక్కడ పనిచేసే ఉద్యోగులకు గృహసముదాయం నిరి ్మంచాలని నిర్ణయించింది. ఈ రెండు ప్రాజెక్టులను రూ.2,787 కోట్లతో చేపట్టనుంది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ 'ఎక్స్'వేదికగా వెల్లడించారు.వీటిలో ఉమ్మడి కేంద్ర సచివాలయా నికి ( కామన్ సెంట్రల్ సెక్రటేరియట్)కి రూ.1,458 కోట్లు,ఉద్యోగుల నివాస >>2

# రాష్ట్రంలో ఉన్నది రెడ్‌బుక్ రాజ్యాంగమే

## నాగమల్లేశ్వరరావు కుటుంబానికి ఏం సమాధానం చెబుతారు?

### సిఎం చంద్రబాబుకు జగన్ ప్రశ్న



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** రాష్ట్రంలో రోజురోజుకీ దారుణమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, మాజీ సిఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈమేరకు నాగమల్లేశ్వరరావు కుటుంబా నికి జరిగిన అన్యాయమే తార్కాణం అని అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటించారు. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు ఘటనను ప్రస్తావించారు. తొలుత, నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోఅభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదన్నారు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం మాత్రమే నడుస్తోందని అన్నారు. ఇందుకు నిదర్శనమే అనటానికి ఆంక్షలుమచ్చుతునక అని >>2

# జగన్ పర్యటనలో అపశ్రుతి


## కాన్వాయ్‌లో అనుమతికి మించి వాహనాలు

### వాహనం ఢీకొని ఒకరి మృతి

2లో

19-6pg2exHMNWJQE.qxd:19-6pg2exHMNWJQE.qxd 01/01/01 7:57 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయిన దృశ్యం

# కేంద్రం నుంచి పూర్తి సాయం

>> రించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఎపిని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.

**ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ తో మంత్రి లోకేష్ భేటీ!**

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌తో మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కడ్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కడ్ వాకబుచేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు. ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కడ్ అన్నారు. ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను ఉపరాష్ట్రపతి ధన్కడ్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

**కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో లోకేష్ భేటీ**

పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఎపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఎపికి వస్తున్నాను.

జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేష్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

# లాభసాటిగా కొనుగోళ్లు

>> ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జులై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సిఎం సూచించారు. 365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని, అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> ఎదిగి కేంద్రకమిటీ సభ్యుడిగా ఎఒబి కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నారు.వైస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత 2004 అక్టోబర్ నెలలో జరిగిన శాంతిచర్చల్లో రవి కీలకపాత్ర పోషించారు.గణేష్ సోదరులు అశోక్ సారయ్యలు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసారు.సారయ్య గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా ఆశోక్ పోలీసులకు లొంగిపోయాడు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పనిచేస్తున్నట్లు తెలిసింది. గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది..

**ముగిసిన అరుణ శకం..**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి భార్య అరుణ.ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవాణిపాలెం గ్రామానికి చెందినది. నాలుగు దశాబ్దాల ఉద్యమంలో అనేక ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నది.తిరుపతి అలిపిరి ఘాట్ రోడ్డులో అప్పటి ఇప్పటి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై జరిగిన దాడి ఘటనలో విశాఖ జిల్లా మాజీ ఎంఎల్ ఏ కొలారి సర్వేశ్వరరావు పాటు అనేక ఎన్‌కౌంటర్లలో ఈమె ప్రమేయం ఉన్నట్లు చెబుతారు. మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలి ఎఒబి కమిటీ మెంబర్ ప్రస్తుతం పనిచేస్తుంది. అరుణ భర్త మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి జనవరి 20న చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. భర్త మృతిచెందిన ఐదునెలలకే అరుణ మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ మృతిచెందడం గమనార్హం..

# ఐ లవ్ పాకిస్థాన్

>> అద్భుతమైన వ్యక్తి. మంగళవారం రాత్రి ఆయనతో మాట్లాడాను. మేం భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నాం. పాకిస్థాన్-భారత్‌ల మధ్య యుద్ధాన్ని ఆపింది నేనే. పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ చాలా ప్రభావవంతమైన వ్యక్తి. పాకిస్థాన్ వైపు నుంచి మునీర్, భారత్ తరఫున మోడీ తదితరులు యుద్ధానికి తెరదించేందుకు చొరవ చూపారు. రెండు ప్రధాన అణ్వస్త్ర దేశాల మధ్య యుద్ధాన్ని ఆపాను' అని మీడియాతో ట్రంప్ పేర్కొన్నారు.

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపానంటూ ట్రంప్ పదేపదే చెబుతున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేశాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ తొలిసారిగా దీనిపై స్పందించారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి ప్రధాని మోడీ స్పష్టంగా చెప్పినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

## మాజీ మంత్రి కాకాణిని వెంటాడుతున్న కోర్టు కేసులు

**నెల్లూరు క్రైమ్, జూన్ 18, ప్రభాతవార్త:** మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కోర్టు కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ ఊరట మాత్రం లభించడంలేదు. తాజాగా బుధవారం ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి సంతకం ఫోర్జరీ చేసి గ్రావెల్ మట్టిని తరలించిన కేసులో 14 రోజులు రిమాండ్ విధిస్తూ జిల్లా రెండవ అదనపు మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో అక్రమ గ్రావెల్ తరలింపులో కాకాణి ఏ 2గా ఉన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జూలై 2వ తేది వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశించారు. అనంతరం కాకాణిని పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. అంతక్రితం ఎస్సీ, ఎస్టీ కేసులో కాకాణి బెయిల్ ఫిటిషన్ విచారణను ఈనెల 20కి ఎస్సీ,ఎస్టీ న్యాయస్థానం వాయిదా వేసింది.

## దౌత్యవేత్తల పునర్నియామకానికి భారత్-కెనడా అంగీకారం

**టొరంటో, జూన్ 18:** నిజ్జర్ హత్యతో దెబ్బతిన్న భారత్-కెనడా మధ్య సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇటీవలే కెనడా ఎన్నికల్లో అధికార మార్పు జరగడం.. తాజాగా ప్రధాని మోడీ కెనడా పర్యటనతో మొత్తం మారిపోయింది. ట్రూడో పాలనలో తెగిపోయిన సంబంధాలు ఇప్పుడు మళ్లీ బలపడుతున్నాయి. రెండు దేశాల మధ్య పూర్తి దౌత్య సేవలను తిరిగి ప్రారంభించడానికి ఇరు దేశాలు తాజాగా అంగీకారానికి వచ్చాయి. కెనడాలో జరుగుతున్న జి-7 శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీతో మోడీ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు.

# చెవిరెడ్డి

>> గత ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు చేరవేసినట్లు దర్యాప్తులో సిట్ గుర్తించింది.ఈ వ్యవహారంలో కర్త,కర్మ,క్రియగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి వ్యవహరించారు. ఈ ముడుపుల సొమ్మును కలెక్షన్ పాయింట్లకు చేరవేయడంలో ఆయన బాల్యమిత్రుడు,సన్నిహితుడు వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించినట్లు తేల్చింది.వీరిద్దరూ బెంగుళూరు నుండి శ్రీలంకకు పారిపోతుండగా విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు మంగళవారం ఉదయం అడ్డుకున్నారు. చెవిరెడ్డి, వెంకటేష్ నాయుడుపై లుకౌట్ సర్క్యులర్‌లు ఉండటంతో వారిద్దరినీ అక్కడే నిర్బంధించి ఆ సమాచారాన్ని సిట్ అధికారులకు తెలిపారు.సిట్ బృందాలు బెంగుళూరు వెళ్ళి మగంగశారి రిత్రి వారిద్దరినీ అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన నిందితుల సంఖ్య తొమ్మిదికి చేరింది

# విడుదలకు ఆదేశం

>> పింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్ణీత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ. 50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరుకావాలని నిర్దేశించింది. విడుదలైన ఖైదీలు ఏదేని క్రిమినల్ నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది.

# పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు 30కి పూర్తి: మంత్రి నిమ్మల

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి పనులను జూన్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకోవడం జరిగిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎమ్. వెంకటేశ్వర రావు, ఇఎన్‌సి నరసింహ మూర్తితో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతిపై మంత్రి సమీక్షించడం జరిగిందని తెలిపారు. మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30 కి నాటికి నీరు అందించాలని ఉద్దేశ్యంతో అందుకు అనుగుణంగా షెడ్యూల్ నిర్ణయించడం జరిగిందన్నారు. ఎనిమిది ప్యాకేజీలతో కూడిన పనులను వేగవంతం చేసే క్రమంలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్యాజీలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనుల పురోగతి పై ప్యాకేజీ కింద వివిధ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులు పురోగతి, ప్రస్తుత యదార్ధ స్థితి పై సమీక్షించినట్లు వివరించారు.. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లో వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే ఆమేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియ చేయగా, ఏ విధమైన వివరణ కోరడం జరిగింది వాటిని అందచెయ్యాలన్నారు. ఆయా ప్యాకేజీ కింద పనులు చేపట్టడం లో నిర్లక్ష్య వైఖరి ఉంటే, రొటీన్ పద్ధతిలో వివరణ కోరడం సముచితం కాదని తెలిపారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం 20 రోజుల సమయం ఉందని, ఈ 20 రోజులు అత్యంత కీలకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, నీరు విడుదల చేయాలని లక్ష్యం తో ఉందని, మీరు దృష్టి పెట్టి, సంకల్పంతో ముందుకు అడుగులు వేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారుపోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై అప్డేట్: సమాచారం ఉండాలన్నారు.ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

## 'కబుర్ల దేవత'కు కేంద్ర బాలసాహిత్య పురస్కారం

### సాహిత్య యువ పురస్కారానికి మైరావణ నవల ఎంపిక

**న్యూఢిల్లీ, జూన్ 18:** బాల సాహిత్య, యువ పురస్కారాలను కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించింది. 24 భాషల్లో ఉత్తమ రచనలను ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. తెలుగు భాషకు సంబంధించి గంగిశెట్టి శివ కుమార్ రచించిన 'కబుర్ల దేవత' పుస్తకానికి కేంద్ర బాల సాహిత్య పురస్కారం లభించింది. సాహిత్య యువ పురస్కారానికి ప్రసాద్ సూరి రచించిన మైరావణ నవలఎంపికైంది. భారతీయ భాషల్లో సాహిత్య రంగంలో పలు పుస్తకాలను ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు జ్యూరీ సభ్యులు సిఫారసు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ నేతృత్వంలోని సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అవార్డు గ్రహీల వివరాలు వెల్లడించింది. ఈ యేడాది డోగ్రీ భాషకు సంబంధించి యువ పురస్కారాన్ని ప్రకటించలేదు.

## వారం - వర్జ్యం

తేది : 19-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి ఉ.11.52
ఉత్తరాభాద్ర రా.11.14
వర్జ్యం ఉ.10.28-11.57
దు.ఉ.9.58-10.50, 2) మ.3.13-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:** అనుకోని ఉద్యోగ, విద్యావకాశాలు లభిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ముఖ్యమైన కార్యక్రమాలు సజావుగా పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులనుండి బయటపడతారు.

**సింహం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. స్వల్ప ధనలాభం.

**కన్య :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**తుల:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వస్తులాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**కుంభం :** వివాదాలకు దూరంగా వుండండి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం :** సన్నిహితులను కలిసి మంచి, చెడు పంచుకుంటారు. వృత్తి-వ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతిలో మరో రెండు కీలక ప్రాజెక్టులు

>> సముదాయానికి (జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్)కి రూ.1,329 కోట్లు చెల్లించనుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ చేసిన ఈ ప్రతిపాదనలకు ఆర్థిక శాఖ ఆమోదముద్ర వేసి,ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను కేంద్ర ప్రజాపనుల విభాగం(సిపిడబ్ల్యూడీ) చేపడుతుంది. ఉమ్మడి కేంద్ర సచివాలయ నిర్మాణం కోసం 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాజధానిలో సిపిడబ్ల్యూడీకి 22.53 ఎకరాలు కేటాయించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఎజిసి) పరిధిలో 5.53 ఎకరాలు,దానికి వెలుపల 17 ఎకరాలు ఇచ్చింది. ఆ తర్వాత అధికారం లోకి వచ్చిన వైఎస్సార్సీ అమరావతిపై కక్షగట్టి ఎక్కడి పనులు అక్కడే నిలిపివేసింది. ఒక పక్క జగన్ ప్రభుత్వం మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు దిగడంతో పాటు దాన్ని సవాల్ చేస్తూ కోర్టులో కేసులు నడుస్తుండటంతో అమరావతిలో నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కూడ ముందుకు రాలేదు. 2024లో రాష్ట్రంలో కూటమి అధికారం లోకి వచ్చినప్పటి నుంచి తిరిగి ఆ రెండు ప్రాజెక్టుల్ని పట్టాలెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ వచ్చింది. రాజధానిలో భూ కేటాయింపుల సమీక్ష కోసం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సైతం సిపిడబ్ల్యూడీకి 22.53 ఎకరాల కేటాయింపునకు మళ్ళీ ఆమోదముద్ర వేసింది. ఇది వరకు కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధానిలో విడివిడిగా స్థలాలు కేటాయించగా,ఇప్పుడు వాటిని రద్దు చేసి,కేంద్ర ప్రభుత్వ విభాగాల కార్యాలయాలన్నింటినీ ఒకే ప్రాంగణం లోకి తెచ్చేలా ఉమ్మడి సెక్రటేరియట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీనిపై ఈ ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి విన్నవించారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి పెమ్మసాని వీటి గురించి చర్చిస్తూ వచ్చారు. అన్ని ప్రక్రియలు పూర్తయి ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సమకూర్చడానికి ఆర్థిక శాఖ మంగళవారం ఆమోదముద్ర వేసింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను మరోహర్‌లాల్ ఖట్టర్ పెమ్మసానికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మనోహర్‌లాల్ ఖట్టర్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# యుద్ధానికి సిద్ధంకండి

>> క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ కేంద్రం ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి అత్యంత అవసరమైంది. 2024లో కూడా ఇజ్రాయెల్ దీనిపై దాడి చేసింది.

**లొంగిపోయే ప్రసక్తే లేదు: ఖమేనీ**

తమపై దాడిచేసి ఇజ్రాయెల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ విడియో సందేశం చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు. ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు.

**ఇరాన్‌లో 1,100 లక్ష్యలను ధ్వంసం చేశాం : ఇజ్రాయెల్**

ఇరాన్ అణు ముప్పును తాము ఓ వ్యూహం ప్రకారం అణచివేస్తున్నామని ఇజ్రాయెల్ సాయుధ దళాలు తెలిపాయి. ఇప్పటికే తమ వాయుసేన ఆ దేశంలోని 1,100 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ పేర్కొన్నారు. 'మేము ఓ పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణు ముప్పును నాశనం చేస్తున్నాం. మేము చేసే దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. ఫలితంగా వారి బాలిస్టిక్ క్షిపణులు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి' అని పేర్కొన్నారు. దాడులకు సంబంధించిన విడియోలను కూడా ఇజ్రాయెల్ దళాలు షేర్ చేశాయి. ఇజ్రాయెల్ వాయుసేన విమానాలు గత శుక్రవారం నుంచి ఇరాన్‌పై దాడులు నిర్వహిస్తున్నాయి. పశ్చిమ ఇరాన్, టెహ్రాన్ గగనతలంపై తాము పూర్తిగా పట్టు సాధించినట్లు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 70 ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను ధ్వంసం చేసినట్లు చెబుతోంది. మరోవైపు ఐడిఎఫ్‌కు చెందిన ఓ భారీ డ్రోన్‌ను కూల్చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కూడా ధ్రువీకరించింది. ఇరాన్ సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడులతో టెహ్రాన్‌లోని పలు కీలక ప్రాంతాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. తాజాగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇరాన్‌లో 585 మంది మృతి చెందినట్లు మానవహక్కుల సంఘాలు తెలిపాయి. దాదాపు 1,326 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో 239 మంది టెహ్రాన్ పౌరులు, 126 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం.

# జగన్ పర్యటనలో అపశ్రుతి

## కాన్వాయ్‌లో అనుమతికి మించి వాహనాలు

## వాహనం ఢీకొని ఒకరు మృతి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా ఉదయం 9.30 గంటల ప్రాంతంలో 30 నుంచి 35 వాహనాలు కాన్వాయ్ వాహనాలతోపాటు తాడేపల్లి నుంచి బయలుదేరటం జరిగిందని, రెండు రూట్లలో ప్రజలున్నారని, అదే సమయంలో వివిధ ప్రాంతాల నుంచి కాన్వాయ్‌లోకి మరిన్ని వాహనాలు వచ్చాయని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలోనే ఏటుకూరు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగిన సంఘటనలో వెంళాయపాలెం, నల్లపాడుకు చెందిన చెల్లి శ్రీనియానాయక్ అనే వ్యక్తి మృతిచెందటం జరిగిందని తెలిపారు. ఎపి 26సి 0001 వాహనం.. ఇది కాన్వాయ్ వాహనం కాదని తెలిపారు. ఇది కేవలం ప్రైవేటు వాహనం అని తెలిపారు. దానికి తగిలి కిందకు పడిపోవటం జరిగిందన్నారు. ఎవరూ పట్టించుకోవటం జరగలేదన్నారు. ఆ తర్వాత హైవే పెట్రోలింగ్ పోలీసులు ఎఎస్ఐ రాజశేఖర్ 108కి ఫోన్ చేయటం జరిగిందన్నారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌ద్వారా గుంటూరు జిజిహెచ్‌కు తరలించటం జరిగిందని తెలిపారు. దీంతో మాజీ సిఎంజగన్ సత్తెనపల్లి పర్యటన కార్యక్రమానికి కాన్వాయ్ వాహనంతో పాటు మరో 3 వాహనాలను అనుమతించటం జరిగిందని తెలిపారు. అయితే మరో 25 నుంచి 30 వాహనాలు కలవటం, ప్రజాసమ్మూహం విపరీతంగా రావటం వలనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై వారు ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్రంలో ఉన్నది రెడ్‌బుక్ రాజ్యాంగమే

>> అన్నారు. నాగమల్లేశ్వరరావు రెంటపాళ్ల ఉపసర్పంచ్ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున టిడిపి, జనసేన నేతల తప్పుడు ఆరోపణలతో నాగమల్లేశ్వరరావును పిఎస్‌కు తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ ఘోరంగా అవమనించారని తెలిపారు. టిడిపికి అనుకూల ఫలితాలు రావటంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారన్నారు. ఊరు విడిచిపోవాలని ఆయన్ని వేధించారని జగన్ తెలిపారు. లేకుంటే రౌడీ షీట్ తెరుస్తామని ఏకంగా సిఐ బెదిరించారని అన్నారు. జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును విడిచిపెట్టారని, ఆయన సరాసరి గుంటూరులోని తన సోదరుని ఇంటికి వెళ్లటం జరిగిందన్నారు. అక్కడ నుంచి తన తండ్రికి ఫోన్ చేసి పోలీసులు బెదిరించిన తీరును నాగమల్లేశ్వరావు వివరించారని అన్నారు. పోలీసుల తీరుతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, తన కొడుకుని కాపాడుకోవటానికి వెంకటేశ్వర్లు తీవ్రంగా యత్నించారని, అయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇదిలా ఉండగా నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. ఇందుకు సిఎం చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? అంటూ జగన్ నిలదీశారు.

**కమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం:**

రాష్ట్రంలో కొందరు పోలీసులు కుల ఉన్మాదంతో పనిచేస్తున్నారని మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. కమ్మవారు కేవలం చంద్రబాబుకి ఊడిగం చేయటానికి పుట్టారా? అని జగన్ ప్రశ్నించారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరావు కుటుంబాన్ని పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. స్థానిక డిఎస్పీ హనుమంతరావు కుల ఉన్మాది అని, కమ్మ పుట్టుక ఎందుకు పుట్టావంటూ లక్ష్మీనారాయణ అనే కార్యకర్తను ఆయన అవమానించారన్నారు. అది భరించలేక సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. సిఎం, ఆయన కుమారుడు ఎలాంటి రాజకీయాలు చేస్తున్నారో ఆ వీడియోలో చెప్పారన్నారు. చంద్రబాబూ.. మీకు ఊడిగం చేయటానికి కమ్మవారు పుట్టారా? అని ప్రశ్నించారు.

19-06Pg3 BEZBEZ.qxd:19-06Pg3 BEZBEZ.qxd 01/01/01 8:46 AM Page 1



# పన్ను వసూళ్లలో వేధింపులు వద్దు

## - వ్యవస్థలో లొసుగులు వాడుకుని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామని అనుకుంటే ఇక కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్నుల ఎగవేతకు దారులు మూసేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు రెవెన్యూ టార్గెట్లుకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. మరోవైపు 20 2526 ఆర్థిక సంవత్సరానికి రూ.1.24 లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, సహా వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని చెప్పారు. విశాఖ, విజయవాడ లాంటి నగరాల నుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు. గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్లు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ. 906.12 కోట్లు, మే నెలలో రూ.916 కోట్ల మేర వసూళ్లు అయ్యాయని అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్ నెలలో రూ. 663.29 కోట్లు, మే నెలలో రూ.583 కోట్ల మేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71 శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 43,020 కోట్ల మేరకు వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నూతన మద్యం విధానం ద్వారా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలన్నారు.



ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# న్యాయసేవలో ప్రతిభావంతుడు కృపాసాగర్

## జస్టిస్‌సాగర్ పదవీ విరమణ సందర్భంగా కొనియాడిన సిజె ధీరజ్‌సింగ్ ఠాకూర్



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్టిస్ డా. వి.ఆర్.కె.కృపాసాగర్ పదవి విరమణ ప్రసంగిస్తున్న చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

**విజయవాడ, జూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి ఓపిక, సహనం ఉన్న న్యాయమూర్తిగా జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ పేరుతెచ్చుకున్నారని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. కేసుల వాదన విషయంలో ఇరు పార్టీలకు తమ వాదనను స్వేచ్ఛగా వినిపించుకునే అవకాశాన్ని కల్పించి న్యాయమైన, సంతృప్తికరమైన నిర్ణయాన్ని తీసుకోవడంలో వీరికి వీరే సాటన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ డా.వి.ఆర్.కె. కృపాసాగర్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ సేవలను కొనియాడారు. 1994 లో మునిసిఫ్ మెజిస్ట్రేట్ గా న్యాయ వ్యవస్థలో ప్రస్తానాన్ని ప్రారంభించి న్యాయ సేవలు అందించడంలో మంచి ప్రతిభ కనబరుస్తూ స్వయం కృషితో అంచలంచలుగా ఎదుగుతూ 2022 ఆగస్టు 4 న హైకోర్టు జడ్జి గా నియమించబడ్డారని అభినందించారు. వీరు వ్రాసిన పలు ఆర్టికల్స్ పలు లా జర్నల్స్ లో ప్రచురితమై యువ న్యాయవాదులకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఏ.పి. జ్యూడిషియల్ అకాడమీ బోర్డు గవర్నరుగానే కాకుండా పలు కమిటిల్లో వీరు సభ్యులుగా ఉంటూ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందజేయడం వీరి ప్రతిభకు నిదర్శనమన్నారు. పరిపాలనా పరంగానే కాకుండా న్యాయవ్యవస్థ పరంగా ప్రముఖ సేవలు వీరు అందజేశారన్నారు. హైకోర్టు జడ్జిగా మూడేళ్ల పాటు సేవలు అందజేసిన వీరు విభిన్న అంశాలను పర్యవేక్షిస్తూ అంకిత భావంతో విధులనల నిర్వహిస్తూ పలు కేసులను కూడా పెద్ద ఎత్తున పరిష్కరించి న్యాయ ఎపరమైన అంశాల, చట్టాలపై వీరికి ఉన్న సమగ్ర అవగాహనను, పట్టును నిరూపిం చుకున్నారని ప్రశంసించారు. పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి డా.వి.ఆర్.కె. కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయ అంశాలపై మంచి పట్టుతో అంకిత భావంతో విధులు నిర్వహించే తోటి న్యాయమూర్తులు తనకు మంచి ప్రేరణగా నిలిచారని, వారి స్ఫూర్తి, ప్రేరణతోనే న్యాయ మూర్తిగా తన విధులను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక విలువలు, ఆశయాలు, న్యాయ పరమైన అంశాలను పరిరక్షించే భాద్యత న్యాయమూర్తిపై ఉందన్నారు.

# బాధితురాలు శిరీషకు రూ.5 లక్షల చెక్కు అందించిన నాయకులు

## - కుప్పంలో యాభై సెంట్ల భూమి కేటాయింపు .. పిల్లల చదువుకు చర్యలు!



శిరీషకు 5లక్షల చెక్కు అందజేస్తున్న కడ పి.డి. తదితరులు

**కుప్పం, జూన్ 18 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపల్ పరిధి నారాయణపురంలో చోటు చేసుకున్న ఘటనలో బాధితురాలు శిరీషకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం కుప్పం కడ కార్యాలయంలో ఐదు లక్షల రూపాయల చెక్కును కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితరులు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సంఘటనపై శిరీషతో వారు మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. కుప్పం మున్సిపాలిటీలో శిరీష కుటుంబానికి యాభై సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు పిల్లల చదువుకు తగు చర్యలు తీసుకుంటామని కడ పి.డి. తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ఈసంఘటనను స్వయంగా పర్యవేక్షిసు_్తన్నారన్నారు. ప్రభుత్వం తరపున అన్ని సహాయ చర్యలు చేపడ్తామన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ శిరీష పట్ల జరిగిన సంఘటన దారుణమన్నారు. చెట్టుకు కట్టేసి దాడి చేయడం శోచనీయమన్నారు. పేదల ఆర్థిక అవసరాలు అదును చూసుకుని ఎక్కువ వడ్డీ వసూలు చేసే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుందన్నారు.

# ఎపిఇఆర్సీలో సభ్యుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ లో సభ్యుని నియామకానికి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు వారి నామినేషన్లు 9-7-2025లోగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**GY/DSL/02/AUX MOTORS/ 2025 తేది:11.06.2025**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్/డీసెల్/గూటీ వారు క్రింది పనికి ఇ-టెండర్లు కోరుతున్నారు. పని వివరణ : 2 సంవత్సరముల కాలానికి ఎలక్ట్రిక్ లోకోస్ యొక్క ఆక్సిలరీ మోటార్ల మరమ్మతు/పునఃస్థాపన మరియు రీ-వైండింగ్. సుమారు విలువ (రూ)లో: 32,47,071.06 (రూపాయలు ముప్పై-రెండు లక్షల నలభై-ఏడు వేల డెబ్బై-ఒకటి మరియు ఆరుపైసలు మాత్రమే) GST కలిపి. బయానా (రూ) : 65,000.00 (రూపాయలు అరవై-ఐదు వేలు మాత్రమే). ముగింపు తేదీ మరియు సమయం : 04.07.2025 12.00గం. వద్ద. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్, DLS, గూటీ.

**టెండర్ ప్రకటన నం. LGD/L/05/ 2025-26/OT తేది : 16.06.2025**

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ CEE/LGD's వారు, టెండర్ నం. LGD /L/05/2025-26/OT టెండర్‌కు ఇ-టెండర్లు కోరుతున్నారు- ఇ-టెండర్- ముగింపు తేఏఈ: 07.07.2025 15.00గం. వద్ద. బిడ్డర్లు వారి ఒరిజినల్/రివైజ్‌డు బిడ్స్‌ను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు, ఈ టెండర్‌కు సంబంధించి మేన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అటువంటి మేన్యువల్ ఆఫర్ అందినా పట్టించుకోబడదు. కాంట్రాక్టర్లు ఈ టెండర్‌కు సంబంధించి బయానా (బిడ్ సెక్యూరిటీ) మొత్తాన్ని టెండర్ డాక్యుమెంట్‌లలో పేర్కొన్న విధంగా లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయవచ్చును. లేదా ఇ-చెల్లింపు గేట్ వే ద్వారా నగదులో గానీ డిపాజిట్ చేయవచ్చు. బ్యాంక్ గ్యారంటీ బాండ్ ప్రకారం చెల్లుబాటు కాలానికి అవల 60 రోజుల కాలానికి చెల్లుబాటు కలిగివుండాలి. బిడ్స్ యొక్క దాఖలు డెడ్‌లైన్ యొక్క 5 పని రోజులలోపుగా టెండర్ డాక్యుమెంట్‌లో సూచించిన విధంగా నామినేటెడ్ అధికారికి స్వయంగా ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ అందచేయవలెను. BG యొక్క స్కాన్ కాపీని ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS) పై బిడ్‌తో దాఖలు చేయకపోవడం మరియు/లేదా నిర్దిష్ట కాలంలోపుగా ఒరిజినల్ BG దాఖలు చేయకపోవడం వలన మొత్తానికి బిడ్ తిరస్కరించబడుతుంది.

క్ర.సం.01 టెండర్ నం : LGD/L/05/2025-26/OT. పని వివరణ: 2 సంవత్సరాల కాలానికి, CWM/LGDల యొక్క పరిధి క్రింద వివిధ సామర్థ్యాల యొక్క ఎయిర్ కండిషనింగ్ యూనిట్‌లు మరియు ఎయిర్ హేండ్లింగ్ యూనిట్‌ల సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. ప్రకటిత విలువ (రూ): 20,40,098.58/-. (రూపాయలు ఇరవై లక్షల నలభై వేల తొంభై ఎనిమిది మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ (రూ): 40,800/-. పూర్తి చేయు కాలం : అంగీకార పత్రం జారీ అయిన తేదీ నుండి 24 నెలలు. ముగింపు యొక్క తేదీ : 07.07.2025 15.00గం. వద్ద.

వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in టెండర్ యొక్క పూర్తి వివరాలు చూడగల నోటీస్ బోర్డ్ ఉండే చోటు: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ యొక్క కార్యాలయం, క్యారేజి వర్క్ షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

A0897

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# యుపిఎస్ ఆప్షన్లపై ముగుస్తున్న గడువు

## రైల్వే కార్మికులు త్వరపడాలని సూచన

**గుంతకల్లు రైల్వే, జూన్ 18,ప్రభాతవార్త** రైల్వే సిబ్బంది ఏకీకృత పెన్షన్ పథకంలో చేరేందుకు తమ తమ ఆప్షన్స్ ఫారాలను ఈనెలాఖరులోగా తాము పనిచేస్తున్న కార్యాలయాల్లో అందచేసేందుకు కొద్దిరోజుల గడువు మాత్రమే మిగిలిఉంది. ఆలస్యం అమృతం విషం అన్న చందంగా దరఖాస్తులు చేసుకోనివారు తమ సువర్ణ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. తద్వారా ఏమాత్రం ప్రయోజనంలేని ఎన్‌పిఎస్‌లోనే కొనసాగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)పై రెండు దశాబ్దాలుగా కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వ సిబ్బంది ముఖ్యంగా రైల్వేలో జాతీయ స్థాయిలో ఎఫ్ఐఆర్ఎఫ్,ఎన్ఎఫ్ఐఆర్ వంటి జాతీయ స్థాయి ఫెడరేషన్‌ల ఫలితంగా, చేసిన సుదీర్ఘ పోరాటాల వంటి ఫలితంగా ఎట్టకేలకు దిగివచ్చిన కేంద్రం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి దేశవ్యాప్తంగా ఏకీకృత పెన్షన్ పథకాన్ని(యూపిఎస్) అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా సిబ్బందిచే తమ తమ అభిప్రాయాలను తెలుసుకునేందుకుగాను ఆప్షన్లను కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. రైల్వే కార్మికులకు ఎంతో ఉపయోగకరమైన ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్)వలన జరిగే ప్రయోజనాలను రైల్వే కార్మికులకు వివరించేందుకు రైల్వే కార్మిక లోకంలో ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కార్మిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్ ఆద్వర్యంలో ప్రత్యేక సెమినార్‌లను,కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ముందుగా గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో బుధవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. రానున్నరోజుల్లో డివిజన్ పరిధిలోని ప్రముఖ స్టేషన్‌లు అయిన యాద్గిర్,క్రిష్టా,రాయచూరు, మంత్రాలయం,ఆదోని, గుంతకల్లు,తాడిపత్రి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట,కోడూరు,రేణిగుంట,తిరుపతి,వెంకటగిరి, పాకాల,చిత్తూరు,మదనపల్లె,కదిరి,ధర్మవరం,అనంతపురం,డోన్,బుగ్గానిపల్లె,పాణ్యం వంటి స్టేషన్లలో, డిపోలలో ఈ అంశంపై ప్రత్యేక సెమినార్లు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈమేరకు డివిజన్లలోని అన్ని స్టేషన్లలో వివిధ విభాగాలకు చెందిన సంబంధిత సీనియర్ సబార్డినేట్లకు, ఆయా సెక్షన్ల వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న స్టేషన్ ఆపరేటింగ్,కమర్షియల్ విభాగాలతో పాటు ట్రాక్‌మెన్స్,టిఆర్‌డి విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం అందించి వారికి ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్) పథకం ప్రయోజనాలను తెలియపర్చాలన్నారు.

# అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

## ముగ్గురు యువకులు మృతి

**బొండపల్లి ( విజయనగరం జిల్లా),జూన్ 18 ప్రభాతవార్త..** విజయనగరం జిల్లా లోని మండల కేంద్రం బొండపల్లి నుంచి చామలవలస వెళ్లే రహదారిలో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటన లో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. బొండపల్లి యాతవీధికి చెందిన పురం సతీష్, నెల్లి రమణ, దత్తి రాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన బుత్తల దినేష్ లు ఈ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. మృతులు ముగ్గురు 22 ఏళ్ల వయసు కలిగిన వారే. ఒకేసారి ముగ్గురు యువకులు దుర్మరణం పాలవడం తో గ్రామంలో ముఖ్యంగా యాత వీధిలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమాద ప్రదేశంలో మృతుల కుటుంబాల ఆక్రందనలతో ఆ ప్రాంతమంతా విషాదం అలముకుంది,

కాగా మృతులలో ఒకరైన సతీష్ కు ఇటీవల వివాహం నిశ్చయమైంది.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**్డిసచివాలయం,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, రైళ్లు, ఎయిర్ పోర్టులు, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అనుసంధానంతో పాటు వాటి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు.. గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు కలిపి మొత్తంగా 20 కి తగ్గకుండా.. అదే సమయంలో ఖచ్చితంగా 14 ఎయిర్ పోర్టులు ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా అడు గులు వేస్తున్నామన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు.. ఎయిర్ పోర్టుల ళి తయారీకి కన్సల్టెంట్ల ఎంపిక టెండర్ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్.. రాష్ట్రంలోని నాగార్జున సాగర్, ఒంగోలులో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ప్రాజెక్టుల అభివృద్ధి కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబులిటీ స్టడీ రిపోర్ట్ (గినినీళి) తయారీకి కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండర్ ప్రక్రియను చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్టు డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినట్లు మంత్రి తెలిపారు. ఈ రెండు ఎయిర్ పోర్ట్ ల అభివృద్ధిలో భాగంగా ఆయా జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ఇప్పటికే అనుకూలమైన ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు.. వీటికి సంబంధించి ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (తితి।) ముందస్తు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని కూడా పూర్తి చేసిందని తెలియజేశారు.. ఇప్పటికే అమరావతి, కుప్పం ఎయిర్ పోర్టుల అభివృద్ధికి టెక్నో ఎకనామిక్ ఫీజిబులిటీ స్టడీ రిపోర్ట్ (గినినీళి) తయారీకి కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండర్ ప్రక్రియకు ఆమోదం తెలిపామన్నారు...కర్నూలు ఎయిర్ పోర్టులో 2 అభివృద్ధి పనులకు అనుమతి.2025- 26 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు విమానాశ్రయం కార్యకలాపాల కోసం 2 పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతిని ఇచ్చిందని తెలిపారు..

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-Procurement –Tender Notice No.03/CE/ADC/Engg/2025-26, Dt.17.06.2025**

| Sl.No. | Name of the work | ECV |
|---|---|---|
| 1 | Development of Hardscape works for waterbody and development of park at Nulakpeta Cheruvu, Managalagiri in Managalagiri Tadepalli Municipal Corporation, Guntur District, Andhra Pradesh. | Rs.625.00 lakhs |

The bid can be downloaded on "ap-eprocurement" portal @ tender.apeprocurement.gov.in from 19.06.2025 to 03.07.2025 and due date for submission of Bid on 03.07.2025 bid opening on 03.07.2025.

**E-procurement –Tender Notice No.06/HOD/UG&F/ADCL/2025-26, Dt. 11 .06.2025**

| Sl.No. | Name of the work | ECV |
|---|---|---|
| 2 | Development of softscape at APTIDCO Park & Nulakapeta lake development park at Mangalaigiri with 12 months Maintenance during 2025- 26 | Rs. 203.70 Lakh |

The above bid from Sl.No.2 can be downloaded on "ap-eprocurement" portal from 19.06.2025 to 03.07.2025, 3.00PM and due date for submission of Bid on 03.07.2025 up to 3.30PM, bid opening is on 03.07.2025 @ 4.00PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact: Sri. V.S.Dharmaja, Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512

Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada

# ఆగిన మున్సిపల్ స్థలం అమ్మకం

## తిరుపతి నగర కౌన్సిల్‌లో వీగిన ప్రతిపాదనలు

**తిరుపతి,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం,స్మార్ట్‌సిటీ తిరుపతినగరంలో ఎంతో కీలకమైన ప్రాంతంలో ఆర్టీసిబస్టాండుకు,రైల్వేస్టేషన్‌కు మధ్యన వందలకోట్ల రూపాయలు విలువైన ఆస్తి అమ్మకానికి పెట్టిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌కు సమావేశంలో ప్రతిఘటన ఎదురైంది. దీంతో విలువైన కోట్లాదిరూపాయలు ఆస్తి అమ్మకం ఆగిపోయింది. రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికాలం తరువాత మూడుపార్టీలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులతోబాటు నగరపాలకసంస్థ కౌన్సిల్ ఓ డిప్యూటీ మేయర్ స్థలంపై కన్నేశారు. ఈ స్థలాన్ని తమవారికి అప్పనంగా తక్కువ ధరకు కట్టబెట్టేందుకు ఇచ్చిన హామీని నెరవేర్చుకునేలా బుధవారం కౌన్సిల్ సమావేశం ముందుకు వచ్చింది. ఈ విషయం 24గంటలు ముందుగానే తిరుపతిజనంలో చర్చనీయాంశమై సంచలనం రేకెత్తించింది. ఈ విషయంపై "వార్త"లో "మున్సిపల్ కార్పొరేషన్ స్థలం అప్పనంగా దోచేస్తారా!?పాత చాళుక్యలాడ్జి పై కూటమినేతల కన్ను"శీర్షికన కథనం వెలువడింది. దీంతో ఉదయం 7గంటలకల్లా కార్పొరేషన్‌లో వైసిపి బలమున్న కార్పొరేటర్లు దీన్ని అడ్డుకోవాలని ఆ పార్టీ సమన్వయనేత భూమన అభినయ్‌రెడ్డి ఆఘమేఘాలపై విప్ జారీచేశారు. దీంతో ఉన్న 47మంది కార్పొరేటర్లలో 42మంది సమావేశానికి హాజరయ్యారు. వీరిలో 41మంది వైసిపి కార్పొరేటర్లు కాగా 34మంది ఆ స్థలాన్ని అమ్మడాన్ని వ్యతిరేకించారు. స్థలం అమ్మాలని కూటమికి మద్ధతుగా కేవలం 13మంది కార్పొరేటర్లు ఒక టిడిపి కార్పొరేటర్(ప్రస్తుతం డిప్యూటీ మేయర్)తోబాటు 12మంది అనుకూలంగా వ్యవహరించారు. అయితే కూటమి నేతలకు వ్యతిరేకత రావడంతో ,తిరుపతి జనంలో దీనిపై నిరసనలు వెల్లువెత్తడంతో కార్పొరేషన్ స్థలం పాత చాళుక్యలాడ్జి భవనం ఉన్న 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన ఈ ఖరీదైన స్థలం.ఎంతో ప్రాధాన్యత ఉన్న బస్టాండు ప్రాంతంలో అంకణం ధర 15లక్షలు రూపాయలు పలుకుతోంది. మార్కెట్ విలువ కూడా అంతేగా ఉంది. 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన ఈ ఖరీదైన స్థలాన్ని కూటమినేతలు అంకణం 60వేలరూపాయలుగా నిర్ణయించి ,కేవలం 5.54కోట్ల రూపాయలకే తక్కువ ధరకు తమవారికి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. జనంలో నుండి తీవ్రవ్యతిరేకత రావడంతో కార్పొరేటర్లు కూడా జనంవైపు నిలబడ్డారు. గత పదేళ్ళలో ఆ స్థలంపై లేని ఆశలు ఇప్పుడు కూటమిపార్టీల పెద్దలు అందినకాడికి అమ్మేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. సరిగ్గా ఆరునెలల క్రిందట 34మంది కార్పొరేటర్ల మద్దతుతో ఒకేఒక టిడిపి కార్పొరేటర్ ఉపమేయర్ పదవిని చేజిక్కించుకున్నా ఇప్పుడు మున్సిపల్ స్థలం అమ్మకం విషయంలో జనంవైపు వైసిపి మొగ్గుచూపడంతో నగరంలో కూటమికి వ్యతిరేకత ఎదురైందనే చెప్పుకుంటున్నారు.

# చెవిరెడ్డి అరెస్ట్‌కు నిరసనగా వైఎస్సార్సీ నేతల ఆందోళనలు

**తిరుపతిరూరల్, జూన్18 ప్రభాతవార్త:** తమ అభిమాన నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి, బెంగళూరు నుంచి విజయవాడకు చిత్తూరు మీదగా సిట్ అధికారులు తీసుకువెళ్తున్నారని తెలిసి చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ఒదోళనకు దిగారు. తిరుపతి 150 రోడ్డుమీదగా వెళ్తారనే సమాచారంతో వైసిపి శ్రేణులు అర్థరాత్రి నుంచి తెల్లవారేదాక తిరుపతిరూరల్ ఉప్పరపల్లి చెక్‌పోస్టు వద్ద పడిగాపులు గాచారు. చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, తమ్ముడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, బంధుమిత్రులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. పెద్దఎత్తున బైపాస్ రోడ్డుపై బైఠాయించడంతో సమాచారం తెలుసుకున్న సిట్ అధికారులు చెర్లోపల్లి నుంచి జూపార్కు మీదగా అలిపిరి, మంగళం రోడ్డు మీదగా విజయవాడకు తరలించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని, రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, చెవిరెడ్డిని లిక్కర్ స్కామ్‌లో ఇరికించారని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేసారు.

# రైతులకు వేరుశనగ, వరి, పచ్చిరొట్ట విత్తనాలు

## - ఖరీఫ్ సాగుకు ప్రారంభమైన పంపిణీ

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సాగుకు విత్తనాల పంపిణీ ప్రారంభమైంది.వేరుశనగ, జనుము,జీలుగ, పిల్లిపెసర విత్తనాలతో పాటు అన్నీ కలిపిన కిట్స్ డి.కృషిఒ యాప్ ద్వారా రైతులకు రాయితీపై ఇస్తున్నామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 36,817 క్వింటాళ్ళు పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచగా...22,139 క్వింటాళ్ళ పంపిణీ జరిగింది. అత్యధికంగా ఏలూరు జిల్లాలో 4,089 క్వింటాళ్ళు,కృష్ణాజిల్లాలో 2,306 క్వింటాళ్ళు,ఎన్టీఆర్ జిల్లాలో 1,972 క్వింటాళ్ళు,విజయనగరం జిల్లాలో 1,493 క్వింటాళ్ళు రైతులకు పంపిణీ చేశారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 1,38,810 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనకాయలు పంపిణీకి సిద్ధం చేయగా ఇప్పటికి 45,449 క్వింటాళ్ళు రైతులకు అందించారు.అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 24,000 క్వింటాళ్ళు, అనంతపురం జిల్లాలో 10,000 క్వింటాళ్ళు పంపిణీ చేశారు.26 జిల్లాల పరిధిలో 2,28,505 క్వింటాళ్ళ వరి విత్తనాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. 1,27,558 క్వింటాళ్ళు అందుబాటులో ఉంచగా...మంగళవారం వరకు 15,560 క్వింటాళ్ళు పంపిణీ చేశారు. కృష్ణా,అల్లూరి సీతారామరాజు,కాకినాడ,తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలలో పంపిణీ ప్రారంభమైంది.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2561181.

**స్వాధీనతా ప్రకటన - 13(4)** (Rule 8(1)) ( చర/స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్-63647), విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ కృష్ణ హోటల్స్ & రెస్టారెంట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1. శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి,** భర్త: తాళ్ళ రాజ శేఖర రెడ్డి, **2. తాళ్ళ రజనీ దేవి,** భర్త: సుబ్బారెడ్డి, షాప్ నెం.జిఎఫ్-8, క్రింది అంతస్తు, విఎమ్ఆర్‌డిఎ రామ్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530002. **వేరొక చిరునామా: శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి,** భర్త : తాళ్ళ రాజశేఖర రెడ్డి, డి.నెం.76-8/1-12/55బి, టెలిఫోన్ కాలనీ, భవానీపురం, పార్క్ దగ్గర, విజయవాడ అర్బన్, కామకోటి నగర్, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520012. **వేరొక చిరునామా: శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి,** భర్త : తాళ్ళ రాజశేఖర రెడ్డి, ఫ్లాట్ నెం.103, బి-బ్లాక్, సన్ & మూన్ హైట్స్ అపార్ట్‌మెంట్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002. **3. తాళ్ళ రజనీ దేవి,** భర్త : లేటు సుబ్బారెడ్డి, డి.నెం.11-6-9/22, రామిరెడ్డి పేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **వేరొక చిరునామా: తాళ్ళ రజనీ దేవి,** భర్త : లేటు సుబ్బారెడ్డి, ఫ్లాట్ నెం.103, బి-బ్లాక్, సన్ & మూన్ హైట్స్ అపార్ట్‌మెంట్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002 వారు **తేది.29.03.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.42,14,020/-** (అక్షరాల నలభై రెండు లక్షల పద్నాలుగు వేల ఇరవై రూపాయలు మాత్రమే) + **తేది: 30.03.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 04-04-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఏవైనా చెల్లించినచో తీసివేయబడును).

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 6 & 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.17-06-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.29.03.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.42,14,020/-** (అక్షరాల నలభై రెండు లక్షల పద్నాలుగు వేల ఇరవై రూపాయలు మాత్రమే) + **తేది.30.03.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్-63647), విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తి, స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలు, కన్జుమబుల్ స్టోర్స్**

హైపోథికేషన్/ప్లెడ్జ్ లో ఉన్న కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్లాంట్ & మెషినరీ & మొత్తం గూడ్స్, చరాస్తులు మరియు ఇతర ఆస్తులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు వస్తువులు మరియు ఇతర ఆస్తులకు సంబంధించిన హక్కు పత్రాలు, అనగా బుక్ - డెట్స్, బకాయి మొత్తం, రావలసిన బకాయిలు, క్లెయిమ్‌లు, బిల్లులు, ఇన్‌వాయిస్‌లు, పత్రాలు, ఒప్పందాలు, ఎంగేజ్‌మెంట్స్, సెక్యూరిటీలు, పెట్టుబడులు మరియు హక్కులతో సహా.

మెషినరీ వివరములు :(దిగువ తెలిపిన ఐటమ్స్ ఇన్‌వాయిస్ ప్రకారం ఇవ్వబడినవి)

| వ.నెం. | వివరములు |
|---|---|
| 1 | 3 TR SPLIT AC – 1 |
| 2 | O GENERAL 2TR INV AC - 2 |
| 3 | AC ACCESSORIES – 1 |
| 4 | 35 KVS 3 PHASE DIESEL GENERATOR - 1 |
| 5 | TOUCH POS SYSTEM MAKE – ESSAE, MODEL – POS 815J - 2 |
| 6 | TOUCH POS SYSTEM MAKE – ESSAE, MODEL – POS 615C - 2 |
| 7 | THERMAL POS PRINTER, MAKE – EPSON, MODEL – TM – 82X - 4 |
| 8 | THERMAL PAPER ROLLS - 4 |
| 9 | ACRYLIC LED BOARD - 1 |
| 10 | COMMERCIAL LPG SYSTEM - 1 |
| 11 | CENTRIFUGAL BLOWER ALMONARD BRAND – 2 |
| 12 | CCTV CAMERAS WITH OTHER ACCESSORIES - 1 |
| 13 | VERTICAL STAINLESS STEEL FREEEZER - 1 |
| 14 | WATER COOLER MAKE VOLTAS - 1 |
| 15 | ALL KUTLERY ITEMS |
| 16 | SS COMERCIAL KITCHEN EQUIPMENT - 2 |

తేది : 17-06-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్, విశాఖపట్నం

వార్త

అన్నీ మన మేలు కోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

-జెఫర్సన్

# అన్నవస్త్రాల కన్నా మిన్నగా!

మూడో ప్రపంచయుద్ధం ముంచుకొస్తున్న ఛాయలు కనపడుతున్నవేళ, ప్రపంచ దేశాలు తమ ఆయుధ సంపత్తిని పెంచుకోవడంలో పరుగులు తీస్తున్నాయి. అణ్వాయుధాలున్న దేశాలే ఇప్పుడు తామే మొనగాళ్లమంటూ కాలరెగరేసే పరిస్థితి ఉంది. గెలుపోటముల దైవాధీనాలైనా ఆయుధాల సంఖ్యలో ఏ మాత్రం వెనుకబడకూడదనే లక్ష్యంతో అగ్రదేశాలు ముందుకు కదులుతున్నాయి. అణ్వాయుధాల్లో అమెరికా,రష్యా తర్వాత చైనా ఏ దేశం వద్ద ఎన్ని అణ్వాయుధాలుంటే అంత గొప్పన్న స్థాయిగా చెప్పుకోగలుగుతున్నాయి. అణ్వస్త్రాలు కావాలా? అన్న వస్త్రాలు కావాలా అన్న దేశీయ నినాదాల నుండి, అన్న వస్త్రాలున్నా లేకున్నా అణ్వాయుధాలు ఉంటే చాలనే స్థాయికి దేశాలు ఆయుధ సంపత్తి కోసం అర్రులు చాస్తున్నాయి. ఇందుకు పాకిస్థాన్ ఓ మంచి ఉదాహరణ. పాక్ గత కొన్నేళ్లుగా కరవు కోరల్లో చిక్కుకొంది. తమ సైన్యానికి నిండా తిండి వనరులు సమకూరుస్తున్నా లేకున్నా తమకు అణ్వాయుధాలుంటే చాలనే స్థాయికి వెళ్లింది. తమకు అణ్వాయుధాలున్నాయని విర్రవీగినా నిన్నమొన్నటి యుద్ధంలో భారత్ మీద గెలువలేక తోకముడిచింది. సభ్యదేశాల మధ్య నవ్వుల పాలయ్యింది. ఇరాన్, ఇజ్రాయెల్, రష్యా, ఉక్రెయిన్, భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధోన్మాదాన్ని చూస్తున్నాము. తీవ్రంగా క్షిపణిదాడులు చేసుకుంటున్నాయి. తమ దేశంపై ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను ప్రయోగిస్తే మా సోదర దేశం పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబు వేస్తుందని ఇరాన్ సీనియర్ అధికారం జనరల్ మోహసీన్ రరజేయీ ముందుగా ప్రకటించేశారు. పాకిస్థాన్ పెద్దగా స్పందించకపోయినా వారి మధ్య స్నేహసంబంధాల రీత్యా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించనూవచ్చు. ప్రయోగించకపోనూవచ్చు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి) నుంచి వైదొలగేందుకు ఇరాన్ వంటి దేశాలు సిద్ధపడ్డాయి. అంటే అణ్వస్త్రాల వినియోగంలో ఎలాంటి ఒత్తిడిలు ఉండరాదనే అర్థం. అమెరికా, రష్యా, యు.కె, ఫ్రాన్స్, చైనా, ఇండియా, పాకిస్థాన్, ఉత్తరకొరియా, ఇజ్రాయెల్ వంటి తొమ్మిది అణ్వాయుధ దేశాల్లో దాదాపు అన్ని దేశాలు 2024లో తమ ఆయుధ సంపత్తిని పెంచుకునే పనిలో పడ్డాయి. ఈ విషయాన్ని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి)తప నివేదికలో పేర్కొంది. అనగా ప్రస్తుతమున్న ఆయుధాలను అప్‌గ్రేడ్ చేసి యుద్ధానికి సన్నద్ధంగా ఉండే స్థాయికి చేరుకున్నట్లు అనుకోవాలి. చైనాకు 600 అణ్వాయుధ వార్‌హెడ్స్ ఉండగా 2035 నాటికి చైనా 1500 అణ్వాయుధాలను సమకూర్చుకోవాలని అనుకుంటున్నట్లు 'సిపి' నివేదిక వెల్లడించింది. ప్రస్తుతమున్న ఆయుధ సంపత్తిని పరిశీలించి చూస్తే జనవరి 2025 నాటికి ప్రపంచదేశాల్లో 12,241 అణ్వాయుధాలుండగా మిలిటరీలో సత్వర ప్రయోగానికి సిద్ధంగా ఉంచినవి 9,614 క్షిపణులు, యుద్ధ విమానాలకు బిగించిన అణువార్ హెడ్‌లు 3,912మాత్రమే. 2100 బాలిస్టిక్ క్షిపణలు ప్రయోగానికి సిద్ధంగా ఉన్నాయి. రష్యా (5459), అమెరికా (5177), చైనా (600), ఫ్రాన్స్ (290) బ్రిటన్ (225), భారత్ (180), పాక్ (170), ఇజ్రాయెల్ (90) ఉత్తర కొరియా(50) అణ్వాయుధాలున్నాయి. అణ్వాయుధ వ్యాప్తినిరోధానికి రెండు దశాబ్దాల క్రితమే ప్రపంచ దేశాల్లో అణ్వస్త్ర నిరోధక కార్యక్రమం ప్రారంభమైనా అణ్వస్త్ర నియంత్రణ నుంచి అణ్వస్త్ర విరమణకు కృషి చేసినా చాలాదేశాలు తమ దేశ భద్రత కోసం అణ్వాయుధాలను సేకరించుకోకుండా, తయారు చేసుకోకుండా నిరోధించడం అంత సాధ్యమైన పనికాదు. కొన్ని అగ్రదేశాల అణ్వాయుధాల జాబితా తేటతెల్లమే. కాగా అమెరికావంటి అగ్రరాజ్యం తన వద్దమాత్రమే అణ్వాయుధాలుండాలి, ఇరాన్ వంటి దేశాల వద్ద అణ్వాయుధాలుండరాదనే ఆంక్షలు పెడ్తున్నట్లు ఆ నేపథ్యంలో ఇరాన్ మీద ఇజ్రాయెల్ క్షిపణులతో తెగబడినట్లు తెలిసిందే. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆదేశంపై దాడులు ప్రారంభించి ప్రస్తుతానికి నతాంజ్ యురేనియం శుద్ధి కర్మాగారాన్ని మాత్రమే దెబ్బతీయగలిగింది. ఇరాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలకమైన 'ఫోర్డో' అణు కేంద్రం ఛాయలకైనా వెళ్లలేకపోయింది. అది అణుదుర్భేధ్యంగా ఉంటుందని చెబుతున్నారు. నిజానికి ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు ఉన్నట్లే అర్థమవుతోంది. ఇరాన్ వద్ద ఎలాంటి అణ్వాయుధం ఉండరాదని ట్రంప్ అభిలషిస్తున్నందునే ఇజ్రాయెల్‌దూకుడు ఎక్కువగా ఉంది. భారీ ఎత్తున అణ్వస్త్రాలు కలిగి ఉన్న అమెరికా మరోచిన్నదేశం ఎలాంటి అణు కార్యక్రమాలు చేపట్టరాదని ఆంక్షలు విధించడం ఏమాత్రం సమర్థనీయంగా లేదు. ఇరాన్ దాడికి రాకుంటే...అనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలు వింటుంటే అదొక ప్రమాదకర పెత్తందారీ వ్యవహారమే అనుకోవాలి. ఇరాన్ అణ్వాయుధ తయారీకి అతిచేరువలో ఉందని ట్రంప్ బాగా విశ్వసిస్తున్నారు. అందుకేనేమో ఎలాగైనా ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. సోమవారం కెనడాలో జరుగుతున్న జి7దేశాల సమావేశం నుంచి అత్యవసరంగా వెనుదిరిగారు. నిజానికి ఇరాన్ మూడేళ్లకు కానీఅణు బాంబు తయారుచేసుకోలేదని ఇప్పటికిప్పుడు అణ్వాయుధాలు తయారు చేసేసామర్థ్యం ఇరాన్‌కు లేదని అమెరికా నిఘా సంస్థ తేటతెల్లం చేసినా ట్రంప్, నెతన్యాహులు కలిసి ఇరాన్ పనిపట్టాలనే చూస్తున్నారు. ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఘర్షణలు ఉగ్రరూపందాలిస్తే స్పందించేందుకు వీలుగా అమెరికా యుద్ధనౌకలు, సైనికవిమానాలకు మోహరించింది. దీనికర్థమేమిటో కాలమే నిర్ణయిస్తుంది.



అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం, ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించటమే నిజమైన తపస్సు.

గురజాడ అప్పారావు



అదును తెలిసి వ్యవహరించటమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.

ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### వరుస హెలికాప్టర్ ప్రమాదాలు

గతంలో జరిగిన అనేక ఘటనల నుంచి అవసరమైన పాఠాలునేర్చుకోకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం. వీటికి కారణాలు స్పష్టంగా ఉన్నాయి. పాతదైన హెలికాప్టర్లు, అనుభవ లేని సిబ్బంది, తగిన పర్యవేక్షణ లేకపోవడం, నిర్వహణ ప్రమాణాలకు తూట్లు పడటం, వాతావరణ సూచనలను నిర్లక్ష్యం చేయడం మొదలైనవి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా హెలికాప్టర్ రవాణాకు సంబంధించి ఒక సమగ్ర భద్రతా విధానాన్ని రూపొందించాలి. ప్రతి హెలికాప్టర్‌కు నిర్వహణ ఆడిట్లు తప్పనిసరిగా చేయాలి. విమాన నిబంధనలు పాటిస్తున్నాయా? సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? వాతావరణ పరిస్థితులపై వారికెంత అవగాహన ఉంది? ఇవన్నీ నిర్ధారించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పింఛన్లు పెంచండి

బిజెపి ప్రభుత్వం కేంద్రంలో పరిపాలన మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఇ.పి.ఎస్. 95 స్కీము ద్వారా పదవీ విరమణ చేసిన వారికి 2014 నుండి ఈనాటికీ కదలని మెదలని వెయ్యి రూపాయల ఫించన్ను కనీసం 7500కు పెంచమని గతదశాబ్దం పైగానేషనల్ ఏజిటేషన్ కమిటీ ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు చలనం లేదు. పదేళ్ళ క్రితమే అనేక కమిటీలు కనీస ఫించన్నుమూడు వేలకుపెంచాలని సిఫారసులు చేసాయి. ఇంకో నాలుగైదేళ్ళు ఇలానే కాలాయాపన చేస్తూ గడిపేస్తే ఆ తరువాత వికసించినా ఆనంద పడేవారేవరూ మిగిలి ఉండకపోవచ్చు.

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### గురుకుల లెక్చరర్స్ మనవి

గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో లెక్చరర్‌పోస్టులు భర్తీచేయడం జరిగింది. కొన్ని చోట్ల సబ్జెక్టు లెక్చరర్స్ ఉన్నారు కానీ సామాజిక శాస్త్రాలు అయిన ఆర్ట్స్ గ్రూపులు సబ్జెక్టులు కోర్సులు పెట్టడం లేదు. ఈవిధంగా మహిళా లెక్చరర్స్, వికలాంగులైన లెక్చరర్స్, సబ్జెక్టులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరికి జనరల్‌నాలెడ్జి క్లాసులు బోధించే చూడాలి.

- రాపాక రవీందర్, జనగాం

### నవభారత నిర్మాణం జన గణనతో శ్రీకారం

నూట నలభైఆరు కోట్ల మంది ప్రజలతో,ప్రపంచ జనాభాలో మొదటిస్థానంలో ఉన్న భారతదేశం, జనాభా లెక్కల ప్రక్రియకు శ్రీకారంచుట్టింది. అందుకుగాను కేంద్రం అధికారిక నోటిఫికేషన్ విడుదలచేసింది. దానిప్రకారం దేశంలో రెండు విడతల్లో గణన జరిగి 2027 మార్చి ఒకటవ తారీఖుకి కొత్త అధికారిక లెక్కలు పూర్తవుతాయి. దశాబ్దానికి ఒకసారి జరగాల్సిన గణన ఈసారి కోవిడ్ పరిస్థితుల కారణంగా సమయానికి జరగక, ఏడేళ్ల ఆలస్యంగా జరగబోతోంది. ఈ గణన దేశ రాజకీయ, శాసన,పాలన ముఖచిత్రాల్ని మార్చబోతోంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగి2029ఎన్నికలకు దేశం సిద్ధపడుతుంది. ఈసారి స్వతంత్ర భారత దేశం లో మొదటి సారిగా జనాభా లెక్కల్లో కుల గణన కూడా జరగబోతోంది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రంలోని పట్టా కలిగిన బీడు భూములను సాగు చేయడానికి ఉపాధి హామీ ద్వారా అవకాశం ఉంది. అయితే భూమి చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఉత్తర తెలంగాణలోనే కాదు దేశంలోనే వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం ,అప్పర్ మానేరు లాంటి ప్రాజెక్ట్స్‌తో పాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. వీటితో పాటు గొలుసు కట్టు చెరువులు అదనం వీటి అన్నింటి మూలంగా భూమి అభివృద్ధి చేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వీటితో పాటు రైతు బంధు లాంటి పథకాల ద్వారా సదరు రైతులు బాగుపడే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### పెరిగిపోతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

మన పురాణకాలంలో ప్రజలను పీడించిన నరకాసురుడనే రాక్షసుని శ్రీకృష్ణుడు వధించిన సందర్భంలో ఆ రాక్షసుని పీడ విరగడై పోయిందనీ, చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలంతా భావించి దీపావళి పండుగ చేసుకోవటం ఆనవాయితీగా మారిందని పెద్దలు చెబుతారు. ఐతే ఈ రోజుల్లో ఆ దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే కీలకం!

*కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ బిసివర్గాల్లో ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బిసి జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు, సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవ సరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొనగలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బిసిల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బిసి రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజికన్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయ సాధనలో సమగ్రమైన నైతికత ప్రధానం.*



రామ కిష్టయ్య సంగన భట్ల

తెలంగాణలో స్థానిక సంస్థలఎన్నికలు సమీపిస్తున్న వేళ, బిసి రిజర్వేషన్ల అంశం రాజకీయ, న్యాయ, సామాజిక వేదికలన్నింటినీ కలకలం రేపుతోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానంది. ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు వచ్చినపుడు అనేక ప్రశ్నలు, సందేహాలు, అడ్డంకులు ఆ హామీ విషయంలో తలెత్తడంతో ప్రశ్నార్థకంగా మారింది. బిసి రిజర్వేషన్ల అంశం మరోసారి సమగ్ర చర్చకు దారి తీసింది. ఈ హామీ సామాజిక న్యాయ పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకురాగలదా? లేక మరొకసారి రాజకీయ వాగ్దానంగా మిగిలిపోతుందా? అన్న ప్రశ్నలు ప్రజాస్వామ్య పరిరక్షక వర్గాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భారత రాజ్యాంగం 73వ, 74వ సవరణల ద్వారా దేశంలో ప్రజాపాలన వికేంద్రీకరణ దిశగా పదునెక్కింది. గ్రామపంచాయతీ నుండి మహానగర పాలక సంస్థల వరకు ఎన్నికల ద్వారా ఏర్పడే స్థానిక సంస్థలకు సముచితంగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవడంలో సామాజిక న్యాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బిసి, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని పటిష్టపరచాలన్న ఆవశ్యకతను రాజ్యాంగమే గుర్తించింది. అయితే ఈ రిజర్వేషన్ల అమలులో అనేక అనిర్దిష్ట పరిణామాలు, న్యాయ సవాళ్లు, రాజకీయ ప్రయత్నాలు ఎదురవుతున్నాయి. ఇందులో ముఖ్యంగా బిసి రిజర్వేషన్ల అంశం అత్యంత సంక్లిష్టంగా మారింది. రాష్ట్రానికీ రాష్ట్రానికి బిసి వర్గీకరణలో భిన్నత ఉంటుంది. బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితిలో ఉన్నారన్నదానిపై సమగ్ర అధ్యయనం చేయకుండానే వాటికి కోటాల ఖరారు ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పుల్లో బిసిలకు రిజర్వేషన్ అమలులో మూడు ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఒకటి శాస్త్రీయంగా సేకరించిన డేటా ఆధారంగా బిసిల వెనుకబడిన స్థితిని నిర్ధారించాలి. రెండు రిజర్వేషన్ల ప్రభావం ప్రజాస్వామ్య సమతుల్యతపై ఎలా ఉంటుందో పరిశీలించాలి. మూడవది మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదు. ఈ నిబంధనలమధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42శాతం బిసి రిజర్వేషన్ హామీ రాజ్యాంగ బద్ధతకు అనుగుణమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంఖ్య సుమారు 50శాతం వరకు ఉన్నదని కొన్ని సర్వేలు సూచించినా, రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయంగా ధృవీకరించిన డేటా ఇప్పటికీ అందుబాటులో లేదు. 2010లో సుప్రీంకోర్టు మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఇచ్చిన తీర్పులో, లెక్కించ తగిన డాటా లేకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆధారంగా ఇటీవలే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బిసి రిజర్వేషన్లపై ఎన్నికల ప్రక్రియ నిలిపివేయబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదే




బాటలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బిసి రిజర్వేషన్ల గడిచిన అనుసరణల్లో సైతం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలుకు ముందు ఆయా న్యాయ మార్గదర్శకాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు బిసివర్గాలు మాత్రం 42 శాతం హామీ అమలుపై స్పష్టత కోరుతున్నాయి. దశాబ్దాలుగా స్థానిక సంస్థల రాజకీయాల్లో బిసి వర్గాల అధికార ప్రాతినిధ్యం పెరిగినప్పటికీ, వాటిలోనూ కొన్ని వర్గాలకే పదేపదే అవకాశాలు లభిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. బిసిల్లోని వివిధ ఉపవర్గాలకు న్యాయం జరగాలంటే, రిజర్వేషన్లలో శ్రేణీకరణ అవసరమని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రోహిణీ కమిషన్ నివేదిక ప్రకారం, బిసిల్లో 15 శాతం వర్గాలే దాదాపు 80శాతం రిజర్వేషన్‌ను వినియోగిస్తున్నాయని తేలింది. ఈ వాస్తవాల నేపథ్యంలో బిసి రిజర్వేషన్ పెంపునే కాకుండా, ఆ రిజర్వేషన్ పంపిణీ పద్ధతి పట్ల కూడా స్పష్టత అవసరమైంది. ఇంకా మరో సమస్య ఏమిటంటే, బిసి రిజర్వేషన్ల అమలును స్థానిక రాజకీయ నాయకులు, పార్టీలు నియంత్రిస్తున్న విధానం. వాస్తవంగా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాల్సిన చోట, పార్టీ అధినేతల బంధువులు, అనుచరులు, అదే వర్గానికి చెందినవారే పదే పదే పదవులను అధిష్టిస్తున్నారు. దీనివలన అసలు రిజర్వేషన్ ఉద్దేశానికి విరుద్ధంగా సామాజిక సమతుల్యత దెబ్బ తింటోంది. ఇక కాంగ్రెస్ హామీపై వస్తున్న విమర్శల్లో ఒకటి ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి స్పష్టమైన అమలుయోచన లేకపోవడమే. బిసి రిజర్వేషన్ 42శాతం చట్టంగా అమలవ్వాలంటే అసెంబ్లీలో చట్టం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మహిళా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తంగా 50 శాతం మించకుండా ఉండాలన్న రాజ్యాంగ పరిమితిని దృష్టిలో ఉంచుకోవాలి. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మించలేము. అటువంటి పరిస్థితిలో బిసిలకు అదనంగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, కేంద్ర రాజ్యాంగ సవరణల సహకారం కూడా అవసరమవుతుంది. బిసి రిజర్వేషన్ల అంశం కేవలం అంకెలగారడీ కాదనే విషయాన్ని గుర్తించాలి. ఇది శతాబ్దాల నాటి అసమానతల పరిహారయత్నం. ప్రజాస్వామ్యంలో ప్రాతినిధ్యం కేవలం ఓట్ల మీద ఆధారపడి ఉండకూడదు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రిజర్వేషన్ లక్ష్యం. కానీ ఆ లక్ష్యాన్ని ఆచరణలో అమలు చేయాలంటే, సమగ్ర డేటా, శాస్త్రీయ పద్ధతులు, పారదర్శక విధానాలు, రాజకీయ సంకల్పం అవసరం. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ బిసివర్గాల్లో ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బిసి జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు, సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొన గలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బిసిల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బిసి రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజికన్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయ సాధనలో సమగ్రమైన నైతికత ప్రధానం. ●

# నేల తల్లిని కాపాడుకోవడం ఎలా?


డి. మోహన రావు

దాదాపు 800 కోట్ల మంది ప్రజల ఆకలి తీర్చి, భద్రత కల్పించి, ఆరోగ్యాన్ని కాపాడి, జీవనోపాధిని ప్రసాదించే శక్తి సారవంతమైన నేలలకే ఉంది. మనకు జీవనాధారమైన ఈ నేల తల్లికి ఇప్పుడు ప్రమాదం పొంచి ఉంది. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, మన స్వయం కృతాపరాధం వల్ల ఈ నేలల్లో తీవ్ర మార్పులు చోటు చేసుకొని నేలలు ఎడారిగా మారి, కరువులు విలయతాండవం చేసే అవకాశాలున్నాయి. ఎడారీకరణ, కరువులు నేడు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద పర్యావరణ సవాళ్లు. ఐక్యరాజ్యసమితి సమాచారం ప్రకారం, గత దశాబ్దంలో ఎడారీకరణ తీవ్రత 35 రెట్లు పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు సుమారు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల విస్తీర్ణంలో సారవంతమైన భూమి క్షీణిస్తోంది. 2040 నాటికి 25శాతం మంది పిల్లలు నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తుందని, 2050 నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం మంది కరవులకు గురవుతారని నివేదికలు చెబుతున్నాయి. మన దేశ భూభాగంలో దాదాపు 32శాతం క్షీణించింది, 25శాతం ఎడారీకరణకు గురవుతోంది. 2015 నుండి 2019 మధ్యలో మనదేశంలో 30.51 మిలియన్ హెక్టార్ల నేల క్షీణించింది. 2019 నాటికి 9.45 శాతానికి పెరిగింది. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కాంబాట్ డెసర్టిఫికేషన్ నివేదిక ప్రకారం, మనదేశ భూభా గంలో 36.8శాతం కరువు ప్రభావిత ప్రాంతంగాఉంది. 85.44 కోట్లు (83.85శాతం) భారత జనాభా కరువు పరిస్థితులకు గురయ్యారని ఈ నివేదిక పేర్కొంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, ప్రతీ సంవత్సరం 12మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం కరవులు, ఎడారీకరణ కారణంగా నష్టపోతోంది. దీనివల్ల నిమిషానికి ఇరవై మిలియన్ టన్నుల ధాన్యం కోల్పోయినట్లే నని అంచనా. రాష్ట్రాల వారీగా చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 14.35 శాతం, తెలంగాణలో 31.40 శాతం భూములు నిరుపయోగంగా మారాయి. రాజస్థాన్‌లో 21.23 మిలియన్ హెక్టార్లభూమి ఎడారిగా మారింది. అహ్మదాబాద్‌లోనిభారత స్పేస్ అప్లికేషన్ సెంటర్ రూపొందించిన 'ఎడారీకరణ, భూసార క్షీణత అట్లాస్' ప్రకారం దేశంలో భూసార క్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. దేశంలోని మొత్తం 29రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం గణనీయంగా పెరిగింది. మిజోరాంలో ఎడారీకరణ వేగంగా పెరుగుతోంది. నేల కోత లేదా క్షీణత ముఖ్యంగా వర్షపు తుఫానుల వల్ల సంభవిస్తుంది. వర్షపాతం రిల్ కోత, గల్లీ కోత, షీట్ కోత, స్ప్లాష్ కోత వంటి అనేక రకాల నేల కోతలకు దారితీస్తుంది. మానవ కార్యకలాపాలు మరొక ప్రధాన కారణం. ముఖ్యంగా సహజ వృక్షసంపదను తొలగించడం, సున్నితమైన భూముల్లో నిరంతరం సాగు చేయడం, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోకపోవడం, పశువులు పచ్చిక బయళ్లను పూర్తిగా మేసివేయడం వల్ల నేల బహిర్గతమైకోతకు గురవుతుంది. అటవీనిర్మూలన, పట్టణ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వెలికితీత పరిశ్రమలు, రసాయనిక ఎరువుల అధిక వినియోగం, అక్రమ మైనింగ్, పారిశ్రామిక కాలుష్యం నేలక్షీణతకు దోహదపడుతున్నాయి. 2050నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతుల మంది కరవులకు లోనవుతారు. కరువు కారణంగా 2050 నాటికి 21.6కోట్లమంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుంది. ఇది కేవలం నీటికొరత, ఆహార అభద్రతకే దారితీయదు, అనారోగ్యాలతో పాటు పేదరికం, నిరుద్యోగానికి కూడా దారి తీస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించి భారతదేశం తనజాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగాఅడుగులు వేస్తోంది. 2030 నాటికి భూసారం క్షీణించిన 26మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గుజరాత్‌లోనిబన్నీ ప్రాంతంలోగల 'రాన్ ఆఫ్ కచ్'లో చేపట్టిన భూమి పునరుద్ధరణ విజయవంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. సాధారణ అడవులతో పాటు మడఅడవులను కూడా కాపాడాలి. కొత్తగా మొక్కలను పెంచాలి. వర్షపునీరు నదులు, సముద్రాలలో వృధాకాకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టాలి. నీటి వనరులను సంరక్షించాలి. భూసారపరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతోపాటుగా వ్యవసాయ భూములలో నిర్మాణాలుచేపట్టరాదు. పట్టణాలలో అధిక అంతస్తులగృహాలను నివారించాలి. ఈ సమస్యను మనం తీవ్రంగా పరిగణించాలి. ●

# పాఠశాల విద్యావ్యవస్థే జాతీయ సమైక్యతకు పునాది

దాడిశెట్టి శ్యామ్ కుమార్

దేశంలో మానవజాతిని కలవరపెడుతున్న హింసాత్మక సంఘటనలు అనాలోచిత మూర్ఖపు అనాగరిక దుశ్చర్యలు, మానవీయ సంబంధాల మధ్య పెరిగిపోతున్న అగాధం, మంచులా కరిగిపోతున్న ఆత్మీయతలు, మితిమీరిన హింస ప్రవృత్తి, అంతర్గతంగా దేశభద్రతకు విఘాతం కలిగించే స్వార్థపూరిత దేశద్రోహులు ఇలా చెప్పుకుంటూ పోతుంటే అనేకం. ఇటీవల కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం పర్యాటక ప్రదేశంలో జరిగిన నీచమైన మతోన్మాద ఉగ్రవాదం దేశాన్ని కలవర పెట్టింది. హింసాత్మక సంఘటనకు పాల్పడేపరాయి దేశ ఉగ్రవాదులకు సహకరించేటువంటి స్వదేశీయ దుర్మార్గులు కొందరు స్థానికులై దేశభక్తి, మానవీయ విలువలు కోల్పోయి, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం అహేతుకమైన చర్యగా అభివర్ణించవచ్చు. భారతదేశంలో పుట్టి పెరిగి దేశ అభివృద్ధిని కాంక్షించే ఆలోచనలు వీడి పరాయి దేశపు చెప్పుచేతల్లో దేశ రహస్యాలను తీసుకెళుతున్న వ్యక్తులు చదువుకున్నవాళ్లే కావడం శోచనీయం. ఈ క్రమంలో భారత దేశంలో దేశభక్తి జాతీయ సమైక్యత వాదం ఆవశ్యకత ఏమైపోతున్నట్టు అనే సందేహాలు కలగకమానవు. తరం మారుతున్నా భారతజాతి స్వరం ఐక్యతరాగం స్వదేశం మీదఉన్న మమకారం ఎన్నటికీ వీడొద్దనే భావన కలిగిన ఆశావాదులు లేకపోలేదు. నేటి బాలలు రేపటి భారత పౌరులుగా భారత సమాజ నవనిర్మాణానికి పునాదులుగా, మానవతా విలువలను మానవీయ కోణాలను విద్యతోపాటు దేశభక్తిని సమాంతరంగా నేర్పించాల్సిన ఆవశ్యకత ఈ తరం విద్యాబోధకుల మీదనే ఆధారపడి ఉంది అనడంలో అతిశక్తి లేదు. భారత జాతీయ సమైక్యత వాదాన్ని దేశభక్తిని విద్యార్థి దశ నుండే విద్యార్థుల మనసు అంచుల్లోకి చొచ్చుకుపోయేలా సమాజంలో ఆదర్శవంతమైన భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో నిపుణులుగా నేర్పులుగా బోధకులే కీలకపాత్ర పోషిస్తారనే వాదనలు బలంగా వినిపిస్తుంటాయి. పాఠశాలల్లో విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన దేశభక్తి సమైక్యతవాదం లౌకికవాదానికి లోబడి భారత సమాజంలో చట్టాలు సమాజంపై బాధ్యత విలువలను గుర్తించే విధంగా, జీవన విధానాలను విద్యార్థి దశ నుండే అనుసరించే విధంగా ఉపాధ్యాయులు తర్ఫీదూ ఇవ్వడానికి పాఠశాలలు కేంద్ర బిందువుగా ఉండి తీరాల్సిందే. దేశ భవిష్యత్తు భారత నవ నిర్మాణంకు పటిష్టమైన పునాదులుగా నేటి విద్యార్థులను తిరుగులేని భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిందే. అందుకే దేశం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా దేశ భద్రతకు నిబద్ధత కలిగిన దేశభక్తులుగా తయారు చేయడానికి సమైక్యతవాద భావానికి బీజం పడేది పాఠశాల స్థాయిలోనే. కాబట్టి విద్యా వ్యవస్థలు దేశ సమాజ నవనిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయనే వాదనలు బలంగా వినిపిస్తుంటాయి. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఉగ్రముఖలకు సహకరించిన కొందరు వ్యక్తులు స్వదేశంలోని పుట్టి పెరిగిన వారు కావడం గమనార్హం. దేశ ద్రోహానికి పాల్పడుతున్న



ఇలాంటి వారి జాబితా చూస్తే అసహ్యం వేస్తుంది. జాతీయ భద్రతను పణంగా పెట్టి ఉగ్రవాదులకు సహకరిస్తున్న వ్యక్తులు బాల్య దశ నుండి సరైన దిశ నిర్దేశం లేక మానవీయ కోణంలో ఆలోచించే ధోరణి తగ్గిపోవడం, హానికరమైన కనికరం లేని కఠినత్వ మనస్తత్వాలతో కొందరు క్రూరంగామారి దేశభక్తి జాతీయ సమైక్యత వాదాన్ని మరిచి క్షమించరాని దోషులుగా మిగిలిపోతున్నారు. జరిగే నష్టం జరిగిన తర్వాత ఏమి తమకు సంబంధం లేదన్నట్లుగా సమాజంలో చలామణి కావడానికి ప్రయత్నిస్తుండడం క్షమించరాని నేరమేఅవుతుందని విశ్లేషకులలో అభిప్రాయం లేకపోలేదు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థుల జీవనగమనంలో విద్యతోపాటు భవిష్యత్తు సమాజ నిర్దేశికత ఆలోచన విధానాలను ప్రతిబింబించేలా ప్రేరణగా నిలుస్తారు. ప్రాథమిక పాఠశాల బాల్యదశలో విద్యార్థుల ఆలోచన విధానానికి బీజం పడుతుంది. పరిసరాల్లో జరుగుతున్న విషయాలపై ఆసక్తి ఈ దశలోనే పెరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఆవశ్యకత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉంటుంది. ఈ దశలోనే విద్యతోపాటు విద్యార్థుల మనసులో మానవతా విలువలు మానవతాకోణంలో ఆలోచన విధానాలు దేశభక్తి జాతీయ సమైక్యత నైతిక విలువలతో కూడిన జీవన విధా నాలపై అవగాహన కల్పించవలసిందే. నేర ప్రవృత్తిని నిరోధించే విధంగా హింసకు తావులేని ఆదర్శవంతమైన జీవన విధానాలను జీవనగమ్యాన్ని నేర్పించాల్సిన బాధ్యత బోధకులపై ఉంటుందన్న భిన్న వాదన లేకపోలేదు. విద్యావ్యవస్థలో నేర్చుకున్నటువంటి సభ్యత సంస్కారం సరైన భావనతో ఉండే ఆలోచనలకు ఆస్కారం ఉంటుంది. సమాజంలో సరైన దిశా నిర్దేశం లేక కొన్నిసార్లు అనాలోచిత నిర్ణయాలతో కొందరు ప్రభావితం అవుతుంటారనే భిన్నవాదనలు సమాజంలో లేకపోలేదు. ఇలాంటి ధోరణి అరికట్టడానికి కేంద్ర బిందువుగా పాఠశాల విద్యావ్యవస్థ ప్రత్యేకత సంతరించుకోవాలి. విద్యావ్యవస్థలో నాణ్యమైన విద్యతోపాటు మానవీయ కోణంలో విలువైన జీవన విధానాలను విద్యార్థుల మనసులో నింపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యంనుండి మంచి దేశ పౌరులుగా తయారు చేయడానికి వీలైతే ఉపాధ్యాయులు పోలీసు వ్యవస్థలు సమన్వయంగా, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన జీవన విధానాలను ప్రతిబింబించేలా పూర్తిస్థాయిలో మనసులో పదిలపరిచే సన్నివేశాలతో తరచుగా సమావేశాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేసుకుంటూపోతే, దేశ భావిభారత పౌరులుగా హింసకు తావులేని ఆదర్శవంతమైన జీవన ప్రమాణాలు కలిగిన ఆలోచన ధోరణి ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు అందుకోడానికి ఆస్కారం ఉంటుందేమో. మంచి ఆదర్శవంతమైన వ్యక్తిత్వానికి పదునుపెట్టే విధంగా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించే విధానానికి ఉపాధ్యాయులు ప్రేరణగా నిలుస్తారనే భావన సమాజంలో దృఢంగా వినిపిస్తుంటుంది. బోధకులు విద్యార్థుల్లో బాల్య దశనుండే నేర ప్రవృత్తి కలిగిన ఆలోచనలను పూర్తిగా తొలగించేందుకు ప్రయత్నించాలి. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి వాటి అనర్థాలను తెలియజేయాలి. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సరైన దిశ నిర్దేశాన్ని విద్యార్థులకు చేయాలి. ఏదేమైనప్పటికీ ఉపాధ్యాయులు విషయ బోధనతో సమాంతరంగా విద్యార్థులకు పటిష్టమైన దేశభక్తి దేశ సమగ్రత జాతీయ సమైక్యత భావనలపై తిరుగులేని మనస్తత్వం విద్యార్థులకు కలిగించేలా, నేర ప్రవృత్తి చెడలవాట్లకు బానిసలు కాకుండా సమగ్రమైన జీవన విధానాన్ని కొనసాగించడానికి విద్యార్థులకు మంచి సంధానకర్తలుగా వ్యవహరిస్తూ, సమాజంలో బాధ్యతగల భారతదేశ బావి పౌరులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర బిందువుగా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు అనడంలో సంశయం లేదు. ●

# వృక్షాసనం వేసిన కలెక్టర్ అరుణ్‌బాబు



అమరావతి, జూన్ 18 ప్రభాతవార్త : అమరావతిలో 11వ జాతీయ యోగా మాసోత్సవాన్ని అమరావతి ధ్యానబుద్ధ సమీపంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కార్యక్రమంలో పాల్గొని వృక్షాసనం వేశారు. యోగా చేయడం వలన ఏకాగ్రత పెరుగుతుందని ఆయన తెలియజేశారు. శ్వాస సమస్యలు దూరమవుతాయన్నారు. కాళ్ళు, కండరాలు బలంగా మారుతాయని తెలియజేశారు. ప్లెక్స్‌బులిటీ పెరుగుతుందన్నారు. యోగా చేయడం వలన ఆనందమైన జీవితాన్న గడపవచ్చని కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పరిపూర్ణమైన జీవనానికి యోగా దోహదం

### - ఘనంగా వర్సిటీలో యోగా వేడుక

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్18,ప్రభాతవార్త: పరిపూర్ణ జీవన విధానానికి యోగా దోహద పడుతుందని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టింది. అందులో భాగంగా నాగార్జున వర్సిటీలో బుధవారం ఘనంగా యోగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య మధుమూర్తి మాట్లాడుతూ యోగా దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. యోగా ద్వారా పరిపూర్ణత సాధించి ప్రపంచానికి ఒక





సంకేతాన్ని పంపాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో శారీరక, మానసిక ఆరోగ్యంచ భావోద్వేగ సమతుల్యతకు యోగాతో సాధ్యమౌతుందని పేర్కొన్నారు. యోగా చేయడం ప్రతీఒక్కరు అలవాటుగా చేర్చుకోవాలని సూచించారు. తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానంలో అధిక ఒత్తిడి పెరుగుతుందని ఆ ఒత్తిడిని అధిగమించే సాధనంగా యోగా నిలుస్తుందన్నారు. జిల్లా యంత్రాంగంతో పాటు, వర్సిటీ అధికారులు సమన్వయంతో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయని తాత్కాలిక రిజిస్ట్రార్ సింహాచలం అన్నారు. ఈ వేడుకల్లో గుంటూరు జె.సి ఎ.భార్గవ్ తేజ, కృష్ణా యూనివర్సిటీ వీసి ఆచార్య రాంజీ, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, వ్యాయామ విద్య డైరెక్టర్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పిఎస్.పాల్‌కుమార్, ప్రిన్సిపాల్స్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య పి.సిద్దయ్య, డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి, తాత్కాలిక ఓఎస్‌డి ఆచార్య రవికుమార్, పాలకమండలి సభ్యులు ఆచార్య సుమంత్‌కుమార్, ఆచార్య జగదీష్‌నాయక్, కోఆర్డినేటర్లు, డైరెక్టర్‌లు, వార్డెన్‌లు, అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వాపసు తీసుకోమని బెదరిస్తున్నారు.

గుంటూరు విద్య,జూన్ 18,ప్రభాతవార్త : ఎసీ ్స ఎస్టీ అట్రాసిటీ కేసు విషయంలో కేసు వెనక్కి తీసుకోవాలని,రాజీకి రావాలని దుర్భాషలాడుతూ నిందితులు బెదిరిసు ్తన్నారంటూ బాధితుడు ఒంటరి ఏసుబాబు మాదిగ లాలాపేట డిఎస్పీ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ రిజిస్టర్ పోస్టు ద్వారా అర్జిని డిఎస్పీకి పంపుకున్నట్లు బాధితుడు ఏసుబాబు మాదిగ తెలిపారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ 2024జూలై 11వ తేదిన పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ,ఎసీ ,అట్రాసిటి ఫిర్యాదు చేశారని పోలీసులు 193/2024 నెంబర్ తో ఎఫ్ఐఆర్ నమోదు చేశారని,ఈ కేసు విషయమై అనేకసార్లు పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగడం జరిగిందని అర్జీలో పేర్కొన్నారు.2025మే 28వ తేదిన 14 37/2025నెంబర్‌తో పోలీసులు కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారన్నారు.అయితే సదరు కేసులో ముద్దాయిలుగా ఆరోపించబడుతున్న వారు 2025.జూన్ 17వ తేదిన మొబైల్ ఫోన్‌ఓ నుండి ఫోన్ చేసి కులం పేరుతో దూషిస్తూ,9నిమిషాల 30సెకండ్ల పాటు ఫోన్ కాల్స్‌ద్వారా బెదరిస్తూ నీకు కోర్టుకు వెళ్ళేంత ధైర్యం ఉందా...అని నిన్ను రెండురోజుల్లో మా దారికి ఎలా తెచ్చుకోవాలో తెలుసంటూ కేసు వెనక్కి తీసుకోవాలని రాజీకి రావాలని నానా దురా ్భషలాడుతూ ఫోన్లో మాట్లాడారని బాధితుడు యేసుబాబు మాదిగ డిఎస్పీకి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపిన పత్రంలో పేర్కొన్నారు.అర్జీని పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఏసుబాబు మాదిగ కోరారు.నాకు ప్రాణహానీ ఉన్నందున,నాకు నా కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని విన్నవించుకున్నాడు.

## జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల్లో "యోగా" పై అవగాహన

గుంటూరు విద్య,జూన్ 18,ప్రభాతవార్త : స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల్లో బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈశా ఫౌండేషన్ సహకారంతో యోగా పై అవగాహన కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి బాపూజి కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు అధ్యక్షత వహించి,మాట్లాడుతూ యోగా అనే పదం సంస్కృతం నుండి వచ్చిందని,శరీరం మరియు మనస్సు ఏకం చేయడమే యోగాలోని పరమర్థామన్నారు.5వేల సంవత్సరాల క్రితమే సాధువులు యోగ సాధన చేశారని చరిత్ర చెబుతుందన్నారు.భారత ప్రధాని నరేంద్రమోడీ యోగా యొక్క గొప్పదనాన్ని ఐక్యరాజ్యసమితికి వివరించి,అంతర్జాతీయంగా ప్రతి ఒక్కరూ అనుసరించేలా చేయూత అందించాలని ఒప్పించి,జూన్ 21వ తేదిని ప్రతి ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకునేట్లుగా కృషిచేశారని చెప్పారు.డిగ్రీ కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు మాట్లాడుతూ మనదేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచి యోగాను అభ్యసిస్తున్నారని,ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో యోగా బాగా ప్రాచుర్యం పొందుతుందన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.ఈశా ఫౌండేషన్ వాలంటీర్ జగదీష్ మాట్లాడుతూ యోగా వలన విద్యార్థులైన మీకు చదువుపై శ్రద్ధ,ఏకాగ్రత పెరిగి మంచి ఫలితాలు సాధించగలరన్నారు.యోగాలోని కొన్ని ఆసనాల ద్వారా చేతులు,కాళ్ళలో రక్తప్రసరణ మెరుగుపడుతుందన్నారు.వాలంటీర్స్ జగదీష్,సుహాసినీలు పలు రకాలైన సులువైన యోగాసనాలను తాముచేసి,విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేపించారు.ప్రతిదినం తమ దినచర్యను యోగాసనాలు వేయడం ద్వారానే ప్రారంభిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులకు ఉన్న పలు సందేహాలను వాలంటీర్స్ ద్వారా నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ 1 మరియు 2 శ్రీధర్,చంద్రశేఖర్,అధ్యాపకులు ఇందిరా,రాజరాజేశ్వరీ,భవానిదుర్గ,కృష్ణ,హరిలాల్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సాధనకొరకు దళితులు సమాయత్తం కావాలి

గుంటూరు విద్య,జూన్ 18,ప్రభాతవార్త : దళితుల ఆత్మరక్షణ,ఆత్మగౌరవం,రాజ్యాధికారం సాధనకోసం సమాయత్తం కావాలని,సామాజిక రాజకీయ పోరాటం చేయాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు.నగరంలోని పెజ్జోనిపేటలో పాదయాత్ర ప్రారంభించారు.తొలుత స్థానికంగా ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీ అధ్యక్షులు కృష్ణస్వరూప్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పేట బాప్టిస్ట్ నగర్ తదితర దళితవాడల్లో పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ,షా,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కేంద్ర,రాష్ట్ర సర్కార్ పాలనలో దళితులకు రక్షణలేదని పేర్కొన్నారు.దళితులపై ఆధిపత్యం దోపిడి కులాల దాడులు,హత్యలు,అత్యాచారాలు,కుల వివక్షత,వేధింపులు జరుగుతున్నా మనువాద పాలకులు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.తెనాలిలలో పోలీసులే దళితులపై బహిరంగంగా దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసిన రాష్ట్రప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.ఎసీ ్స,ఎస్టీ,ఉప ప్రణాళిక నిధులు వేలకోట్లు దారి మళి ్లంచి దళితుల ఆర్థిక జీవనాభివృద్ధిని మనువాద దోపిడి పాలకులు అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేశారు.ఏడాదికి రెండుసార్లు సీఎం అధ్యక్షతన జరగాల్సిన ఎసీ ్స,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగలేదన్నారు.దేశవ్యాప్తంగా ఎన్‌డిఏ పాలనలో దళితులు జీవించే మానవ హక్కులుకాలరాయబడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.పొలిటికల్ పవర్ దళితుల చేతుల్లో లేనందువల్లే నిమ ్నకులాలకు రక్షణ కరువైందని ఆవేదన వెలిబుచ్చారు.

# గుంటూరు వార్త



# జగన్ రాకతో జనసంద్రంగా మారిన సత్తెనపల్లి పట్టణం

సత్తెనపల్లి, జూన్ 18 ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామ పర్యటన సందర్భంగా బుధవారం పట్టణం జనసంద్రంగా మారింది. పోలీసుల ఆంక్షలు ఉన్నప్పటికీ పల్నాడు జిల్లాలోని పలు గ్రామాలతో పాటు సత్తెనపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే సత్తెనపల్లి పట్టణానికి చేరుకున్నారు. సత్తెనపల్లి పట్టణంతో పాటు రెంటపాళ్ళ గ్రామాన్ని పోలీసులు అష్టదిగర్భందనం చేసినప్పటికీ నాయకులు, కార్యకర్తలు దానిని చేధించి



రెంటపాళ్ళకు చేరుకున్నారు. ఉదయం 11 గంటలకే జగన్ సత్తెనపల్లి పట్టణానికి వస్తారని సమాచారం తెలుసుకున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో తాలూకా సెంటర్‌లో గుడిగూడారు. పట్టణానికి సుమారు 2.30 గంటల సమయంలో జగన్ కాన్వాయ్ పట్టణానికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆయనను చూసేందుకు అత్యధికంగా మహిళలు, వృద్ధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. పట్టణానికి చేరుకున్న జగన్ ప్రజలతో అభివాదం చేస్తూ రెంటపాళ్ళ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రెంటపాళ్ళ గ్రామంలో వైకాపా జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా



మృతిచెందిన గ్రామ ఉప సర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని జగన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అసలు నువ్వు మనిషివేనా అని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబుకు తోడుగా ఈనాడు, టీవీ-5, ఆంధ్రజ్యోతి ఒక దొంగల ముఠాగా ఏర్పడి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. దోచుకున్న ధనాన్ని వీరందరూ పంచుకొని దాచుకుంటున్నారన్నారు. చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారని జగన్ ఆరోపించారు. అక్రమ కేసులు పెట్టి తమను భయపెట్టలేరని ఈ సందర్భంగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, విడుదల రజిని, నంబూరు శంకరరావు, అంబటి రాంబాబు, బొల్లా బ్రహ్మనాయుడు, అంబటి మురళీ, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో 'ఇన్నోవేటివ్ ప్రొడక్ట్ డిజైన్' వర్క్‌షాప్

గుంటూరు విద్య,జూన్ 18,ప్రభాతవార్త : విద్యార్థులకు నూతన ఆవిష్కరణ వైపు ప్రోత్సహించడానికి అధ్యాపక బృందం ఆధునిక టెక్నాలజీ ఆధారిత ల్యాబ్ బేస్డ్ టీచింగ్‌ను మెరుగుపరచుకోవడం తప్పనిసరి అని ఇందిరాగాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి మరియు ప్రొఫెసర్ ఎస్.నారాయణరెడ్డి పేర్కొన్నారు.బుధవారం కళాశాల్లో జరిగిన "ఇన్నోవేటివ్ ప్రొడక్ట్ డిజైన్" అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ఎంబెడెడ్ సి ప్రోగ్రామింగ్,మైక్రో కంట్రోలర్ ఆధారిత ల్యాబ్ బోదనకు వినూత్న పద్దతులు ఏఐ,ఐఓటి సిస్టమ్ డిజైన్,మరియు ప్రోటోటైప్ ్సను స్టార్టప్‌లుగా మార్చే మార్గాలను అధ్యాపక బృందానికి ప్రాక్టికల్ సెషన్ల రూపంలో వివరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌కొల్లా శ్రీనివాస్,కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కే.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,ఐటిబిఐ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖరరావు,ఇన్క్యూ ్యబేషన్ మేనేజర్ డాక్టర్ కె.శోభ,ఆర్‌జేఈ నెస్ట్ సీఈఓ డాక్టర్ ఆర్.హఫీజ్ భాషా,డాక్టర్ సజ్జా రాధికా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కాన్వాయ్ వెంట వస్తున్న వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

గుంటూరు తూర్పు, జూన్ 18 (ప్రభాతవార్త) : పల్నాడు పర్యటనకు వెళుతున్న మాజీ సిఎం జగన్ కాన్వాయ్ వెంట వస్తున్న వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్తున్నపుడు జనంలో నుంచి పూలు చల్లడానికి ముందుకు వచ్చి వెంగళాయపాలేనికి చెందిన చీలి సింగయ్య అనే వ్యక్తి కింద పడిపోగా కాన్వాయ్‌కి 50మీటర్ల ముందు వెళ్ళుతున్న టాటా సఫారీ ఎపి 26సిఇ 0001అనే వాహనం వ్యక్తి భుజంపై నుండి వెళ్ళగా అతను తీవ్రంగా గాయపడటం జరిగిందన్నారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎఎస్ఐ రాజశేఖర్, మరియు డ్రైవర్ గాయపడిన వ్యక్తిని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘనటకు సంబంధించి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సత్తెనపల్లి పర్యటనకు వెళ్ళేందుకు కాన్వాయ్‌తో పాటు మూడు వాహనాలకు మాత్రమే అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. షుమారు 30నుండి 35వాహనాలు కూడా కాన్వాయ్‌లో రావడం జరిగిందని, కాన్వాయ్ వెళ్తున్నపుడు ఈ వ్యక్తి చనిపోవడం అనేది దురదృష్టకరమని, దీనికి సంబంధించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ వద్ద ఉన్న సమాచారం మేరకు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రేంజ్ ఐజీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా సాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గుంటూరు తూర్పు, జూన్ 17 ప్రభాతవార ్త: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 21న చేపట్టనున్న యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని హాజరు కానున్న నేపథ్యంలో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుంటూరు నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పెందుర్తిలోని డాట్లామాన్షన్ పంక్షన్‌హాల్లో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దేవినేని ఉమా, పి.రమేష్‌బాబు,మెప్మా ఎండి తేజ్ భరత్, వైజాగ్ మేయర్ పి.శ్రీనివాసరావులతో కలిసి సమావేశంలో గుంటూరు నగర కమీషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ యోగాపై ఇప్పటికే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్గేలా ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసిందని, ఈనెల 21న వైజాగ్‌లో జరిగే యోగా కార్యక్రమ విజయ వంతంకు ముఖ్యమంత్రి నుండి స్థానిక ప్రజా ప్రతినిధి వరకు రాష్ట్ర అధికారి నుంచి సచివాలయ కార్యదర్శి వరకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేస్తున్నారన్నారు. అధికారులు, సిబ్బంది కూడా తమ కుటుంబ సభ్యులతో హాజరు కావాలని హాజరయ్యే వారు యోగా చేయడానికి వీలుగా ఉండే దుస్తులు ధరించి రావాలని సూచించారు.



# జగన్ పర్యటనలో అపశృతి -గుండెపోటుతో యువకుడు మృతి

సత్తెనపల్లి, జూన్ 18 ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా నేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అపశృతి బుధవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన పాపిసాని





జయవర్ధన్‌రెడ్డి (27) గుండెపోటుతో మృతిచెందాడు. జగన్ కాన్వాయ్ పట్టణంలోని గడియారస్తంభం సెంటర్‌కు చేరుకోగానే వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, అభిమానులు అక్కడకు చేరుకోవడంతో కొద్దిపాటి తొక్కిసలాట చోటు చేసుకుంది. జగన్ రాక కోసం ఉదయం నుండి తన తోటి కార్యకర్తలతో కలిసి జయవర్ధన్‌రెడ్డి పట్టణ వీధుల్లో ర్యాలీగా తిరుగుతున్నాడు.ఈ ర్యాలీలో ఆయన సొమ్మసిల్లి పడిపోవడంతో స్థానికులు, కార్యకర్తలు సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే జయవర్ధన్‌రెడ్డి మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఎదిగిన కుమారుడు అకారణంగా మృతిచెందడంతో వైద్యశాలలో మృతుని తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

## 20న అవగాహనలో 122వ హాస్యవల్లరి కార్యక్రమం

గుంటూరు కల్చరల్,జూన్ 18,ప్రభాతవార్త : హాస్యప్రియులకోసం అవగాహన సంస్థ గత 12సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న హాస్యవల్లరి నవ్వు నవి ్వంచు కార్యక్రమం జూన్ 20 శుక్రవారం సాయంత్రం 6గంటలకు అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.జోక్స్,కామెడీ,స్కిట్స్, మిమిక్రీ,హాస్య,వ్యంగ్య కవితలు,పాటలతో జరుగుతుందని,హాస్యమే పరమౌషధం అంటూ పదేపదే చెబుతున్న వైద్యరంగ నిపుణులు మాటల మేరకు ప్రతినెలా అవగాహన సంస్థ ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.కార్యక్రమంలో అందర్ని కడుపుబ్బ నవ్వించిన ఇద్దరికి బహుమతులు అందజేయబడతాయని హాస ్యప్రియులందరూ కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో స్టెమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,జూన్ 18,ప్రభాతవార్త : సిఐఎస్‌సిఈ టైకా ్వండో రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు,సిల్వర్ పతకాలను సొంతం చేసుకున్నారని స్టెమ్ స్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి తెలిపారు.అండర్ 14 పోటీల్లో పి.మోక్షిత,బి.సంజన,షేక్ అబ్దుల్ రెహమాన్,అండర్ 17లో షేక్ సన తస్లీమా,ఎం.హేమాన్యరెడ్డి,సిహెచ్ బాజీ,బి.అభిరామ్,షేక్ అబ్దుల్లా లుకా ్మన్‌లు బంగారు పతకాలు సాధించారన్నారు.అండర్-17లో కె.త్రిధ్య, డి.సంజన, అనే విద్యార్థులు సిల్వర్‌మెడల ్స్ సాధించి తైక్వాండో పోటీల్లో అతు ్యత్తమ ప్రతిభ చాటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ అనుపమ,సిస్టర్స్,కోచ్ కాశీనాథ్ తదితరులు అభినందించారు.

## ఓబిసి మహిళల సబ్-కోటా ఎంతో ముందే తేల్చాలి...

గుంటూరు విద్య,జూన్ 18,ప్రభాతవార్త : మహిళలకు చట్టసభలో రిజర్వేషన్ లిస్తూ,పార్లమెంట్ చేసిన చట్టాన్ని వెంటనే సవరించి,మహిళా రిజర్వేషన్లలో ఓబిసి మహిళకు ఎంత సబ్-కోటా ఇస్తారో కేంద్రప్రభుత్వం ముందే తెల్చాలంటూ ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు డిమాండ్ చేశారు.2023లో 128వ రాజ్యాంగ సవరణ చేసి 33శాతం చట్టసభలో ్ల మహిళలకు రిజరే ్వషన్లు ఇచ్చేలా కేంద్రం చట్టం చేయడం సంతోషదాయకమే నన్నారు.కానీ భారతీయ కుల సమాజంలో ఎసీ ్స,ఎస్టీ,మహిళల వలెనే,ఓబిసి మహిళలుకూడా ఆదిపత్యకుల పెత్తందారి వర్గాల మహిళలతో ఏమాత్రం చట్ట సభల ఎన్నికల్లో పోటీ పడలేరన్నారు.2027డిసెంబర్ చివరికల్లా జనగణనతో పాటు సమగ్ర కుల గణన కూడా పూర్తవుతున్నందున,ఆపై దేశవ్యాప్తంగా పార్లమెంట్,వివిధ రాష్ట్రాల శాసనసభల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కాగానే 2029ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే లోపే చట్టసభలో మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని సవరించి,ఓబిసి మహిళకు సబ్‌కోటా ఏర్పాటు చేయాలని శంకరరావు పునరుద్ఘాటించారు.

# ట్రంప్ జోక్యంతోనే ముదురుతున్న సంక్షోభం

గుంటూరు కల్చరల్,జూన్ 18,ప్రభాతవార్త : యుద్ధాలను ఆపేస్తానంటూ గద్దెనెకి ్కన ట్రంప్ వాటికి మరింతగా ఆజ్యం పోస్తూ ప్రపంచానికే పెనుముప్పుగా పరిణమిస్తున్న విద ్యంసాలకు మద్దతుగా నిలవడం గర్హనీయమని అవగాహన సంస్థ ఆధ్వర ్యంలో జరిగిన చర్చా కార్యక్రమంలోపాల్గొన్న వక ్తలు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస ్థ కార్యాలయంలో ఇ జ్రాయేల్ - ఇరాన్ యుద్ధంపై జరిగిన చర్చా కార్యక్రమంలోపాల్గొన్న వక్తలు ట్రంప్ జోక ్యంతోనే సంక్షోభం ముదురు తుందన్న అభిప్రాయం వ్యక్తంచేశారు.విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కెనడాలో జరుగుతున్న జి-7 శిఖరాగ్ర సమావేశాల నుండి అర్థాంతరంగా స్వదేశం బయలు దేరి వెళ్ళడంతో ఇజ్రాయేల్-ఇరాన్‌ల మధ్య యుద్ధంలో మరిన్నితీవ్ర పరిణామాలు సంభవించనున్నాయోమోనన్న ఊహాగానాలు వ్యాపించాయన్నారు.యుద్ధాన్ని ఆపగల శక్తి ట్రంప్‌కే ఉందని అని ్న దేశాలు భావిస్తునా ్నయన్నారు.చర్చలో విశ్రాంత అధికారి భావన్నారాయణ,రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి అవధానుల హరి,వి.ఎస్.ఎన్.మల్లేశ్వరరావు,గుప్తా, ప్రసంగించారు.

ప్రభాత వార్త
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావాల్సిన కేంద్రాలు
గుంటూరు కలెక్టరేట్, గుంటూరు క్రైమ్, రేపల్లె, చుండూరు, చేబ్రోలు, పెదకాకాని, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, తాడికొండ, దుగ్గి
ఆసక్తిగల అభ్యర్థులు 'జూన్ 21, 2025 శనివారం) తమ బయోడేటాతో సంప్రదించగలరు
'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
బ్రాంచి మేనేజర్ ఫోన్ : 89786 45936

## మానసిక ప్రశాంతత,ఒత్తిడి నియంత్రణకు యోగ సాధన ఎంతో ఉపయోగం

బాపట్ల,జూన్18,ప్రభాతవార్త: మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు యోగ సాధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లాలోని పోలీసులకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా గురువులు ధూళిపాల శైలజ పాల్గొని, 32 రకాల



యోగాసనాలతో పాటు సూర్య నమస్కారాలు ను పోలీసులతో సాధన చేయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూయోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించవచ్చన్నారు.ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడిని అధికమించవచ్చునన్నారు. పోలీస్ విధులలో పని ఒత్తిడి అధికంగా ఉండే నేపథ్యంలో యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ మోలుద్దిన్, ఆర్ ఎస్ ఐ కళ్యాణ్, యోగ మాస్టర్ ట్రైనర్స్ గురజాల శ్రీనివాసరావు, కర్పూరపు మంజులత, తల్లి కొండ కృష్ణారావు, ఎం. సూరిబాబు ,బాజీ, ప్రసాద్,బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసులు, ఏఆర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం

ఎ.కొండూరు, జూన్ 18, ప్రభాతవార్త : గత 5 సంవత్సరాల వైసిపి ప్రభుత్వం జగన్‌రెడ్డి పాలనలో నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధికి నోచుకోకపోగా మొత్తం సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని వికాసం వైపు నడుపుతూ కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబులు అవిశ్రాంత కృషి చేయడం తెలుగు రాష్ట్ర ప్రజలకు దేవుడిచ్చిన వరం చంద్రబాబు లోకేష్‌బాబు అని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్‌ఎం ఫైజాన్ పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్నికల మరియు ప్రజలకిచ్చిన



సూపర్-6 పథకం ఒక పక్క అమలు చేస్తుండగా ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారని కాని జగన్‌రెడ్డి వైసిపిలో అలీబాబా 40దొంగల ముఠాల వ్యవహరిస్తూ సూపర్-6 పథకాల అమలుపై అవాకులు చవాకులు పేల్చడం వారి కుటిల రాజకీయాలకు నిదర్శనమని రాష్ట్రంలో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం అలాగే రాష్ట్రమంత్రి నారా లోకేష్ పరిశ్రమల స్థాపన కొరకు పెట్టుబడులకు పారిశ్రామిక వేత్తలను రాష్ట్రానికి రప్పించి పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్య రాష్ట్రాభివృద్ధిని ఎంతో పరుగులు పెట్టించాలనే తపనతో పనిచేస్తుండగా ఓర్వలేని జగన్‌రెడ్డి వారి అనుచరగుణంకు విమర్శలు చేయడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్‌ఎం ఫైజాన్ తీవ్రంగా విమర్శించారు. సూపర్-6 పథకాల అమలుతో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం తిరుగులేని శక్తిగా తయారవుతుందని ఈ పథకాల అమలుతో తిరిగి తమ పార్టీకి పుట్టగతులుండవ్ అనే క్షుద్భాధతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డి పరిపాలన విధ్వంసం తిరిగి చంద్రబాబు వికాసం పరిపాలన బేరీజు వేసుకుని ప్రతి ఒక్క వర్గం హర్షిస్తుందని ఎస్‌ఎం ఫైజాన్ పేర్కొన్నారు. ఇకనైనా రాష్టంలో కూటమి ప్రభుత్వానికి జగన్‌రెడ్డి పూర్తిగా సహకరించి అరాచక విధ్వంసక చర్యలకు పాల్పడకుండా రాష్ట్రాబివృద్ధికి ప్రజా సంక్షేమానికి తోడ్పాటు అందించాలని ఫైజాన్ హితవు పలికారు.

## ఎ కొండూరు మండలంలో ఉర్దూ పాఠశాలల మూత.. ముస్లీం ఉర్దూ విద్యార్థులకు తీవ్ర నష్టం

ఎ కొండూరు, జూన్ 18, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో మూతేసిన ఉర్దూ పాఠశాలలను వెంటనే తిరిగి ఈ విద్యా సంవత్సరం నుండి పునప్రారంబించాలని మండల ప్రాంత ముస్లీంలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చీమలపాడు కృష్ణారావుపాలెం గ్రామాల్లో ముస్లీంల జనాభా ఎక్కువగా ఉందని ఈ ముస్లీం జనాబా ఉన్న చీమలపాడు కృష్ణారావుపాలెం గ్రామాల్లో గతంలో నుండి ఉన్న పాఠశాలలను మూతేయడం వల్ల ముస్లీంలు మాతృభాష ఉర్దూను అభ్యసించలేక తీవ్రంగా నష్టపోతున్నారని ఉర్దూభాష పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని అందువల్లే ముస్లీంల పిల్లలు మాతృభాష నేర్చుకోవడానికి వీలు లేకుండా ఉర్దూ పాఠశాలలను మూతవేశారని ఈ నిర్ణయం తీవ్ర ఆక్షేపణీయమని ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ఇకనైనా ఈ రెండు గ్రామాల్లోని ఉర్దూ పాఠశాలకు ఉర్దూ టీచర్లను వెంటనే నియమించి ఉర్దూ మాతృభాష నేర్చుకునే విధంగా ఉర్దూపై పట్టు సాధించే విధంగా చర్యలు తీసుకుని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ముస్లీం మత పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మూడు నాలుగేసి రెవిన్యూ గ్రామాలకు ఒకొక్క విఆర్వోల నియామకం.. రేషనైలేజేషన్ పద్దతి నియామకంపై ఆక్షేపణ

ఎ కొండూరు, జూన్ 18, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ ఇజల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో రేషనలైజేషన్ పద్దతిలో విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ (విఆర్వో)ల నియామకంలో చీమలపాడు పెద్ద రెవిన్యూ విలేజ్‌కు విఆర్వో పోస్టు నియామకం లేకపోవడంతో ప్రజలు రైతులు విద్యార్థులు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. అలాగే ఈ రేషనలైజేషన్ పద్దతి ద్వారా మండలంలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా మూడేసి నాలుగేసి రెవిన్యూ గ్రామాలకు ఒక విఆర్వోను నియమించడం కూటమి ఇది మంచి ప్రభుత్వం అనే నినాదానికి అర్ధం ఇదేనా అని పలువురు రైతులు ప్రజలు విద్యార్థులు తీవ్రంగా విమర్శించారు. గత కొన్నేళ్లుగా చీమలపాడు రెవిన్యూ పెద్ద గ్రామంగా ఉంది. అలాంటి పెద్ద రెవిన్యూ గ్రామానికి గత కొన్నేళ్ల నుండి ఇన్‌చార్జ్ విఆర్వోల వ్యవస్థతోనే కాలం వెళ్లదీయడం శోచనీయం. ఇకనైనా ఈ చీమలపాడు రెవిన్యూ విలేజ్‌కు రెగ్యులర్ విఆర్వోను నియమించాలని అలాగే మండలంలో రెండు మూడేసి గ్రామాలకు విఆర్వో ఒకరిని మాత్రమే ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడం పట్ల ప్రజలు రైతులు విద్యార్థులు ప్రతి గ్రామానికి విఆర్వో రెగ్యులర్‌గా నియమించి తమ కష్టాలను గట్టెకించి ఆదుకోవాలని ఎ కొండూరు చీమలపాడు, కంభంపాడు, వల్లంపట్ల పోలిశెట్టిపాడు గ్రామాల ప్రజలు రైతులు విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## యోగాదినోత్సవ వేడుకల సమన్వయ సమావేశం



తిరువూరు, జూన్ 10, ప్రభాతవార్త : పట్టణంలో యోగాదినోత్సవ వేడుకల నిర్వాహణలో భాగంగా మండల తహశీల్దార్, ఎంపిడివో మున్సిపల్ కమీషనర్ మరియు ఇతర శాఖల అధికారులతో రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో ఆర్డీవో కె.మాధురి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.

## డెట్టాల్ ఫ్రెష్‌తో ఆల్వేజ్ రెడీ

విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :
12 గంటలపాటు తాజాదనపు పరిమళం వుంచే డెట్టాల్ ఫ్రెష్‌తో ఆల్వేజ్ రెడీ గా వుండవచ్చని రెకెట్ హెల్త్ దక్షిణాసియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ కనిక కల్రా అన్నారు. డెట్టాల్ కోలోన్, లైమ్‌ఫ్రెష్‌తో 99.9 శాతం క్రిములను తొలగించడంతో ఫంక్షన్స్‌లో కేవలం తాజాదనమే కాక ఆత్మవిశ్వాసం కలిగివుండేలా సహాయపడుతుందన్నారు.

## ఐక్యూజెడ్ 10లైట్ 5జి ప్రారంభం

విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త : అధిక పనితీరు కలిగిన 5జి స్మార్ట్‌ఫోన్ ఐక్యూ జెడ్ 10 లైట్‌ను అమ్మకాలు ప్రారంభించామని ఐక్యూ సిఇఓ నిపున్ మార్యా తెలిపారు. రోజువారి అవసరాలతో పాటు, విద్యార్థులకు తరగతులకు హాజరవ్వడం, రీల్స్ స్క్రోలింగ్, ప్రయాణంలో గేమింగ్‌లకు అనుగుణంగా మల్టిటాస్కింగ్ యాప్‌లను ఆనందించడానికి వీలుగా 5జికి అప్‌గ్రేడ్ కావాలనుకునేవారికోసం అత్యాధునిక సాంకేతికతతో రూపొందించామన్నారు.



## గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

బాపట్ల,జూన్18,ప్రభాతవార్త: ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఈవీఎం గోదాము భద్రతను పరిశీలించారు. గోదాములో నియోజకవర్గాల వారీగా ఈవీఎం, వివిపాట్స్ యంత్రాలను భద్రపరిచిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. పోలీసుల భద్రత, సందర్శన దస్త్రాన్ని పరిశీలించారు. పోలీసుల నిరంతర నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు.ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బి.ఎస్.పి నాయకులు జి రాజారావు, సిపిఎం నాయకులు కె శరత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు పునఃప్రారంభం

బాపట్ల,జూన్18,ప్రభాతవార్త: బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులు గురువారం నుంచి జిల్లాలో పునఃప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై వ్యవసాయశాఖ, మార్క్ ఫెడ్ అధికారులతో కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ధరలు తగ్గి భయంతో ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వారి ఇబ్బందులను తొలగించేలా ప్రతి ఆకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అధికారులు పనిచేయాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పుడు వరకు ఈ క్రాప్, ఏపీ ఏఎంఎస్ లో నమోదైన రైతుల వివరాలను సీఎం యాప్ కు అనుసంధానించాలన్నారు. ప్రతి పొగాకు రైతు వివరాలను యాప్ లో నమోదు చేయాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా 25 మిలియన్ కేజీలను పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు.సీఎం యాప్ లో నమోదు చేసిన రైతుల నుంచి మాత్రమే పొగాకును కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ బ్లాక్ బర్లీ సాగుతో తీవ్రంగా నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. రైతు ప్రభుత్వం కావడంతో పొగాకును రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా కొనుగోలు చేస్తుందన్నారు. పొగాకు కొనుగోలుకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 మిలియన్ కేజీలను కొనుగోలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు.



ప్రభుత్వం ఆలోచనలు కనుగుణంగా పనిచేయాలన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదామలలో భద్రపరుస్తున్నట్లు చెప్పారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో సహకరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ అధికారి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, వ్యవసాయ, మార్కె ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ డిఎస్పి అంటూప్రభుత్వ అధికారులను హడలెత్తించిన ఫేక్ కాల్

కర్లపాలెం,జూన్18,ప్రభాతవార్త: కర్లపాలెం మండలం లో బుధవారం ఉదయం ఉదయం తాను ఏసీబీ డిఎస్పీ నని త్వరలో మీ మీద దాడులు చేయబోతున్నామని అనేక వివరాలు కావాలి మీ మండలంలో బాగా అవినీతి జరుగుతుందంటూ సాక్షాత్తు ఎంపీడీవో శ్రీనివాసరావుకి ఫోన్ కాల్ వచ్చింది. ఆయనకే కాకుండా మరో నలుగురు పంచాయతీ కార్యదర్శులకు కూడా ఫోన్లు రావడంతో అందరూ హడలిపోయారు. ఆ పంచాయతీ కార్యదర్శుల ఊరు పేర్లు, పంచాయతీలో పనిచేస్తున్న పేర్లు కూడా చెప్పటంతో అసలేం జరుగుతుందో వీరికి అర్థం కాలేదు. దీంతో ధైర్యంగా ముందుకు వచ్చిన ఎంపీడీవో శ్రీనివాసరావు కర్లపాలెం ఎస్సై రవీంద్ర దగ్గరకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలియజేశారు. అనంతరం సదరు నెంబర్‌కు ఎస్సై రవీంద్ర ఫోన్ చేయగా అవతల వ్యక్తి ఫోను తీయలేదు. దీంతో ఇది ఫేక్ కాలుగా అర్థం చేసుకొని అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి ఫేక్ కాల్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు అనంతరం కర్లపాలెం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ ఇలాంటి ఫోన్లు వచ్చినప్పుడు మండల ప్రజలు కానీ ఉద్యోగస్తులు గాని ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు తెలియచేయకూడదన్నారు. తాము ఏసీబీ, సైబర్, స్పెషల్ బ్రాంచ్, సిబిఐ,సిఐడి అని చెప్పినా కూడా వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని, ఒకవేళ మీకు అనుమానంగా ఉంటే ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని ఆయన తెలియజేశారు. కర్లపాలెం ఎస్సై నెంబర్ 9440 900870 ఈ నెంబర్లో సంప్రదించాలని ఆయన మండల ప్రజలకు స్పష్టం చేశారు.

## రైల్వేస్టేషన్ వద్ద మజ్జిగ పంపిణీ

విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద మజ్జిగ పంపిణీని జయహో వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు కొల్లా జయశ్రీ నేతృత్వంలో బుధవారం నిర్వహించారు. బాటసారులకు గత




60 రోజులుగా తాము పలు రకాల సేవా కార్యక్రమాలతో పాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నామని, ఇది పలు సంవత్సరాల నుండి చేపడుతున్నామన్నారు. గత 60 రోజులుగా చేస్తున్న ఈకార్యక్రమం ఈరోజు ముగిస్తున్నామన్నారు. కార్యక్మంలో సెక్రటరీ సిహెచ్ రమాదేవి, బి ఆంజనేయులు, సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

## విగార్డ్‌నుండి లక్జిక్యూట్ వాటర్ హీటర్

విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త : అత్యాధునిక సాంకేతికత, సొగసైన డిజైన్‌తో కూడిన ప్రీమియం లక్జిక్యూట్ వాటర్ హీటర్ సిరీస్‌ను ప్రారంభించినట్లు విగార్డ్ ప్రతినిథులు తెలిపారు. తాము అధునాతనంగా రూపొందిచి పేటెంట్‌కోసం దరఖాస్తు చేసిన ఈ వాటర్ హీటర్ థర్మోకైన్ టెక్నాలజీతో అధిక భద్రతనందిస్తుందని, ఎల్‌ఓటి స్మార్ట్ కనెక్టివిటి, ఐఓఎస్, ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫాంలలో అందుబాటులో వున్న స్మార్ట్‌యప్‌తో పాటు విగార్డ్ యాప్ ద్వారా కూడా నియంత్రించవచ్చున్నారు.

## రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

బాపట్ల,జూన్18,ప్రభాతవార్త: చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాల సరఫరాలో రాయితీ మొత్తమును జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి రైతులకు అందజేశారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత 5 సంవత్సరాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫామ్ మేకనైజేషన్ మరియు అగ్రికల్చర్ మేకనైజేషన్



క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలను మంజూరు చేసిందన్నారు. కర్షక పోర్టల్ ఆధారంగా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ వివరాలను వినియోగించి పారదర్శకంగా ఎంపిక చేసి యంత్రాలను అందించామన్నారు. 577 మందికి ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు, 42 మందికి రోటవేటర్లు, 51 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, 374 మందికి పవర్ స్ప్రేయర్లు, 5 గురికి ట్రాక్టర్ స్ప్రేయర్లు, 3 పవర్ వీడర్లు, 4 గురికి బ్రష్ కట్టర్, 5 గురికి పవర్ టిల్లర్లను గత 4 మాసముల నుండి రైతు కేంద్రాల వద్ద అందజేయడం జరుగుతుందన్నారు. మొత్తం ఒక వెయ్యి 61 మంది రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడమైనదని అన్నారు. ఈ యంత్రాలను ఆగ్రో ద్వారా సరఫరా చేశారు. ఒక వెయ్యి 61 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 50 శాతం రాయితీ మొత్తం 2 కోట్ల10లక్షల2వేల358 రూపాయలను రైతులకు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది చిన్న సన్నకారు రైతులకు తైవాన్ స్ప్రేయర్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి, బాపట్ల వ్యవసాయ అధికారి శారద, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలి

బాపట్ల,జూన్18,ప్రభాతవార్త: బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం రాష్ట్ర సచివాలయము నుండి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశమునకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు.జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు పండించిన ప్రతి రైతు దగ్గర నుండి చివరి ఆకు వరకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ కు ఆదేశించారు. పొగాకు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని అధైర్యపడవద్దన్నారు. రైతుల దగ్గర నుండి



పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా మరియు ప్రైవేటు కంపెనీల ద్వారా కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 15 మిలియన్ల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు.పొగాకు కొనుగోలుపై సీఎం యాప్ లో రైతుల పేర్లను వ్యవసాయ శాఖ సిబ్బందిచే నమోదు చేయించాలన్నారు.యాప్ లో నమోదు అయిన రైతు ఎప్పుడు పొగాకు కొనుగోలు కేంద్రానికి వెళ్లాలి, ఎంత మొత్తం పొగాకును కేంద్రానికి తీసుకురావాలి, తదితర విషయాలపై తక్షణమే ఆ రైతుకు సమాచారం వస్తుందని అన్నారు. ఈ క్రాప్ లో నమోదైన రైతుల వివరాల ప్రకారం వారికి సమాచారం తెలియజేసి సీఎం యాప్ లో రైతు వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. యాప్ లో పేరు నమోదు చేసుకున్న మొదటి రైతు దగ్గర నుండి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు పండించిన బ్లాక్ బర్లి పొగాకు నాణ్యతను బట్టి హెచ్.డి.ఆర్, హెచ్.డి.ఎం పొగాకు రకానికి కేజీ వక్కింటికి 120 రూపాయలు, హెచ్.డి.ఎక్స్ రకానికి కేజీ వక్కింటికి 60 రూపాయలు చొప్పున ధర నిర్ణయించడమైనదని అన్నారు. పొగాకు కొనుగోలు చేసి ఏరోజుకారోజు వివరాలను తెలియజేయాలని ప్రకాశం,బాపట్ల,గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి బాపట్ల, పర్చూరు శాసనసభ్యులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని, పర్చూరులో రెండు, చీరాలలో ఒక పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మొదటి దశలో 14వేల 8 వందల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం అయినదని, పొగాకును ఈనెల 19వ తేదీ నుండి కొనుగోలుకు చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా వాహన ధృవీకరణ పత్రాలు కలిగిఉండాలి

బాపట్ల,జూన్18,ప్రభాతవార్త: వాహనదారులు తప్పనిసరిగా సరియైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని పట్టణ సిఐ రాంబాబు అన్నారు.బుధవారం స్థానిక చీల్‌రోడ్డు సెంటర్‌లో వాహనాల తనిఖీ



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకుడదని అలా ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.సరియైన ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుము విధించడం జరిగిందన్నారు.

## ఐఐటి మద్రాస్‌తో శామ్సంగ్ ఆర్అండ్‌డి ఇన్సిట్యూట్ ఒప్పందం

విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :శాంసంగ్ ఆర్అండ్‌డి ఇన్సిట్యూట్ నోయిడా సహకార పరిశోదనలు నడపడానికి, సాంకేతిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి, భవిష్యత్తు సిద్ధంగా వున్న ప్రతిభను పెంచడానికి మద్రాస్ లోని ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు శాంసంగ్ ప్రతినిథులు తెలిపారు. మేకిన్‌ఇండియా, డిజిటల్‌ఇండియా దృష్టికి అనుగుణంగా బలమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ నిర్మించడానికి తమ నిబద్దతను బలోపేతం చేస్తుందన్నారు.

## పెదనందిపాడు కళాశాలలో యోగాశిక్షణా కార్యక్రమం ప్రారంభం

పెదనందిపాడు జూన్ 18.( ప్రభాతవార్త) ఈ నెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బుధవారం నుండి యోగాశిక్షణా కార్యక్రమం ప్రారంభమైనది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య తెలిపారు. ఈ శిక్షణ లో భాగంగా కళాశాలవిద్యార్థులకు వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ పాతూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుంది. యోగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకములైన యోగాసనాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ కే ప్రతాప్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. యోగాంధ్ర 2025 లో భాగంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా ఈనెల 21వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైజాగ్ లో ప్రతిష్టాత్మకముగా నిర్వహించబోవుచున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పి ఏ ఎస్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు మరియు పాలకవర్గ సభ్యులు కళాశాల నుండియోగా దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు ఏర్పాటు జరుగుతున్నదని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు . విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినారు.

## వరగానిలో పొగాకు రైతుల నుండి వివరాలు తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ్.

పెదనందిపాడు జూన్ 18 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం వరగాని లో బుధవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ్ పర్యటించి పొగాకు సాగుచేసిన రైతుల నుండి వివరాలు సేకరించారు. అదేవిధంగా సీఎం యాప్ నందు రైతులు యొక్క రిజిస్ట్రేషన్ ప్రాసెస్ మరియు స్టాకు ఎంత ఉంది మొదలైన వివరాలన్నీ కూడా వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా తెలుసుకొన్నారు. అనంతరం రైతులు నిలువచేసిన పొగాకు మండేలనుస్వయంగా పరిశీలించారు . హెచ్ది బర్లీ పొగాకు ని అమ్ము కోవడానికి గుంటూరు జిల్లా కి గుంటూరులోని చుట్టు గుంట దగ్గర సెంట్రల్ వీర హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ .అదేవిధంగా పెదకాకాని లో మరియొక గోడౌన్. మొత్తం రెండు గోడౌన్లు ప్రస్తుతానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులందరూ కూడా దీన్ని గ్రేడింగ్ చేసుకొని సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ అయిన తర్వాత రైతులకు షెడ్యూల్ వచ్చినప్పుడు వెళ్లి పొగాకు అమ్ముకోవచ్చు అని తెలియజేసారు రెండు మూడు రోజుల్లో కొనుగోళ్లు మొదలు పెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జేడీఏ యూ. నరసింహులు .మార్కెట్ డిఎం నరసింహారెడ్డి పెదనందిపాడు తహసీల్దార్ హేనా ప్రియ.మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం. వరగాని రైతులు పోపూరి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాకీ డబ్బులు అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు

మంగళగిరి, జూన్ 18,ప్రభాతవార్త : తనకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు అడిగితే ఆంధ్ర రాష్ట్ర సమితీ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు చంపుతానని బెదిరిస్తున్నాడని రెవెన్యూ విభాగ రిటైర్ట్ సూపరింటెండెంట్ రవీంద్ర ఆరోపించారు. ఈ మేరకు బుధవారం గౌతమబుద్ధ రోడ్డు వెంబడి నగరపాలకసంస్థ కార్యాలయం పక్కన గల మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమాశాన్ని ఏర్పాటుచేసి



వివరాలు వెల్లడించారు.గత రెండేళ్ల క్రితం హైదరాబాద్ శివారులోని కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో జంజనం కోటేశ్వరరావు జెకెఆర్ గ్రూప్‌పేరిట వెంచర్ ఏర్పాటుచేశారని తెలిపారు. రూ.18లక్షల నగదు చెల్లించి ప్లాట్ కొనుగోలుకు సేల్ అఫ్ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని,ఆ తర్వాత వెంచర్ నిర్మాణం ఆగిపోయిందని కట్టిన అడ్వాన్స్ నగదు రూ.18లక్షలు తిరిగి ఇస్తానని,నమ్మిస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు.ఈ క్రమంలో ఏఆర్ఎస్ పార్టీని స్థాపిస్తున్నానని, తనపార్టీ అధికారంలోనికి వచ్చాక తిరిగి డబ్బులు ఇచ్చేస్తానని మాయమాటలు చెప్పాడని ఆరోపించారు.డబ్బులు అడిగిన పలు సందర్భాల్లో తనపై జెకెఆర్ అనుచరులతో కలసి దాడికి దిగినట్లు పేర్కొన్నారు.చివరి ఎన్నికల ఫలితాల సమయంలోను తనపై జెకెఆర్ దౌర్జన్యానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.జంజనం కోటేశ్వరరావు వలన తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ గుంటూరులో ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.అయినప్పటికీ జెకెఆర్ తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడటం ఆపలేదని వాపోయారు.ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న జెకెఆర్‌పై పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని,తనలాంటి బాధితులు ఎంతోమంది వెలుగులోకి వస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లు తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

## ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రన్నర్లకు గోల్డ్ మెడల్స్

మంగళగిరి, జూన్ 18,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో ఈనెల 14,15తేదీల్లో జరిగినసీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మహిళా రన్నర్లు గోల్డ్ మెడల్స్‌ను కైవశం



చేసుకున్నారు.400,200మీటర్ల పరుగు పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచి 4పతకాలు దక్కించుకున్నారు.ఇటీవల అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విశేషమైన ప్రతిభ కనబరిచిన కుంజా రజిత 400మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్‌ను సాధించగా మరో అథ్లెటిక్ రొంగాలి స్వాతి 200,400మీటర్ల పరుగు పోటీల్లో గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్స్‌ను కైవశం చేసుకుంది.మరో మహిళా రన్నర్ ముక్త శిరీష 400మీటర్ల పరుగు పోటీల్లో కాంస్య పతకాన్ని దక్కించుకుంది.రాష్ట్రస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వరుసగా 4మెడల్స్ సాధించడం విశేషం,ఈ సందర్భంగా రన్నర్లు రజిత,స్వాతి,శిరీషలను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణ అభినందించారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ

పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈసీఈ విభాగానికి చెందిన తిరుపతయ్య కనపర్తి అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ ఈసీఈ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చానెల్ ఎస్టిమేషన్ ఇన్ 5జి మాసివ్ ఎంఐఎంవో యూజింగ్ డీఎల్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈ విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రొఫెసర్ డాక్టర్ వై.రవిశేఖర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 1స్కోపస్, 2ఎస్‌సీఐ పేపర్లు పబ్లిష్ చేశారని తెలిపారు. డాక్టరేట్ పొందిన తిరుపతయ్య కనపర్తిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## విద్యార్థుల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలి

పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా ఆలోచన చేయాలని, అవసరమైతే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ ఆదేశించారు. మండల పరిధిలోని వెల్లలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. బడి బయట పిల్లలను గుర్తించా పాఠశాలలో చేర్పించాలన్నారు.



పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు వండుతున్నారా..?లేదా..? అనే విషయాలను ఆరా తీశారు. వంటశాలను పరిశీలించారు. అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రుచి, శుచిగా ఆహారపదార్థాలను తయారు చేసి విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మరుగుదొడ్లు తదితర వసతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు తదితర విషయాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు.

## కుప్పం,మంగళగిరి ఘటనలు అమానుషానికి ప్రతీకలు

పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: భర్తకిచ్చిన అప్పు కట్టలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన కుప్పంలో, దళిత మహిళ తమ ఇంటికి వచ్చిందని పసుపునీళ్ళు చల్లిన మంగళగిరి ఘటన మనుషుల్లోని పైశాచికత్వాన్ని తెలియజేశాయని, ఇటువంటి ఘటనలు అమానుషమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. రాష్ట్రంలో వరుసగా మంగళగిరి, కుప్పం నియోజకవర్గాల్లో జరిగిన ఘటనల్లోని అమానవీయ కోణాన్ని ఖండించిన దిలీప్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలపై



ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరిలో ఓ దళిత మహిళ తమ ఇంటి ప్రాంగణంలోకి ప్రవేశించిందని ఇంటి ముందు పసుపునీళ్ళు చల్లిన ఘటన మనుషుల్లో అనాదిగా పేరుకుపోయిన మనువాదాన్ని తెలియజేస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని అమలుపచుకోవడం ద్వారా వేలాది ఏళ్ళుగా దేశప్రజల్లో అలుముకున్న కుల, మత జాడ్యాన్ని రూపుమాపడం జరిగిందన్నారు. ఇక చిత్తూరు జిల్లా కుప్పంలో అప్పు కట్టలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన మనిషిలోని ఆటవిక మనస్తత్వాన్ని తెలియజేస్తుందన్నారు. తల్లిని చెట్టుకు కట్టేసిన దృశ్యం, తన నిస్సహాయత ఆ కుమారుడి పసి మనసులో జీవితాంతం ముద్రించుకుపోతుందన్నారు. ప్రభుత్వం ఈ రెండు ఘటనలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మళ్ళీఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, నాయకులు కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు.

## ముడిపామాయిల్ దిగుమతిపై కస్టమ్ సుంకాన్ని 10శాతం తగ్గించాలి

కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త: ముడి పామాయిల్ దిగుమతిపై కస్టమ్ సుంకాన్ని 10 శాతం తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై పునః పరిశీలన చేయాలని కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు



అభ్యర్థించారు. ఢిల్లీలో మంత్రిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఆంధ్ర రాష్ట్ర పామాయిల్ రైతులకు ఈ విషయంలో మేలు చేయాలని , ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానికి విన్నవించినట్లు పర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పామాయిల్ సాగులో దేశంలోనే అగ్రగామిగా ఉండి, సాగు విస్తీర్ణంలో 50 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉందని, సుమారు 2.49 లక్షల హెక్టార్లలో 1.74 లక్షల మంది రైతులు సాగుచేస్తూన్నారు. ప్రస్తుతం దిగుబడి సుంఖాన్ని 10శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం స్వల్పకాలిక సమస్యలనఉ పరిష్కరించడానికి ఉద్దేశించినా, ఇది విదేశీయంగా ఉన్న పంటలకు ధర తగ్గడానికి దారితీస్తుందన్నారు. రైతులతోపాటు, దేశంలోని ఈ సాగుపై ఉన్న రైతులపై ప్రభావం చూపుతుందని తెలిపారు. దేశంలో నూనెల ఉత్పత్తిని పెంచే నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలకు ఆటంకం కలుగుతుందన్నారు. కావున దీనిపై చొరవ చూపి తగు చర్యలు తీసుకోవాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## రూరల్ అధ్యక్షులుగా నియమితులైన పల్లబోతులకు అభినందనల వెల్లువ

మంగళగిరి, జూన్ 18,ప్రభాతవార్త : కాజ టోల్‌గేట్‌వద్ద మంగళగిరి తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన పల్లబోతుల శ్రీనివాసరావును తన బ్రైట్ రియల్ ఎస్టేట్ కనసల్టేన్సీ కార్యాలయంలో బుధవారం పలువురు దేశం నాయకులు కలసి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు పల్లబోతులను దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసిసెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్



మాట్లాడుతూ పల్లబోతుల గ్రామ టిడిపి అధ్యక్షునిగా 8సార్లు పనిచేయడంతోపాటు జిల్లా పార్టీ బిసి సెల్,తెలుగు యువత కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేశారన్నారు. టిడిపి అంటే బిసిలని,నాటి ఎన్టీఆర్ నుంచి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు పార్టీలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత భారతదేశంలో టిడిపిదే అన్నారు. రాజ్యసభ,ఎంపి,ఎమ్మెల్సీ,నామినెటెడ్ పదవుల్లో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు సమతుల్యం పాటించిన ఘతన ఒక్క టిడిపికే దక్కుతుందన్నారు.

రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 3దశాబ్దాలకు పైగా పల్లబోతుల పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర మంత్రి నారా లోకేష్,శ్రీనివాసరావును రూరల్ అధ్యక్షునిగా నియమించడం అభినందనీయమన్నారు. పల్లబోతుల నాయకత్వంలో రూరల్ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీస్కెళ్ళి పార్టీ మరింత అభివృద్ధికి కృషిచేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కరావు,గుంటూరు ఛానల్ నీటి సంఘాల చైర్మన్ మాణిక్యాల రవి,టిడిపి సీనియర్ నాయకులు దానబోయిన రామరాజు,న్యాయవాదులు దొడ్డక బ్రహ్మయ్య,ఎం.వెంకటేశ్వరరావు,టిడిపి నాయకులు ఎండి ఇబ్రహీం,కొరివి రంగబాబు,చింకా కోటేశ్వరరావు,ఆర్ల నాగేశ్వరరావు,బివిఎల్ నారాయణ,అర్థల బాజి,కుక్కల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం శాంతి కళ్యాణాలు

పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం, ప్రజలు, పశువులు, లోకం అంతా సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతోనే స్వామివారి నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రతి నెలా పూర్వాభాద్ర నక్షత్రం రోజున శాంతి కళ్యాణాలు నిర్వహిస్తుమని కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ చెప్పారు.



శాంతి కళ్యాణోత్సవం చేయించుకునేందుకు దాతలు ముందుకు రావాలని కార్యనిర్వహణాధికారి కోరారు. ఇటీవల కొన్ని రోజుల నుంచి వారంలో శని, ఆది, మంగళవారాలలో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అభిషేక కార్యక్రమాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు. దాతలు ముందుకు వచ్చి దేవాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అర్చకస్వామి కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో పలువురు అర్చకులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి నక్షత్రం రోజున కళ్యాణోత్సవం నిర్వహించుకుంటే విశేషమైన ఫలితం ఉంటుందని శాస్త్ర ప్రమాణమన్నారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వేగాన్ని పెంచాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఇటీవల శంఖుస్థాపన చేసిన పనులన్నింటీని త్వరితగిన పూర్తి చేయాలన్నారు. పట్టణంలో డ్రెనేజి వ్యవస్థను మెరుగు



పరిచేందుకు చేపట్టాల్సిన, తీసుకోవాల్సిన చర్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. మునిసిపల్ పరిధిలో ఇంకెక్కడైన కాలువలు, సీసీ రోడ్లు వేయాల్సిన అవసరం ఉందా?.అని అడిగి తెలుసుకొన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందిస్తే వాటిని అమలు చేసేందుకు కృషి చేద్దామన్నారు. అదేవిధంగా ఇటీవల జరిగిన రోడ్డు విస్తరణలో ఇంకెంతమందికి టిడిఆర్ బాండ్లు పెండింగ్ ఉన్నాయన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. మిగిలిన వాటిని కూడా అర్హతలను బట్టి ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మెప్మాపై కూడా ఆశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మునిసిపల్ పరిధిలో ఉన్న అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సత్ఫలితాలు వచ్చేవిధంగా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించాల్సిన యోగాంధ్రా కార్యక్రమం గురించి అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. పట్టణంలో శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ఆరంభమైన నేపథ్యంలో రోడ్లు, కాలువలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వర్షపునీరు రోడ్లపై ప్రవహించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మునిసిపల్ డిఈ వెంకయ్యలను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ముస్లీం యునైటెడ్ ఫ్రంట్ ఇన్‌చార్జిగా మెమన్ బాషా



పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: ముస్లీం యునైటెడ్ ఫ్రంట్ పొన్నూరు ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన మెమెన్ బాషా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు మెమన్ బాషాను కలిసి పెద్ద ఎత్తున సత్కరించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద కూరగాయల మార్కెట్, ఫ్రూట్ మార్కెట్ వర్తక సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున దుశ్శాలువాలతో, బొకేలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ పిరోజ్‌ఖాన్ షేక్ బాజిసాహెబ్, జానపాటి శ్రీనివాసరావు, దాసరి విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి



పొన్నూరు, జూన్ 18,ప్రభాతవార్త: ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల పట్ల తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు కూడా శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ కోరారు. స్థానిక భవిత కేంద్రంలో పలువురు చిన్నారులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించి వారికి అవసరమైన ఉపకరణాలను అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా బ్యాటరీ మోటర్‌బైక్, రోలేటర్ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బి.విజయకుమారి, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శవాలతో రాజకీయ పునాది రాళ్లు వేస్తున్న జగన్: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, జూన్ 18 ప్రభాతవార్త: శవాలతో రాజకీయ పునాధి రాళ్లు వేసుకున్న నీచుడు జగన్‌రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటనపై బుధవారం జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో జగన్‌రెడ్డిలాంటి సైకో రాజకీయవేత్త మరొకరు ఉండరని మండిపడ్డారు. గతేడాది జగన్ మోసపూరిత



మాటలు నమ్మి, ఎన్నికల్లో వైకాపా గెలుస్తుందని కోట్లలో బెట్టింగ్ కాసి, అపప్పులై, ఆత్మహత్య చేసుకున్ననాయకుడు నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఇప్పుడు పరామర్శించడమేమిటని ప్రశ్నించారు. సోషల్ మీడియా ప్రచార పిచ్చితో కన్నుమిన్ను కానక కారుతో గుద్ది దళితుడిని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక దౌర్భాగ్యుడు కోటలో ఉన్నా, పేటలో ఉన్నా శవ రాజకీయం మాత్రం కామన్ ఎజెండా అని ఎద్దేవా చేశారు. పల్నాడు ప్రజలకు ఏం చేశావని, ప్రజలకు నీ సిగ్గులేని మొహం చూపించడనికి వచ్చావా అని విమర్శించారు. ప్యాలెస్ నుంచి కాలకేయుడు కాలు బయటపెడితే చాలు, పచ్చని చెట్లతోపాటు ప్రజలకు సైతం ప్రమాదమేనని ఆరోపించారు. ఇప్పటికైనా మీ కారు టైర్ కింద నలిగిపోయిన దళిత వృద్ధుడు సింగయ్య కుటుంబానికి క్షమాపణ చెప్పి, శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

## శవరాజకీయాలు చేస్తున్నదెవరో ప్రజలకు తెలుసు: యాగంటి

మాచర్ల, జూన్ 18 ప్రభాతవార్త: క్రిమినల్స్, చరిత్ర హీనులకు మద్ధతు ప్రకటించే నేత జగన్. జగన్‌లో రాజకీయ ఉన్మాదం కనిపిస్తోంది. శవ రాజకీయాలు చేస్తుతన్నది ఎవరో ప్రజలకు తెలుసు. బెట్టింగులో డబ్బులు పోగొట్టుకుని నాగమల్లేశ్వరరావు గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత ప్రభుత్వ హయాంలో చనిపోతే ఇప్పుడు పరమర్శలు ఎందుకు ? మేం ప్రజాహితం కోరుతాం. జగన్ చావుకు సంబరాలతో వెళ్తాడు. జగన్ స్వార్థ రాజకీయానికి ఓ నిండు ప్రాణం బలైంది. గాయపడిన వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్తే సింగయ్య ప్రాణం నిలబడేది. జగన్ కాన్వాయ్ వాహనం ఓ వృద్ధుడిని ఢీకొంటే కనీసం ఆపరా? ఖాలీ అవుతున్న పార్టీనీఆ కాపాడుకునేందుకే జగన్ నాటకాలు. నాగమల్లేశ్వరరావు చనిపోయిన ఏడాది



తర్వాత రాజకీయ పరామర్శ చేపట్టడమేంటి? అని ప్రశ్నించారు. 175కి 175 అని బెట్టింగులు ఆడించాడు. వందల మంది వైసీపీ కార్యకర్తలని పొట్టన పెట్టుకున్నాడు. అతనే చంపేసి, తన హయాంలో జరిగిన బెట్టింగ్ ఆత్మహత్యలకు ఇప్పుడు ఓదార్పు మొదలుపెట్టాడు. తప్పుడు సర్వే ఫలితాలు విడుదల చేయించి ఆశలు వదిలేసుకున్న వైసీపీ క్యాడర్‌ను రెచ్చగొట్టి నిండా ముంచేశాడు జగన్‌రెడ్డి అని యాంగంటి తెలిపారు. పల్నాడు ప్రజలు ఓడించి గుణపాఠం చెప్పినా మాజీ ముఖ్యమంత్రిలో మార్పు లేదు.ఏ ముఖం పెట్టుకొని పల్నాడు జిల్లాలో అడుగు పెడతారు. అభివృద్ధివైపు దూసుకెళ్తూ ప్రశాంతమైన వాతావరణంలో రాష్ట్రం ఉంది. అది చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారు. అభవృద్ధి చెందుతున్న పల్నాడు ప్రాంతంలో వైసీపీ విషరాజకీయాలకు శ్రీకారం చుట్టింది. వైసీపీ చర్యలను ఆ పార్టీ నేతలు తీరును పల్నాడు ప్రజలు అసహ్యించుకుంటున్నారు. జగన్ నోటి వెంట వచ్చేవి అన్నీ అసత్యాలు, అబద్ధాలు తప్ప మరొకటి రాదన్నారు. కూటమి ప్రభుత్వవ పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంఓ ముందు వెళ్తుంది. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచి పనులు చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారన్నారు. చంద్రబాబుకు వస్తున్న ఆదరణను జగన్ తట్టుకోలేక, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గత ఎన్నికల్లోనే వైకాపా రాజకీయంగా పతనమైంది. ఉనికి కోసమే జగన్ ఆరాటం. జగన్ వల్ల చనిపోయిన నాగమేల్లేశ్వరరావు కుటుంబ అప్పులు మొత్తం తీర్చాలని కోరారు. జగన్ పర్యటన వల్ల ఇద్దరి ప్రాణాలు బలితీసుకున్న జగన్‌రెడ్డి పర్యటన వలన ఇద్దరి ప్రాణాలు బలి తీసుకున్న జగన్‌రెడ్డి చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.కోటి నష్టపరిహారం అందించాలని యాగంటి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు.

## మాచర్ల మండల సర్వేయరుగా సాల్మన్‌రాజు

మాచర్ల, జూన్ 18 ప్రభాతవార్త: జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి, పల్నాడు వారి ఉత్తర్వుల మేరకు మాచవరం మండల సర్వేయరుగా పనిచేసిన సాల్మన్‌రాజు మాచర్ల మండల సర్వేయరుగా నియమించినట్లు మాచర్ల తహాశీల్దారు డి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజును పలువురు అభినందించారు.




## యువకుడి బలవన్మరణం



మాచర్ల, జూన్ 18 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని 5వ వార్డు సుద్ధగుంతలకు చెందిన తమ్మిశెట్టి కిరణ్ (21) మంగళవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం ఆర్మూరులో గ్రానైట్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కిరణ్ ఉదయం ఇంటికి వచ్చాడు. రాత్రి తలుపులు తీయకపోవడంతో తండ్రి పగులగొట్టి చూడగా ఫ్యానుకు చీరతో ఉరేసుకుని కనిపించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మాచర్ల రెగ్యులర్ తహాశీల్దారుగా కిరణ్‌కుమార్



మాచర్ల, జూన్ 18 ప్రభాతవార్త: మాచర్ల మండలం రెగ్యులర్ తహశల్దారుగా కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ పల్నాడు జిల్లా కలెక్టరు అరుణ్‌బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో తహాశీల్దారు కిరణ్‌కుమార్ జిల్లా కలెక్టరు కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ)గా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా కలెక్టరున ఆదేశాల మేరకు మాచర్ల రెగ్యులర్ తహాశీల్దారుగా కిరన్‌కుమార్ పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

కొల్లూరు,జూన్ 18 (ప్రభాతవార్త) : కొల్లూరు, ఈపూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం కొల్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారిని వి.నరేంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో నరేంద్రబాబు మాట్లాడుతూ గ్రామ రైతులకు కౌలుదారు గుర్తింపు కార్డులపై అవగాహన కలిగించారు. వాటి వల్ల ఉపయోగాలన, రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలసికట్టుగా పనిచేయండి...గ్రామాలను మరింత అభివృద్ధి పర్చండి

కొల్లిపర,జూన్ 18 ప్రభాతవార్త: ప్రజా ప్రతినిధులు..అధికారులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు.ఎంపీటీసీ సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పద్మావతి




మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు.ఎంపీడీఓ విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలియజేసారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్థ,పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,ఈవోపిఆర్‌డి భార్గవ్,ఏవో శ్రీనివాసరెడ్డి,వివిధ శాఖాధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలి

కొల్లిపర,జూన్ 18 ప్రభాతవార్త: బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో వైద్యాధికారులు ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా నీహ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య



పరీక్షలు చేయించుకోవాలన్నారు.మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ సరళ,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగమల్లేశ్వరరావు కుటుంబమేనా, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, కోడికత్తి శీను కుటుంబాలు గుర్తులేవా జగన్ ? : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్18,ప్రభాతవార్త: జగన్ చెప్పిన మాటలు నమ్మి, వైనాట్ 175, మనమే గెలుస్తున్నాం, 9వతేదినే ప్రమాణస్వీకారం అన్న ఆయన అతి విశ్వాసం చూసి, జగన్‌పై ఉన్న వెర్రి అభిమానంతో అప్పులు చేసినాగమల్లేశ్వరరావు గత ఎన్నికల వేళ వైసిపి గెలుపుపై భారీ పందేలు కాసాడని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. ఫలితాలు వెలుపడ్డాక వైసిపి ఓటమిపై ప్రజలలో వ్యక్తమైన హర్షాతిరేకాలను చూసి తట్టుకోలేక, అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు.



ప్రజల నాడిని పసిగట్టలేని జగన్ పిచ్చి ఆలోచనలకు అన్యాయంగా నాగమల్లేశ్వరరావు బలైపోయాడని అన్నారు. గత ఏడాది జూన్9న నాగమల్లేశ్వరరావు చనిపోతే,జగన్ ఇప్పుడు ఆయన కుటుంబాన్ని పరామర్శించాలని ఆలోచన రావడం సిగ్గుచేటు అని అన్నారు. నాగమల్లేశ్వరరావు జగన్ చెప్పినంత అమాయకుడు కాదని, అతనిపై వైసిపి ప్రభుత్వంలోనే రెండు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. తరువాత వివిధ నేరాలలో పలు సెక్షన్లకింద అతనిపై పోలీసులు కేసులు పెట్టటం జరిగిందన్నారు. నాగమల్లేశ్వరరావు చనిపోయింది జూన్9న అయితే, కూటమి ప్రభుత్వం ఏర్పడింది జూన్ 12వ తేదిన అని వివరించారు. అలాంటప్పుడు అతని చావుకు కూటమి ప్రభుత్వం ఎలా కారణం అవుతుందో జగన్ చెప్పాలని ప్రశ్నించారు. నాగమల్లేశ్వరరావు కుటుంబంపై జగన్‌కు అంతటి ప్రేమాభిమానాలు ఉంటే అతని అప్పులు తీర్చి, పోయిన పరువు,ప్రతిష్టలు కాపాడి, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఆలోచన ఎందుకు చేయలేదని అన్నారు. ఎప్పుడో జరిగిన ఘటనలను కూడా ఇప్పుడు తన రాజకీయాలకు వాడుకుంటున్న జగన్‌కు తన హయంలో, తన నియంతృత్వ రాక్షసపాలనకు బలైనవారి కుటుంబాలు గుర్తుకు రాకపోవడం విచారకరమని అన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం, కోడికత్తి శీను, డాక్టర్ సుధాకర్, అబ్దుల్‌సలాం కుటుంబాలు జగన్‌కు ఎందుకు గుర్తుకులేవని ప్రశ్నించారు. జగన్ ప్రతి ఆలోచన, ప్రతి అడుగు, ప్రతి చర్య ఆయన కుట్ర రాజకీయాలలో బాగమనే చెప్పాలన్నారు. అందుకే ఎప్పుడు ఏది తనకు, తన రాజకీయానికి పనికొస్తుందో, దాన్నే ఆయన తన స్వార్ధానికి వాడుకునే ప్రయత్నం చేస్తాడని అన్నారు. దానిలో బాగమే వినుకొండలో రౌడీషిటర్, తెనాలిలో గంజాయి బ్యాచ్, సత్తెనపల్లిలో నాగమల్లేశ్వరరావు కుటుంబాలకు పరామర్శ అని అన్నారు. మిర్చి రైతులకు పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డులో, పొదిలి పొగాకు కొనుగోలు కేంద్రంలో చేసింది కూడా జగన్‌మార్క్ రాజకీయమేకాని, నిజంగా రైతులకు న్యాయం చేయాలని కాదని అన్నారు. పోలీస్ సూచనలను పెడచెవిన పెట్టిన జగన్ నిర్లక్ష్యం, వైసిపి నేతల విచ్చలవిడి ప్రవర్తన వల్లనే నేడు వెంగళాయపాలెం వాసి సింగయ్య, సత్తెనపల్లిలో మరో యువకుడు మరణానికి కారణం అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ యోగాడే నిర్వహణతో రాష్ట్ర ఖ్యాతి ఖండాంతరాలలో ఇనుమడిస్తుంది

చిలకలూరిపేట,జూన్18,ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగాడే నిర్వహణతో రాష్ట్ర ఖ్యాతి ఖండాంతరాలలో ఇనుమడిస్తుందని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం విశాఖలో బిజెపి శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ యోగాంధ్ర కార్యకలాపాల భాద్యతలు ప్రభుత్వం ప్రత్తిపాటికి అప్పగించిన నేపద్యంలో గత కొన్ని రోజులుగా ఆయన విశాఖలో ఉండి యోగాడే నిర్వహణ ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఈ సందర్బంగా బుధవారం మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ సమీక్షా, సమావేశంలో ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, వియంఆర్‌డిఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాజు, నజీర్, ఉషాకిరణ్, సురేష్‌బాబు, జోనల్ కమీషనర్లు రాము, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, ప్రజా నాయకులు రైతులను రక్షించాలి

చిలకలూరిపేట,జూన్18,ప్రభాతవార్త: నల్లబర్లీ పోగాకు రైతుల పరిస్దితి చాలా ఆందోళనకరంగా ఉందని, నాదెండ్ల ప్రాంతంలో పొగాకు ధరలేదని, ఇక పోగాకును అమ్మలేమని, అమ్మినా, ఖర్చుకు రావని, పండిన పొగాకును పొలంలో చిమ్మేస్తున్నారని, పొగాకు పొలంతో చిమ్మితే కనీసం ఎరువుగానైనా పనికివస్తుందికదా అని రైతులు అంటున్నారని నల్లమడ రైతుసంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు అన్నారు. వేసిన పంటలకు గిట్టుబాటు ధర కొనుగోళ్లులేక ఇదే ప్రాంతంలో మరొక ఇద్దరు రైతులు తమ ప్రాణాలను తీసుకున్నారని అన్నారు. వారి చావుకు భాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కంపెనీల చేత కొనిపిస్తామని బలంగా చెప్పిందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ద తీసుకొని కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు. వారు కొనకపోతే ప్రభుత్వమే కొంటుందని వ్యవసాయశాఖ మంత్రి చెప్పారని అన్నారు. బర్లీ పొగాకు రూ12వేలు ఒకరకం, రూ6వేలు ఒకరకం రెండు గ్రేడ్ రేట్లును ప్రకటించి కొనుగోలు చేయబోతున్నారని తెలిపారు. పొగాకు కొనుగోలుకు తేదీలు ఇస్తున్నారు తప్పితే పూర్తిస్థాయిలో కొనుగోలు ఎక్కడా ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పొగాకు కంపెనీల చేత పొగాకు కొనిపిస్తామని ప్రభుత్వం ధైర్యం చెప్పిన ప్రభుత్వం కంపెనీలను ఏమీచేయలేకపోతుందని అన్నారు. ప్రజలను నమ్ముబలికిన ప్రభుత్వం కంపెనీలపై వత్తిడి తెచ్చి రైతులకు న్యాయమైన ధరతో కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనప్పుడు, ప్రభుత్వమే రంగంలోకి దిగాలని అన్నారు. గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ధైర్యం కల్పించాలని అన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని,రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజా నాయకులు అందరూ కలిసి రైతులను రక్షించాలని నల్లమడ రైతుసంఘం నాయకుడు డాక్టర్ రాజమోహన్‌రావు ప్రభుత్వానికి లేఖద్వారా విజ్ఞప్తి చేశారు.

## చిలకలూరిపేట, నరసరావుపేట రహదారిలో వాహనాల తనిఖీ

చిలకలూరిపేట,జూన్18,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలు జిల్లాలో అదికంగా జరుగుతున్న కారణంగా రవాణాశాఖ, పోలీస్‌శాఖ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఆ నిర్ణయం ప్రకారం అప్పటినుంచి ప్రతిరోజు జిల్లాలో రవాణాశాఖ, పోలీస్‌శాఖ సంయుక్తంగా తనిఖీలు చేస్తున్నారు. దీనిలో బాగంగా బుధవారం చిలకలూరిపేట,నరసరావుపేట రోడ్డులో వెళ్లే వాహనాలను స్దానిక మోటారు వాహనాల తనిఖీ అధికారి కెంపీరావు, స్దానిక పోలీస్ అధికారులతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్బంగా ఇన్సూరెన్స్, పొల్యూషన్, పన్ను చెల్లించని, హెల్మెట్ ధరించని ద్విచక్రవాహనదారులపై కేసులు నమోదు చేశారు. షుమారు 45 వాహనాలు తనిఖీ చేసి 13 వాహనాలపై కేసులు నమోదు చేశారు. అపరాధ రుసుంగా రూ 90,820 వసూలు చేశారు. ఈ తనిఖీలలో ఆర్‌టిసి డియం ఎస్ రాంబాబు, పోలీస్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన తోట రాజారమేష్



నాదెండ్ల,జూన్18,ప్రభాతవార్త: గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీకి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త రామసుబ్బయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్ పార్టీ నాయకులతో కలసి బుధవారం వారి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. వైద్యఖర్చుల నిమిత్తం రూ 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ సుభాని, పట్టణ అధ్యక్షులు మునీర్‌హసన్, నాయకులు లీలాకిషోర్, కూరపాటి శివకుమార్, కాకుమాను రమేష్, యం యోబు, సాంబ, గోలి నరసింహారావు, వెంకటేష్, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చేయూత

చిలకలూరిపేట,జూన్18,ప్రభాతవార్త: పండరీపురం రోటరీక్లబ్, జూబ్లీహిల్స్ రోటరీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రూ3లక్షలు విలువచేసే 28 తోపుడు బండ్లను చేయూత కార్యక్రమంలో బాగంగా చిరువ్యాపారులకు బుధవారం రోటరి 3150 జిల్లా ఎలక్ట్ గవర్నర్ డాక్టర్ ఆరవి రాంప్రసాద్ పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా తమను ఆర్థికంగా నిలబడటానికి చేయూత నిచ్చిన రోటరి ఎలక్ట్ గవర్నర్, పండరీపురం రోటరీక్లబ్ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్




బాలకోటిరెడ్డి, రోటరి సెంటినరీ గవర్నర్ జాష్టి రంగారావు, పిడిజి పి రాజశేఖర్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షులు వారణాసి శరత్‌కుమార్, కార్యదర్శి కెవి సుబ్బారావు, ప్రాజెక్ట్ కన్వీనర్ కె సింగారావు, చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, తోటకూర వెంకటనారాయణ, గుడిపల్లి సాంబశివరావు,కొల్లా శివప్రసాద్, పండరీపురం రోటరిక్లబ్ సభ్యులె కెఎస్‌ఆర్‌ఎపి రాజు, లంకా ఆదినారాయణరెడ్డి, ఆలా దాసునాయన, పోపూరి వెంకటరమణ, అలంగార్ మోహన్, బోనం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి రాఘవయ్య, ధూళిపాళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు, వినియోగదారులకు మేలు : కలెక్టర్, ఎమ్మెల్యే

నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయం వలన రైతులతో పాటు వినియోగదారులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రాయితీ పై



వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖధికారి డి మురళి అధ్యక్షత వహించారు. రైతులతో కలెక్టర్ ఆరుణ్‌బాబు, ఎమ్మెల్యే డా.అరవిందబాబులు మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందన్నారు. రైతులకు 9 సూత్రల గురించి వివరించారు. భూమిని పచ్చరని పంటలతో 365రోజులు కప్పి ఉంచాలన్నారు. పంటల వైవిధ్యం ఉండలన్నారు. భూమిలో సూక్ష్మజీవులను కాపాడుకోవాలని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ అవసరమన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకోవాలని పేర్కొన్నారు. సార్వత్రిక సూత్రలు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతులను కలెక్టర్ ఆరుణ్‌బాబు, ఎమ్మెల్యే అరవిందబాబులు కోరారు. కార్యక్రమంలో అధికారులు అమలకుమారితో పాటు వ్యవసాయశాఖధికారులు మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్దాయిలో నీట్ ర్యాంక్ సాధించిన విద్యార్ధికి ఎమ్మెల్యే అభినందన

నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త : జాతీయ స్దాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన హంద్రి రామిరెడ్డి అనే విద్యార్ధికి శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందనలు తెలిపారు.



బుధవారం నీట్ ర్యాంక్ సాధించిన విద్యార్ధి రామిరెడ్డి, తండ్రి ఒద్దుల కృష్ణారెడ్డిలు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును కలిశారు. శాలువాతో సత్కరించి విద్యార్ధికి ఎమ్మెల్యే అరవింద్‌బాబు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో 7267వ ర్యాంక్‌ను సాధించడం గొప్ప విషయమన్నారు. నరసరావుపేటకు మంచి పేరును తీసుకువచ్చారని తెలిపారు. భవిష్యత్తులో మంచి డాక్టర్‌గా ఎదగాలని ఆశీస్సులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందించారు. తండ్రి ఒద్దుల కృష్ణారెడ్డితో పాటు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అరవింద్‌బాబు శుభాకాంక్షలను తెలిపారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం



నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త : రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్దానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఎదుట నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. నాదెండ్ల మండలంలో రామాపురం, తూబాడు గ్రామాలకు చెందిన కౌలు రైతులు ఆదినారాయణ, గోపాలరావు, ఈపూరు మండలానికి చెందిన బండి కొండయ్యలు ఆత్మహత్యలకు పాల్పడటం ఖచ్చితంగా ప్రభుత్వ వైఖరి వలనేనన్నారు. అమెరికా వంటి దేశాలలో రైతులకు 80 శాతం పైగా రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ధరలు భారీగా పెరిగినా గిట్టుబాటు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో 50 శాతం రాయితీ ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని కోరిన వారిలో నాయకులు షేక్.శిలార్‌మసూద్, డి.శివకుమారి, నాగేశ్వరరావు, కోండ్రు ఆంజనేయులు, ఖాశిం, సుభాష్‌చంద్రబోస్, పెద్దిరాజు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

నరసరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త : మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ళ పర్యటనకు వచ్చిన సందర్భంలో గుండెపోటుతో మృతిచెందిన పాపిసాని జయవర్ధన్‌రెడ్డి (27) కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పరామర్శించారు.



ఆయన వెంట మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి ఉన్నారు. పట్టణంలోని 17వ వార్డుకు చెందిన భాస్కరరెడ్డి కుమారుడు జయవర్ధన్‌రెడ్డి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వీర అభిమాని అన్నారు. దురదృష్టవశాత్తు ఆయన ర్యాలీలో పాల్గొని అకస్మాత్తుగా సొమ్మసిల్లిపడిపోయారని, ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ఫలితం లేకుండాపోయిందన్నారు. జయవర్ధన్‌రెడ్డి వంటి మంచి కార్యకర్తను పార్టీ కోల్పోవడం బాధాకరమన్నారు. జయవర్ధన్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర

నరసరావుపేట టౌన్, జూన్ 18 ప్రభాతవార్త : విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పల్నాడురోడ్డులో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్‌శాఖకు చెందిన పలువురు ఉద్యోగులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ డాక్టర్ పి.విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్.రాంబొట్లు, అధికారులు యోగాసనాలు వేశారు. యోగా వలన కలిగే



ప్రయోజనాలను కార్యక్రమంలో యోగాచార్యులు వివరించారు. ప్రతి మనిషి తన జీవితంలో రోజు కనీసం 30 నిమిషాల పాటు యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో యోగా ముఖ్య భాగమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ దోహదపడుతుందని తెలియజేశారు.

## వేపకంపల్లి ఎంపీటీసీ స్ధానానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని ఎంపీటీసీ స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నిక జరిగే తేదీ ఖరారు కావాల్సి ఉంది. వేపకంపల్లి ఎంపీటీసీ కోక అక్కమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడింది. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా కూడా వ్యవహరించిన అక్కమ్మ మరణంతో ఖాళీ ఏర్పడిన మండల ఉపాధ్యక్ష పదవికి ఈ మధ్యనే ఉప ఎన్నక నిర్వహించారు. ఈ ఉప ఎన్నికల్లో తెలుగుదేశానికి సపోర్ట్ చేసిన గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య విజయం సాధించిన విషయం తెలిసిందే.

## ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘాల నాయకులు నిరసన ప్రదర్శన

చిలకలూరిపేటటౌన్,జూన్18,ప్రభాతవార్త: రైతు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం నాదెండ్ల మండలంలో ఆత్మహత్యచేసుకున్న రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏన్నో కష్టనష్టాలను ఓర్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పత్తి,మిర్చి,పోగాకు,మామిడి, బొప్పాయి



ఇలా ప్రతి పంటకు కూడా సరైన ధరలు లేక రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. గత ఏడాది నల్లబర్లి పొగాకు పంటకు ధర ఉందని, ఈ ఏడాది వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగుచేస్తే కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్దితి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు తెలిపారు. కంపెనీల నుంచి పొగాకు నిల్వలు కొనుగోలు చేయిస్తామని చెప్పినా కంపెనీలు ముందుకు రాలేదని అన్నారు. ఈ పరిస్దితులలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. వాటిని అడ్డుకోవాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్, వివిధ పార్టీల నాయకులు షేక్ గౌస్, బి శీనునాయక్, అడపా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం లాభసాటిగా చేసుకోనే విధానంపై అవగాహన

యడ్లపాడు, జూన్ 18, ప్రభాతవార్త : తక్కువ పెట్టుబడితో ఎక్కువ అదాయం ఎలా పొందాలో, వ్యవసాయం లాభసాటిగా చేసుకొనుటకు రైతులకు సూచనలు సలహాలను జిల్లా వనరుల కేంద్రం అధికారి అయిన ఎస్ కోటయ్య వివరించారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలో పొలం బడి కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు



సలహాలను అందజేసారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ సేంద్రియ వ్యవసాయంలో జీవామృతం తయారీ మరియు అగ్ని హస్తం తయారీ వాటి యొక్క వాడకం, ఖరీఫ్‌లో విత్తన శుద్ధి పొలంలో పాటించవలసిన మెలకువలు వివరించారు. కార్యక్రమంలో ఎఇవో జీవన్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

పెదకూరపాడు, జూన్ 18 ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధాలింగమూర్తి సమీక్షా సమావేశం నిర్వహించారు. హార్టికల్చర్ ఎన్ని ఎకరాలను మండలంలో గుర్తించడం జరిగిందని ఆయన అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా



ఉపాధిహామీ పనులకు సంబంధించి అమలవుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. లేబర్ రిపోర్ట్ వివరాలను సిబ్బంది నుండి తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏపిడి, ఏపీవో కోటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదంలో మృతులకు నివాళి

అమరావతి, జూన్ 18 ప్రభాతవార్త : అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో చనిపోయిన 300 మందికి బుధవారం అమరావతిలో క్రికెట్ క్రీడాకారులు నివాళులర్పించారు. నిర్వాహకులు పి.వంశీ, విన్నకోట గోపి, బలుసుపాటి వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా అమరావతి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో హనుమాన్ సి.సి.విజయం సాధించింది. సెకండ్ రన్నరప్‌గా బాబు సి.సి.నిలిచింది. నిర్ణీత 12 ఓవర్లలో హనుమాన్ సి.సి.81 పరుగులు చేయగా, జవాబుగా 67 పరుగులు మాత్రమే బాబు సి.సి. చేసింది. టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా పులి నాగు నిలిచారు.

## యోగాంధ్ర 2025ను విజయవంతం చేయాలి: జీ.వీ పిలుపు

వినుకొండ,జూన్18,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు విశాఖపట్నం భీమిలి నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపి భరత్,



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 21న ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో జరగనున్న యోగాంధ్ర వేడుకలకు ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని దీన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో జీడీసీసీబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జనం దృష్టి మరల్చేందుకే జగన్ పరామర్శ నాటకాలు

### గురజాల ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూన్ 18 ప్రభాతవార్తః చేసిన పాపాల నుంచి జనం దృష్టి మరల్చేందుకు జగన్ పరామర్శ నాటకాలు అడుతున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల దోపిడి, దురాగతాలపై రోజుకో కుంభకోణం వెలుగుచూస్తోందన్నారు. మద్యం కుంభకోణంలో ఇప్పటికే వైకాపా నేతలో జైళ్లు నిండే పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. జగన్ తన సొంత చెల్లి షర్మిల ఫోన్ ట్యాప్ చేయించాడని షర్మిలానే కన్నీరు పెట్టుకున్నారన్నారు. చేసిన దారుణాలకు కులం, మతం రంగు పులిమి తప్పించుకోవాలని జగన్ కుట్రలు పనుతున్నారన్నారు. ఇలాంటి ఉన్మాది ఒక రాజకీయ పార్టీ



అధ్యక్షునిగా ఉండడం రాష్ట్ర దురదృష్టమని మండిపడ్డారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో హత్యలు, అరాచకాలే రాజ్యమేలాయన్నారు. ఇప్పుడు మరలా పరామర్శలో చంపుతాం, నరుకుతామంటూ ప్లకార్డులు, ప్లెక్సీలతో రాష్ట్ర ఏం చెబుతారంటూ ప్రశ్నించారు. పోలీసులు చెప్పినా వినకుండా జగన్ భద్రతా చర్యలను పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. ఉన్మాదంలో విచక్షణ మరిచి ఇద్దరి ప్రాణాలు బలిగొన్నందుకు జగన్‌పై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దుర్మార్గులు, హంతకులను రాజకీయాల నుంచి శాశ్వతంగా వెలివేయాలని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు.

## జగన్ శవరాజకీయాలు మానుకోవాలి: గోళ్ల సురేష్‌యాదవ్

కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త: వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అదినేత జగన్ పల్నాడు పర్యటన ప్రజల దృష్టి మరల్చేలా ప్రయత్నం అని అన్నారు. గత ఎన్నికల సమయంలో జగన్ దొంగ సర్వేలను నమ్మి బెట్టింగులు పెట్టి అప్పుల పాలై, అప్పులు తీర్చలేక కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాకముందే ఆత్మహత్య చేసుకుంటే ఆ సంఘటన ఇప్పుడు స్వార్ధ రాజకీయాల కోసం వాడుకోవడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వైసీపీ పార్టీ పుట్టుక తండ్రి శవంతో అయితే



అధికారంలోకి రావడం కోసం బాబాయి శాన్ని వాడుకున్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజా స్పందనను దృష్టి మరల్చే ప్రయత్నంలో భాగంగా జగన్ ఇలాంటి రాజకీయ దిగజారుడు కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## 23న సీపీఐ కారంపూడి మండల సహాసభ

కారంపూడి, జూన్ 18 ప్రభాతవార్త: పేద, బడుగు బలహీన వర్గాల కోసం సన్నకారు, చిన్నకారు రైతుల కోసం, కార్మికుల కోసం పోరాటం చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ కారంపూడి మండల మహాసభను ఈ నెల 23న నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా తెలిపారు. ఈ మహాసభలకు పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి కామ్రేడ్



మారుతీ వరప్రసాద్, సహాయ కార్యదర్శులు కాసారాంబాబు షేక్ హుస్సేన్, మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని కారంపూడి మండల సీపీఐ పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల సహాయ కార్యదర్శి మేకపోతుల చిన్న కోటిరెడ్డి, కారంపూడి పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, సహాయ కార్యదర్శి జింకల కోటేశ్వరరావు, ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు, షేక్ సుభాని, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

19-6Pg5.qxd:19-6Pg5.qxd 01/01/01 6:34 AM Page 1



# ఎవరి మధ్యవర్తిత్వం అక్కర్లేదు..



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు స్పష్టంచేసిన ప్రధాని మోడీ

### జి-7 సదస్సు నేపథ్యంలో ఫోన్‌లో మాట్లాడుకున్న ఇరువురు నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 18:** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్య వర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలుకొట్టింది. ఈ విషయాన్ని యుఎస్ అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడిం చారు. జి-7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌నకు జమ్మూ కాశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోడీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకువచ్చిందని ట్రంప్‌నకు ప్రధాని మోడీ గుర్తు చేశారు. మంగళవారం రాత్రి ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు.

ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోడీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. ఆ క్రమంలో జమ్మూకాశ్మీర్ విషయంలో మూడో పక్షం, మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌నకు మోడీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్‌మధ్య పలు దఫా లుగా చర్చలుజరిపి.. ఇరుదేశాలమధ్య యుద్ధాన్ని తానే నిలువరించానంటూ ట్రంప్ చేస్తున్న ప్రకట నలకు ప్రధాని మోడీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోడీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనంచేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణిం చారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలకనిర్ణయాలు తీసు కుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్‌పేరిట భారత్‌సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. తర్వాత పాక్‌సైతం భారత్ భూభాగంలోకి క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.



# స్కూళ్లలో హిందీ తప్పనిసరి కాదు

## మహారాష్ట్ర సర్కారు వెనకడుగు

**ముంబై, జూన్ 18:** ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాలనే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది.

జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికి కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె స్పష్టం చేసింది.

ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్‌ఠాక్రేతోపాటు ఉద్ధవ్‌ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

# డ్రగ్స్ విక్రయిస్తున్న 8 మంది అరెస్టు

**హైదరాబాద్ జూన్ 18 ప్రభాతవార్త:** బెంగుళూరు నుంచి తక్కువ ధరలకు డ్రగ్స్ తీసుక రావడం ఎక్కువ ధరలకు ఎండిఎంఎ డ్రగ్స్‌ను అమ్మకాలు జరుపుతున్న ముఠా సభ్యులతోపాటు కొనుగోలు దారులను ఎస్‌టిఎఫ్‌బి టీమ్ సిబ్బంది పట్టుకున్నారు. వరాల దీక్షిత్, కొండబొయిన వరణ్ తేజ్ ఇద్దరు కలిసి బెంగుళూరు నుంచి తక్కువ ధరలకు ఎండిఎంఐ డ్రగ్స్‌ను తీసుకు వచ్చి, ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపు తుండగా ఎస్‌టిఎఫ్‌బి టీం సిఐ భిక్షా రెడ్డి, ఎస్ఐ బాలరాజు, సంధ్య సిబ్బంది కలిసి 6.34 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను పట్టుకు న్నారు. డ్రగ్స్‌ను కొనుగోలు చేయడానికి వచ్చిన భాషాపాగ ప్రవీణ్‌రాజ్, ఎండి అస్లామ్ హుస్సెన్, సంగ ప్రేమ్ సాయిలు కొనుగోలు సమయంలో పట్టుకున్నారు. వీరి వద్ద ఉన్న రెండు బైక్‌లను, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న డ్రగ్స్‌ను, నిందితు లను అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్ప గించారు.

**1.248 కేజీల గంజాయి పట్టివేత**

ధూల్‌పేట్ బలరామ్ గల్లీలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరనకు ఎస్‌టి ఎఫ్‌ఎ టీమ్ సిబ్బంది 1.248 కేజీల గంజా యిని పట్టుకున్నారు. ధూల్‌పేట్‌కు చెందిన నలుగురుపై కేసు నమోదు చేసినట్లు టీమ్ నంద్యాల అంజి రెడ్డి తెలిపారు. దుర్గేష్ సింగ్, గూలాబ్‌సింగ్, కాళీబాయిలను అరెస్టు చేశారు. రాజుసింగ్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# ట్రంప్‌తో ఏం మాట్లాడారో మోడీ అఖిలపక్షానికి చెప్పాలి

## కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్



**న్యూఢిల్లీ, జూన్ 18:** అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఏం మాట్లాడారో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మూడు దేశాల పర్యటలన ముగించుకుని తిరిగి రాగానే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్ సైనికాధిపతి అసిమ్ మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యం ఇవ్వడం భారత్ దౌత్య వ్యూహానికి పెద్ద దెబ్బ. పహల్గాం దాడికి ముందు రెచ్చగొట్టేలా ప్రకటనలు చేసిన మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యంపై భారత్ అసంతృ ప్తిని టెలిఫోన్ సంభాషణలో మోడీ చెప్పి ఉండా ల్సింది. కార్గిల్ యుద్ధం తర్వాత రివ్యూ కమిటీ ఏర్పాటు చేసినట్లే పహల్గాంపై కూడా రివ్యూ కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పట్లో కార్గిల్ యుద్ధం ముగిశాక ఏర్పాటు చేసిన రివ్యూ కమిటీకి ప్రస్తుత విదేశాంగ మంత్రి జైశంకర్ తండ్రి కె.సుబ్రమణ్యమ్ నేతృత్వం వహించారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చినట్లు అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వ్యాఖ్యలను పార్లమెంట్‌లో ఖండించాలి' అని రమేశ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

'ట్రంప్‌తో పాక్ సైన్యాధిపతి మునీర్ భోజనం చేయడం, అమెరికా పాకిస్థాన్‌ను భాగస్వామిగా పేర్కొనడం భారత్‌కు ఎదురుదెబ్బ. అలాగే కాల్పుల విరమణ కోసం ట్రంప్ మధ్యవర్తిత్వం వహించడంపై మే 10 నుంచి ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడలేదు. ట్రంప్ 14సార్లు చేసిన కామెంట్స్‌పై ప్రధాని మోడీకి మౌనం వీడటానికి 37 రోజులు పట్టింది. ప్రధాని మోడీ తిరిగి వచ్చిన వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రంప్‌తో 35 నిమిషాలు మాట్లాడిన విష యాలు అన్ని వివరించాలి. అలాగే ట్రంప్‌తో మోడీ చర్చించిన అన్ని విషయాలను చెప్పడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించా లని మేం డిమాండ్ చేస్తున్నాం' అని జైరామ్ రమేశ్ అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్, పాక్ మధ్య ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ట్రంప్‌నకు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మధ్యవర్తిత్వాన్ని అనుమతించలే దని, ఇక ముందు కూడా అలా జరగదని చెప్పారు. మరోవైపు ట్రంప్‌ను భారత్‌కు రావాలని మోడీ ఆహ్వానించారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.



# అమర్‌నాథ్ యాత్రకు లైన్‌క్లియర్..

## యాత్రికుల భద్రతకు 'ఆపరేషన్ శివ'

### జూలై 1 నుంచి ఆగస్టు 10 వరకు 'నో ఫ్లయింగ్ జోన్'

### 50 వేల మంది బలగాలతో భారీ భద్రత

**శ్రీనగర్, జూన్ 18:** పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు హాజరయ్యే యాత్రికుల భద్రత దృష్ట్యా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమర్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్లే అన్ని మార్గాలను జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటిస్తూ కేంద్ర పాలిత ప్రాంత హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ కాలంలో డ్రోన్లు, బెలూన్లు, ఇతర విమానయాన సాధనాల వినియోగంపై పూర్తి నిషేధం విధిం చింది. ఈ యేడాది అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 8న ముగియనుంది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన ఈ యాత్ర నేపథ్యంలో ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి తీవ్రవాద ముప్పు పొంచి ఉందన్న హెచ్చ రికలు అందాయి. ముఖ్యంగా ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ మైదానంలో జరిగిన ఉగ్రదాడి, మే నెలలో భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన నాలుగు రోజుల సాయుధ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భద్రతా వర్గాలు వెల్లడిం చాయి. యాత్రికుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు భద్రతా దళాలు 'ఆపరేషన్ శివ'ను ప్రారంభించాయి. పహల్గాం, బర్తాల్ మార్గాల్లో యాత్రికులకు రక్షణ కల్పించడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా సుమారు 50,000మంది పారామిలిటరీ సిబ్బంది, జమ్మూ కాశ్మీర్ పోలీసులతో కలిసి యాత్ర మార్గాల్లో ప్రతిరోజూ రోడ్ ఓపెనింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తారు. మార్గమధ్యంలో పేలుడు పదా ర్థాలు, ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు (ఐఇడిలు) ఏమైనా ఉంటే గుర్తించి నిర్వీర్యం చేస్తారు.

ఈ యేడాది తొలిసారిగా యాత్రికుల కాన్వాయ్ కదలికల సమయంలో రక్షణగా జామర్లను కూడా మోహరించనున్నారు. ఇప్పటికే భద్రతా దళాలు నిర్దేశిత యాత్రా మార్గాలను తమ అధీనంలోకి తీసుకున్నాయి. కేంద్రపాలిత ప్రాంతం అంతటా అదనపు బలగాలను కూడా మోహరించారు. బహుళ అంచెల భద్రతా వ్యూహం, జామర్లు, మానవరహిత విమానాలపై ఆంక్షలు వంటి సాంకేతిక చర్యలతో ప్రతి యేటా హిమాలయ పుణ్యక్షేత్రానికి తరలివచ్చే వేలాది మంది యాత్రికుల భద్రత మరింత పటిష్టమవు తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# అహ్మదాబాద్ మృతదేహాలు 163 గుర్తింపు

**అహ్మదాబాద్, జూన్ 18:** ఎయిరిండియా బోయింగ్ విమానానికి అహ్మదాబాద్‌లో ప్రమాదం వాటిల్లిన అయిదురోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్త యింది. దీనికోసం డిఎన్ఎ పరీక్షలపై ఆధార పడిన విషయం తెలిసిందే. 124 భౌతిక కాయాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నెల 12న బిజె వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెల రేగడంతో అందులోని విద్యార్థులు భయాందో ళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకు నేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్లసాయంతో కిందకి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా మరోవైపు నుంచి వీరు కిందకి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయ సాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది. సభర్వాల్ సేవల్ని గుర్తుచేసుకున్న సహచరులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమీత్ సభర్వాల్‌కు ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తు చేసుకున్నారు.

మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రి యలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచా రణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్ - 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

# సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్న రమేష్ విశ్వాస్!

**అహ్మదాబాద్, జూన్18:** అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం ఘటనలో మృత్యుంజ యుడిగా నిలిచిన ఏకైక వ్యక్తి రమేశ్ విశ్వాస్ కుమార్ స్వల్పగాయాలతో ఆసుపత్రిలో చేరిన అతడు డిశ్చార్జ్ అయ్యాడు. ఆ వెంటనే అతడు తన సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. ఈ దృశ్యం నెట్టింట ఎమోషనల్‌గా మారింది. ఇదే విమానంలో అతడితో పాటు ప్రయాణించిన అతడి సోదరుడు అజయ్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విశ్వాస్ కుమార్ మంగళ వారంరాత్రి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాడు.



డిఎన్ఎ పరీక్షలు పూర్తయిన తరువాత అతడి సోదరుడి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అధికారులు అందించారు. యుకె నుంచి ఇప్ప టికే అతడి బంధువులు ఇక్కడికి చేరుకున్నారు. డయ్యూకు చెందిన విశ్వాస్, అజయ్ తమ కుటుంబసభ్యులతో గడిపిన అనంతరం లండన్‌కు వెళుతుండగా ఈ విమాన ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం డయ్యూలో అజయ్ అంత్యక్రియలు నిర్వహించారు. అతడు సోదరుడి పాడె మోస్తున్న వీడియోలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ రమేష్ విశ్వాస్‌ను ఆసుపత్రిలో ప్రధాని మోడీ పరామర్శించిన విషయం తెలిసిందే.

# ఆ నాలుగు సబ్ వేరియంట్లవల్లే కరోనా వ్యాప్తి

**పుణే, జూన్ 18:** దేశవ్యాప్తంగా ఇటీవల మళ్లీ కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న విషయం తెలిసిందే. తాజా పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలే కారణమని పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) వెల్లడించింది. జీనోమ్ సీక్వెన్సింగ్‌లో ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు పేర్కొంది. వ్యాక్సిన్ సామర్థ్యాలను అంచనా వేయడంలో తాజా ఫలితాలు దోహదం చేస్తాయని తెలిపింది. 'దేశవ్యాప్తంగా నమోదవుతున్న కేసుల నమూనా లకు జన్యుపదార్థ విశ్లేషణ నిర్వహించగా ఒమిక్రాన్‌కు సంబంధించి నాలుగు ఉప రకాలు వెలుగు చూశాయి. ఎల్ఎఫ్ 7, ఎక్స్ఎఫ్‌జి, జెఎన్ 1.16, ఎన్‌బి 1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. తొలుత జెఎన్ 1.16 కారణంగా కేసులు పెరిగినప్పటికీ.. మే నుంచి ఎక్స్ఎఫ్‌జి వేరియంట్ ప్రభావం ఎక్కువగా ఉంది. ఎల్ఎఫ్ 7, ఎల్‌పి 81.2లు కలిసి ఎక్స్ఎఫ్‌జిగా రూపాంతరం చెందాయి' అని ఎన్ఐవి పుణే డైరెక్టర్ డాక్టర్ నవీన్‌కుమార్ వెల్లడించారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు వేరుచేస్తూ జీనోమ్ సీక్వెన్సింగ్ చేపడుతున్నామని చెప్పారు. ఏప్రిల్ రెండోవారం నుంచి దేశంలో కరోనా వైరస్ కేసులు వెలుగు చూడడం మొదలైంది. కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,486 కొవిడ్ -19 క్రియాశీల కేసులు ఉన్నాయి. జనవరి 1 నుంచి ఇప్పటివరకు 113మంది ప్రాణాలుకోల్పోయారు.

# బీహార్‌లో పిడుగుల బీభత్సం

## 14 మంది మృతి

**పాట్నా, జూన్ 18:** బీహార్‌లో వరుసగా పిడుగులు పడటం అక్కడి ప్రజలను ఆందోళనకు గురిచే స్తోంది. ఈదురుగాలులు, ఉరుములు మెరుపు లతో కూడిన పిడుగులు భయపెడుతున్నాయి. గత 24గంటల్లో 6 జిల్లాల్లో 14 మంది పిడు గుల కారణంగా మరణించినట్లు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షల పరిహారం ప్రకటించారు. బక్సర్‌లో నలుగురు, వెస్ట్ చంపారన్‌లో ముగ్గురు, కటహర్‌లో ఇద్దరు, కైమూర్‌లో ఒకరు, లక్కీసరాయ్‌లో ఇద్దరు, సీతామర్హిలో ఒకరు పిడుగులు కారణంగా మరణించారు. మృతుల కుటుంబాలకు సిఎం సానుభూత తెలిపారు.

# భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా!



**న్యూఢిల్లీ, జూన్18:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. జూన్ 19న రోదసి యాత్ర ఉంటుందని తొలుత ఇస్రో తెలిపినప్పటికీ అది 22కు వాయిదా పడింది. ఇప్పటికే సాంకేతిక కారణా లతో యాక్సియం-4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కోసం ఉపయోగిస్తున్న ఫాల్కన్ - 9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్లు అధికారులు గుర్తించడంతో ఈ నెల 11న జరగాల్సిన ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ సమస్య పరిష్కారమైనట్లు తెలిపిన ఇస్రో 19న రోదసి యాత్ర ఉంటుందని వెల్లడించింది. అయితే తాజాగా మరోసారి వాయిదా పడినట్లు ఇస్రో తెలిపింది. ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం స్పేస్‌తో సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్ ఎక్స్‌తో యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది. ఇటీవల చేపట్టిన మరమ్మతులు, వాతావరణ పరిస్థితులు, సిబ్బంది ఆరోగ్యపరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జూన్22ను తదుపరి ప్రయోగ తేదీగా యాక్సియం స్పేస్ వెల్లడించింది అని ఇస్రో తెలిపింది. యాక్సియం - 4 కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసియాత్ర చేపట్టనున్నారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ యాక్సియం స్పేస్ ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ, ఐరోపా అంతరిక్ష సంస్థలు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ కాప్సూల్‌ను ఫాల్కన్ -9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సి ఉంది.

అయితే వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతోంది. ఇక, భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోడీ, పాఠశాల విద్యార్థులు ఇతరులతో ముచ్చటిస్తారు.




# పాకిస్థాన్‌లో బాంబు పేలుడు

## పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్

**ఇస్లామాబాద్, జూన్ 18:** పాకిస్థాన్‌లో రైల్వే ట్రాక్‌పై బాంబు పేలుడు సంభవించింది. దీంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. స్థానిక మీడియా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బుధవారం సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. దీని కారణంగా మూడు అడుగుల గుంత పడిందని పోలీసులు తెలిపారు. రైలు మార్గంలో ఐఇడి బాంబు అమర్చడం వల్ల పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు నేపథ్యంలో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

కాగా.. ఇదే రైలు మార్చిలో హైజాక్‌కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేశారు. అందులోని వందలాది మందిని బందీలుగా తీసుకొన్నారు. ఈ క్రమంలో వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారిని కూడా హతమా ర్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారు.

# జమ్మూకాశ్మీర్‌లో తిరిగి ప్రారంభమైన పర్యాటకం!

**శ్రీనగర్, జూన్18:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకాశ్మీర్‌లో మూతబడిన పలు పర్యాటక ప్రదేశాలు, ఉద్యానవనాల్లో తిరిగి కోలాహలం నెలకొంది. పర్యాటకులు, స్థానికులు వీటిని సందర్శించి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 16 పార్కులను తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఉద్యాన వనాలను సంరక్షించేందుకు, భద్రతను పెంపొందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో పహల్గాంలోని బేతాబ్ లోయ సహా ఎనిమిది పార్కులు, రెండో విడతగా



జమ్మూలోని ఎనిమిది ఉద్యానవనాలను తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు.

## కుప్పం ఘటన మీ దుర్మార్గపు పాలన ఫలితమే - మాజీ సిఎం జగన్

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అరాచకశక్తులకు అండగా నిలుస్తున్నారని మాజీ సీఎం జగన్ ఆరోపించారు.రాష్ట్రంలో స్త్రీలపై దాడులు అరాచకాలు పెరిగాయన్నారు.వీటిని ముఖ్యమంత్రి,హోంమంత్రి,విద్యామంత్రి పక్కదోవ పట్టిస్తున్నారన్నారు.ఇది నేరస్తులకు అవకాశంగా మారి అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. చివరికి సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి,హింసించిన ఘటన మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే' అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ సిఎం జగన్ మంగళవారం'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. నారాయణపురం గ్రామంలో తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతడి భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి హింసించాడు. మీ హయాంలో జరిగిన అనేక దారుణమైన ఘటనల్లో ఇదొకటి అని జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచకాలను అణచివేసి, ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు

## రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాలు.. పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు యోగాంధ్రలో పాల్గొన్నారు. యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పర్యాటక ప్రదేశాల్లో కలెక్టర్లు, అధికారులు కార్యక్రమాలు నిర్వహించారు. రేవుపోలవరం తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. గండికోట ముఖద్వారం వద్ద ఐదు వేల మందితో యోగాసనాలు ప్రదర్శించారు. ఇక చిన్నచిన్న గ్రామాల్లో సైతం యోగాంధ్రను నిర్వహిస్తున్నారు.

## డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం..

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఈ నెల 19నుంచి ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25వ తేదీ (25 జూన్ 2025 )పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీల వివరాలు .6 వ తరగతి 3,095 7 వ తరగతి 1255 8 వ తరగతి 88 9 వ తరగతి 875 ఇలా ఉన్నాయి.

### జనగణనతో పాటు కులగణన షెడ్యూల్ గెజిట్ ప్రచురణపై కేసన హర్షం

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్ర కులగణన జరిపేలా షెడ్యూల్ ప్రకటించి ఈనెల 16 న కేంద్ర ప్రభుత్వం ప్రచురించినందుకు ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం

### చిన్నారులచే ఓనమాలు దిద్దించిన నాయకులు



చిన్నారుల చేత అక్షరాలు దిద్దిస్తున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన దేవాలయాల్లో ప్రభుత్వ బడులు ప్రారంభించినపుడు విద్యార్థులకు అక్షరాలను దిద్దించే కార్యక్రమాలను నిర్వహించుటకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన ఆలయంలో క్షేత్రపాలకుడుగా భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా చిన్నారులకు ఓ,న,మా, లు దిద్దించటం ఆనవాయితిగా వస్తుంది. ఈ నేపేధ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద కలశ స్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ ఎస్ఎంకె స్వామినాధన్ గురుకుల్ శాస్త్రోక్తంగా కలశానికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షించారు. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బడులకు సం బంధించిన వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులను సమీకరించే కార్యక్రమాలను ఎఇఒ బాలయ్య పర్యవేక్షణలో విద్యాశాఖాధికారులు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంకు ముఖ్యఅతిధిగా హాజరైన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చిన్నారుల చేత ' ఓ, న, మ: శి వా య:'లను దిద్దించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికిచెందిన వెంకటముని పెట్రోల్ బంకుకు చెందిన నిర్వాహకులు విద్యాసామగ్రిని అందించారు.

కాగా ఆలయం తరఫున అక్షింతలు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. తరువాత హాజరైన చిన్నారులు,తల్లిదండ్రులకు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎంఎల్ఏతో పాటు బత్తిరెడ్డి,కన్నలి ప్రతాప్‌రెడ్డి, పేరం నాగరాజునాయుడు పాల్గొన్నారు.

## ఎపి మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు

### - కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ

**సచివాలయం,జూన్ 18,ప్రభాతవార్త :** ఏపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మకసంస్కరణలనుఅమలుచేస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు.,ఈ సందర్భంగా రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యాప్రమాణాలు మెరుగుదలకు చేపడుతున్న సంస్కరణలను కేంద్రమంత్రికి వివరించారు.ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఏకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాం,రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9600మోడల్ ప్రైమరీ స్కూళ్ళను ఏర్పాటుచేసి,వన్‌క్లాస్-వన్ టీచర్ విధానాన్ని అమలు చేస్తున్నాం.అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175లీప్‌స్కూళ్ళను అభివృద్ధి చేస్తున్నాం.700యూపి స్కూళ్ళను హైస్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేశాం.అకడమిక్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తునా న్నం,ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చిసీనియార్టి ప్రాతిపదికను ఉపాధ్యాయులకు పదోన్నతులు,బదిలీలను విజయవంతంగా పూర్తిచేశాం. రాష్ట్రంలో కొత్తగా 80పిఎంశ్రీ స్కూళ్ళు, పిఎం జన్ మన్ పథకం కింద 79హాస్టళ్ళు మంజూరు చేశారు.స్టెమ్ ల్యాబ్ స్,కంప్యూటర్ ల్యాబ్స్‌కోసం రూ.186కోట్లు అందించి విద్యారంగ అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు.మనబడి-మన భవిష్యత్తు కార్యక్రమం దా ్వరా పిఎంశ్రీ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం.కేంద్ర ప్రభుత్వసహకారంతో 125ఆటిజం స్కూళ్ళ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం.విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములుగా చేసేందుకు జూలై 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్-టీచర్ స్ మీట్‌ను నిర ్వహిస్తున్నాం.విద్యారంగ అభివృద్ధికి సలహాల కోసం ప్రతివారం టీచర్స్ యూనియన్లు,ఉత్తమ ఉపాధ్యాయులతో సమావేశమవుతున్నాం,జూలై 5న జరిగే మెగా పిటిఎం కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర విద్యాశాఖమంత్రి ని లోకేష్ ఆహ్వానించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతున్నాం,నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్,చైల్డ్ ట్రాకింగ్‌కోసం 85శాతం అపార్ ఐడి నమోదును ఇప్పటికే పూర్తిచేశామన్నారు.

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయునిపై టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయుల దాడి

### చిగిచెర్ల అరవింద్ రెడ్డికి తీవ్ర గాయాలు - బెంగళూరు ఆసుపత్రికి తరలింపు

**అనంతపురం, జూన్ 18, (ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మాజీ శాసనసభ్యుడు గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి అనుచరుడు పై బుధవారం టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయులు దాడి చేశారు వరదాపురం సూరి అనుచరుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి పై ఎన్ఎస్ గేటు వద్ద ఉన్న ఒక డాబా వద్ద దాడి చేసి చేయటం తో అరవింద్ రెడ్డిని మొదట అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించి తదుపరి వైద్య పరీక్షల కోసం బెంగళూరుకు ఈ దాడి పై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయుడు అరవింద్ రెడ్డి ఏం చెబుతున్నాడంటే ... తనపై దాడి చేసి చంపాలని పరిటాల శ్రీరామ్ వర్గీయులు ప్రయత్నం చేశారన్నారు. గత రెండు నెలలుగా పరిటాల శ్రీరామ్ ముఖ్య అనుచరుడు వెంకటేష్ యాదవ్ అలియాస్ వెంకీ యాదవ్ తనతో సన్నిహితం గా వుంటూ పెనుకొండ లో ఎదో పని వుంది అంటు నమ్మబలికి పెనుకొండ కి వెళ్దాం అని పిలిచాడు అన్నాడు.నా కారు లో పోదాం అన్నా వినకుండా వెంకీ కార్లో నే నన్ను తీసుకెళ్లి చెన్నేకొత్తపల్లి దగ్గర హైవే లో ఒక డాబా వద్ద టీ త్రాగడానికి పథకం ప్రకారం ఆపారు అన్నారు. డాబా దగ్గర వున్న వి. శ్రీ గేట్, దామాజి పల్లి గ్రామాలకు చెందిన పరిటాల శ్రీరామ్ అనుచరులు కాశీమ్,దుబ్బ నాగరాజు, పులి తో పాటు సుమారు కొంతమంది వ్యక్తులు వచ్చి మా నాయకుడు పరిటాల శ్రీరామ్ ని ప్రెస్ మీట్లలో మాట్లాడే వాడివా అంటు మేము వీడియో తీస్తాం మా అన్నకు క్షమాపణ చెప్పు అంటు నాపై కొట్టారని వరదాపురం సూరి వర్గీయుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి చెప్పాడు. నేను ఎందుకు క్షమాపణ చెప్పాలి

అంటూ మాట్లాడు తుండగా టిడిపి నేత పరిటాల శ్రీరామ్ నిన్ను చంపమన్నాడు అంటూ రాడ్లతో నా రెండు కాళ్ళు, చేతులు మీద విపరీతంగా కొట్టి చంపుతుండగా అక్కడే వున్న కొంతమంది ప్రజలు గెట్టిగా అరుపులు వేయగా కొట్టడానికి వచ్చిన వారు పారిపోయారు అని అరవింద్ రెడ్డి వివరించారు. ఇదిలా ఉండగా సికేపల్లి డాబా వద్ద తీవ్ర గాయాలతో ఉన్న చిగిచెర్ల అరవింద్ రెడ్డిని మొదట సికేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఆ తర్వాత అనంతపురంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు.

## జూలై 15న గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 18,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలక మండలికి సంబంధించిన ఎన్నికలు జూలై 15న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలకమండలిలకు జూలై 1 నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉన్న పాకాల రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 1న, రేణిగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 4న,నందలూరు రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 7న,కడప రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు 11న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం తాజాగా జూలై 15న గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది.

### మహిళపై దాడి అమానుషం

**: మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా లోని కుప్పం మండలంలో నారాయణపురంలో భర్త అప్పు తీర్చలేదని భార్యను చెట్టుకు కట్టేసి దాడి చేయడం బాధాకరమని మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో ఇలాంటి పాశవిక ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఆమె భాధితురాలిని ఫోన్‌లో పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు.భాధితురాలికి అండగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

### పునరావృతం కాకుండా చూడాలి : షర్మిల

అప్పు తీర్చలేదని కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యసమాజం తలదించుకునే దుశ్చర్య అంటూ ఖండించారు. కన్న కొడుకు ముందే తల్లిని ఇలా అవమానించడం ఘోరమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## తురువోలులో దారుణం అన్నను తుపాకీతో కాల్చిచంపిన తమ్ముడు

### పండుగ సందర్భంగా ఇద్దరి మధ్య ఘర్షణ

**అనకాపల్లి, జూన్ 18 ప్రభాత వార్త :** చీడికాడ మండలంలో తురువోలు గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. అన్నదమ్ముల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకోగా క్షణికావేశంలో కాల్పులు జరపగా ఒకరి ప్రాణం గాల్లో కలిసిపోయింది. గ్రామంలో ఒడ్డు పండుగ సందర్భంగా సోదరుల మధ్య తలెత్తిన చిన్నపాటి గొడవ, హత్యకు దారితీసింది. తమ్ముడు క్షణికావేశంలో సొంత అన్నను నాటు తుపాకీతో కాల్చిచంపిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గ్రామంలో ఒడ్డు పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితోపాటు అన్నదమ్ములైన జోగ రాము, జోగ దేముళ్ల కూడా మద్యం సేవించారు. ఈ క్రమంలో ఆవు పెయ్యి, తల్లి దగ్గర పాలు తాగుతుండగా తమ్ముడు దేముళ్ల దానిని అదిలించాడు. దానిని ఎందుకు అదిలించావని అన్న మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య స్వల్ప ఘర్షణ జరిగి చినికి చినికి గాలివానలా మారింది. దేముళ్ళ, తన వద్ద వున్న నాటు తుపాకీతో రాముపై కాల్పులు జరిపారు. దీంతో రాము తీవ్రంగా గాయపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చోడవరంలో ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కె.కోటపాడు సీఐ పైడంనాయుడు, ఇన్చార్జి ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది మంగళవారం సాయంత్రం సంఘటనా స్థలానికి వెళ్లారు. పలువురిని విచారించిన అనంతరం చోడవరం వెళ్లి, రాము మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. నిందితుడు దేముళ్ల పరారీలో ఉన్నట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

## దుర్గమ్మకు 29న భాగ్యనగర్ నుండి బంగారు బోనం

**ఇంద్రకీలాద్రి, జూన్ 18, ప్రభాతవార్త** ఈనెల 29న దుర్గమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తామని హైదరాబాద్‌లోని శ్రీ భాగ్యనగర్ శ్రీ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి కమిటీ సభ్యులు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒకు బుధవారం వినతిపత్రం అందించారు. హైదరాబాద్ నుండి 500 మందితో ఊరేగింపుగా సప్తమాతృకలకు సప్తబంగారు బోనాలను సమర్పిస్తామని బోనాల కమిటీ అధ్యక్షులు జి రాఘవేందర్, ఎంపి గౌడ్ తదితర సభ్యులు పాల్గొని ఇఒ వికె శీనా నాయక్ జూలై 18న విజయవాడ దుర్గమ్మవారి ఆలయం నుండి హైదరాబాద్‌లోని ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు సారె సమర్పణకు రావాలని ఆహ్వానించారు. దుర్గమ్మవారి ఆలయంలో వున్న షాపులవద్ద తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఇఒ వికే శీనా నాయక్ ఆదేశాలిచ్చారు. బుధవారం ఆలయ ఏఇఒ రంగారావు ఈ మేరకు అన్ని షాపులను పరిశీలించి అక్కడ ధరలపట్టిక ఏర్పాటు చేయాలని తెలిపారు. ధరల పట్టిక ఏర్పాటు చేయకుంటే మొదటిసారి రు10వేల జరిమానా, రెండోసారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. భక్తులకు ఐవిఆర్ఎస్ ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్లు వస్తున్నాయని, భక్తుల సంతృప్తి ధ్యేయంగా ఈ చర్య చేపట్టామని ఇఒ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇఒకు ధరలపట్టికకు సంబంధించిన నివేదికను అందించారు. ఇవో మాట్లాడుతూ ధరలవసూళ్ళల్లో పరిస్థితి మారకుంటే తూని కలు, కొలతల శాఖ వారికి లేఖరాసి ఫిర్యాదు చేస్తామన్నారు. భక్తుల సంతృప్తి ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. దుర్గమ్మవారిని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, కొల్లేరు సమస్యపై సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులు రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం దర్శించు కున్నారు. ఆయనతో పాటు కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్, జెఆర్ భట్, సునీల్ లిమాయే, అటవీ, పర్యావరణ శాఖల అధికారులు దర్శించుకున్నారు.



ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు బృందానికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఒ

## విశాఖలో జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి రవాణా సదుపాయాలు

### మానసిక ఒత్తిడిని అధిగమించుటకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలి: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** ఈ నెల 21న విశాఖపట్టణంలో నిర్వహించే జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేకంగా రవాణా సౌకర్యాలు కల్పించామని ఉత్సాహవంతు వెళ్ళ వచ్చునని వారికి రవాణా తో పాటు భోజన, బస వసతి కల్పిస్తామని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని పాదాల చెంత రాజగోపురం పచ్చిక బయళ్ళపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆలయ ఇఒ,మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు రాజకీయ నాయకులు హాజరు కాగా సుమారు 2వేల మందితో యోగా సాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు వివిధ ఆశనాలు,సాధన చేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మానసిక వత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరు యోగా ప్రతి రోజూ ఒక గంట పాటు సాధన చేయాలని పిలుపు నిచ్చారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విజన్ పిలుపుకు నేడు తాను యోగా సాధన చేస్తుంటే అర్థవమైందన్నారు. ఆయన ఆలోచనలు ఎప్పుడూ విన్నూత్నంగా ఉంటాయన్నారు. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు గిన్నిస్ బుక్‌లో నిలిచిపోతారన్నారు. జిల్లాలో 9లక్షల మంది యువత,యువకులు,వృద్దులు ఉన్నారని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.



శ్రీకాళహస్తిలో అధికారులతో యోగా సాధన చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ తదితరులు

# తిరుమల సమాచారం


## అలిపిరిలో అధునాతన సాంకేతిక స్కానర్లు

### - జిఎంఆర్ రాక్షా ప్రతినిధులతో టిటిడి ఇఒ, అదనపు ఇఒ



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న యాత్రికుల సంఖ్య,వాహనాలు పెరిగిపోతున్న తరుణంలో అలిపిరి తనిఖీ కేంద్రంలో అధునాతన సాంకేతిక స్కానర్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక స్కానర్లు తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా యాత్రికుల వాహనాలు, లగేజీలను మరింత త్వరగా తనిఖీ చేసేందుకు రెండు లేన్లలో మరింతమంది అదనపు భద్రత సిబ్బందిని నియమించేందుకు అనుమతించారు. అలిపిరి తనిఖీకేంద్రం బలోపేతం, రానున్నరోజుల్లో యాత్రికుల సంఖ్యపెరిగినా లగేజీ తనిఖీలు, వాహనాల తనిఖీలు వేగంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, యంత్రాలు అవసరంపై బుధవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో సమీక్షించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, రాక్షా సిఇఒ అమిత్‌దార్, సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, ఇఇ వేణుగోపాల్, రవాణా జిఎం శేషారెడ్డి, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సదాలక్ష్మి, సురేంద్రతో కలసి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. అలిపిరిలో తనిఖీ సమయంలో క్రాస్ ఓవర్‌లను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఉన్నలగేజీ స్కానర్‌ల స్థానంలో అధునాతన సాంకేతిక స్కానర్లు ఏర్పాటుచేయాలని, లగేజీ స్కానింగ్ వేగవంతంగా చేపట్టేందుకు అదనపు లగేజీ స్కానర్‌లు పెంచాలని, లగేజీ కన్వేయర్ బెల్ట్‌ను పెంచి భద్రత సిబ్బంది అప్రమత్తంగా తనిఖీచేయాలని సూచించారు. తనిఖీ సమయాన్ని తగ్గించేందుకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు.

## ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు బుధవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ అనిదృత్ 10లక్షలు రూపాయలు డిడిని అందించారు. దాత తరపున ఆయన ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలోని టిటిడి అదనపు ఇఒ కార్యాలయంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి 10,00,116రూపాయలు డిడిని విరాళంగా అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి:ప్రముఖులు



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఎంపి అప్పలనాయుడు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్, రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వామి ఆశీస్సులందుకున్నా: తెలంగాణ మంత్రి లక్ష్మణకుమార్



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలంగాణమంత్రి లక్ష్మణకుమార్ తెలిపారు. తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా తనకు మంత్రి పదవి రావడంతో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకుని ఆశీస్సులందుకోవడానికి వచ్చానన్నారు. బుధవారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకున్నానని, ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా పాలనసాగించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. తెలంగాణప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మంత్రిగా తనవంతు ప్రజలకు సేవలందిస్తానన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వంపాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, పుష్కలంగా వర్షాలు కురుస్తుండటంతో రైతాంగం ఆనందంగా ఉన్నారన్నారు. మంత్రి హోదాలో తొలిసారిగా తిరుమలకు వచ్చిన లక్ష్మణకుమార్ అనుచరులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతి విమానాశ్రయానికి తిరుమలేశుని పేరు శుభపరిణామం

### - మాజీ ఎంపి విజయసాయిరెడ్డి



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్దిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పేరుతో తిరుపతి(రేణిగుంట)అంతర్జాతీయ విమానాశ్రయం ఉండాలని కోరుకోవడం మంచి నిర్ణయమని మాజీఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికే పేరుమార్పు జరిగి ఉండాలని, తాజాగా రాష్ట్రంలోని కూటమిప్రభుత్వం టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయం శుభపరిణామమన్నారు. కేంద్రానికి టిటిడి పాలకమండలి ప్రతిపాదనలు కూడా పంపడం పై ఆయన సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయానికి మద్దతు ప్రకటించారు. తిరుపతి విమానాశ్రయానికి "శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయం' 'గా మార్పుకు సిఫార్సులు చేయడం నిజంగా దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందన్నారు.

## జగన్ పర్యటనలో అడుగడుగునా ఆంక్షలు.. పల్నాడులో ఉత్కంఠ

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలకు అడ్డంకులు సృష్టించేందుకు కొత్త ప్లాన్‌తో ప్రభుత్వం ముందడుగు వేసింది. జగన్ బుధవారం పల్నాడు జిల్లా పర్యటనకు వెళ్తున్న తరుణంలో ఆయన పర్యటనపై పోలీసులు ఒకింత ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనపై పోలీసుల సాయంతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేసిందనే వ్యాఖ్యాలు వినవస్తున్నాయి. మాజీ సిఎం జగన్ పల్నాడు జిల్లా రెంటళ్లపాడు పర్యటన సందర్భంగా పోలీసులు పలు ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనకు కేవలం వంద మంది మాత్రమే రావాలంటూ పోలీసులు ఆంక్షలు విధించారు. కేవలం మూపడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తామని పల్నాడు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

19-6P□g7exHMNWJQE.qxd:19-6P□g7exHMNWJQE.qxd 01/01/01 8:03 AM Page 1



# భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా

## సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడలో యోగాంధ్ర సభలో ప్రసంగిస్తున్న మంత్రి దుర్గేష్

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయుల వారసత్వ సాంస్కృతిక సంపదైన యోగాను నేడు యావత్ ప్రపంచ అనుసరిస్తోందని, తద్వారా సమగ్రమైన ప్రశాంతమైన సంతృప్తికరమైన జీవనశైలి వైపు పయనించే అవకాశం ఉందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హా జరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 520 మంది పోటీల్లో పాల్గొనగా విజేతలుగా ఎంపికైన 193 మందికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని, విజేతలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధనం భాగం కావాలని సూచించారు. భారతదేశ వారసత్వ , సాంస్కృతిక సంపద యోగా అని తెలుపుతూ ఇటీవల తాను బెర్లిన్ కు పర్యాటక పర్యటనకు వెళ్లినపుడు అక్కడి ఇన్వెస్టర్లను ఆకర్షించే క్రమంలో ఏపీకి ఉన్న ప్రత్యేకతను వారు గుర్తించి సంబంధిత అంశంపై తనతో చర్చించారని తెలిపారు. 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో యోగా, వెల్ నెస్ సెంటర్లు వృద్ధి చేయాలని యూరోపియన్లు తనకు సూచించినట్లు మంత్రి వివరించారు. యోగాకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానముందన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూసించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి అన్ని రంగాల్లో ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి నుండి రక్షణ పొందేందుకు, ఆరోగ్యమయ జీవితానికి యోగా మంచి సాధనమన్నారు. తాము చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలు యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రోత్సహిస్తున్నా మన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025 ను రాష్ట్రప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు.

# లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

**విజయవాడ,జూన్18ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్యరంగా విశ్వవిద్యాలయం(ఎపీ) , ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి లాం ఫారంలో జూన్ ప్రస్తుతం న ఎల్.సి ఎ-625, ఎల్.సి ఎ-657 మరియు ఎల్.సి.ఎ643 మిరప రకాల ఫౌండేషన్ విత్తనం అమ్మనున్నట్లు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ తెలిపారు. ఎల్. సి ఎ-643 రకం పచ్చిమిర్చికి, ఎండు మిర్చికి అనువైన రకము. కాయలు లేత ఆకుపచ్చ రంగులో పొడవుగా (1314 సెం.మీ) ఆకర్షణీయంగా ఉంటాయి. కాయలు ఎండిన తరువాత కొంచెం ముడత కలిగి ఆకర్షణీయమైన ఎరుపు రంగు కలిగి, బ్యాడగి రకం వలె ఉంటాయి. బాగా బెట్టను తట్టుకొంటుంది, కొంతవరకు జెమిని వైరస్ ను కూడా తట్టుకొంటుంది. అంతే కాక నల్లతామర పురుగు ఉధృతి ఉన్న కూడా, కొద్ది పాటి పురుగు మందుల పిచికారితో, అధిక దిగుబడినివ్వ కలిగిన రకము.ఎల్. సి ఎ-625 రకము ఎండు మిరపకు అనువైన ఈ రకం, మొక్కలు బలిష్టమైన కొమ్మలతో ఎత్తుగా పెరుగుతాయి. కణుపులు దగ్గరగా ఉండి, కాపు చిక్కగా ఉంటుంది. ప్రధాన పొలంలో నేరుగా ఎద పెట్టడానికి మిక్కిలి అనువైన రకం. కాయలు సన్నగా, మధ్యస్థ పొడవుతో (810 సెం. మీ ) ఉంటాయి. తేజ రకాన్ని పోలి ఉంటాయి. పచ్చి కాయలు ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. సూటి రకాలలో కెల్లా అధిక ఘాటు (45000-50000 ఎస్. హెచ్. యు) మరియు మంచి ఆకర్షణీయమైన ఎరుపు రంగు (6065 ఎ.ఎస్.టి.ఎ) కలిగిన రకం. కాయ తోలు పలచగా ఉండి, అధిక ఘాటు వలన కాయకుళ్ళు తెగులును కొంతవరకు తట్టుకొని, తాలు కాయలు చాలా తక్కువగా వస్తాయి.ఎల్. సి ఎ-657 రకము తొలకరి తరువాత నేరుగా ఎద పెట్టుకోవడానికి అనువైన జెమిని వైరస్ ను తట్టుకునే రకం. మొక్కలు ఎత్తుగా, దృఢ మైన కాండంతో నిటారైన కొమ్మలు కలిగి, బలమైన వేరు వ్యవస్థను కలిగి ఉంటాయి. కాయలు పొడవుగా (1112 సెం.మీ), ముదురు ఆకుపచ్చ రంగులో ఉండి పండినప్పుడు ముదురు ఎరుపు రంగుతో తెల్లటి తొడిమ కలిగి ఆకర్షణీయంగా ఉంటాయి. కాయలు అధిక ఘాటు (50,00055,000 ఎస్. హెచ్. యు), మంచి రంగును కలిగి ఉంటాయి. అధిక బెట్టను తట్టుకునే రకం. విత్తనాలు కొనదలచిన రైతులు నేరుగా ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానము, లాం ఫారంలో జూన్ 16 వ తేదీ మొదలు, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు విత్తనము లభ్యత వున్నంత వరకు పొందవచ్చును. ( రెండవ శనివారం, ప్రతి ఆదివారం శెలవు దినములు). ఈ సందర్భంగా ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానము అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ గారు మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫారం నందు మాత్రమే పొందగలరని, అవే పేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లైతే రైతులు వాటిని ఖరీదు చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశార సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 99898 09554 / 9440592982. ఈ అవకాశాన్ని రైతులు పద్వినియోగం చేసుకోవాలని పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ తెలిపారు.

# మాట నిలబెట్టుకున్న నారా లోకేష్, మాజీ ఎంపిపి వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో వైఎస్సార్సీపీ కార్యకర్తల దాడిలో దారుణహత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చడంతోపాటు ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెలనెలా ఆర్థికసాయం అందజేస్తానన్న హామీని నెరవేర్చారు. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనిని ఓర్చుకోలేని వైఎస్సార్సీపీ గూండాలు అప్పటి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చిచంపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బాలకోటిరెడ్డి హత్యకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మే 21వ తేదీన బాలకోటిరెడ్డి కుటుంబసభ్యులను మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం మంత్రి తక్కువ సమయంలోనే సాయం అందచేశారు గతంలోనే బాలకోటిరెడ్డి కుటుంబాన్ని కలిసిన మంత్రి నారా లోకేశ వారికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు. హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్థికంగా ఆదుకుంటానని వారికి లోకేశ్‌హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆ హామీని లోకేశ్ నెరవేర్చారు.

# దివ్యదర్శనం టోకెన్ కష్టాలు తీరేదెన్నడు?

## పురావస్తుశాఖ అనుమతులకోసం టిటిడి నిరీక్షణ!



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ కాలినడకన శ్రీవారిమెట్టుమార్గంలో తిరుమలకు చేరుకునే భక్తులసౌలభ్యం కోసం జారీచేస్తున్న దివ్యదర్శనం టోకెన్లు శ్రీనివాసమంగాపురంలో కౌంటర్లు ఏర్పాటు మరింత సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ ఆలయంప్రాంగణంలో విశాలమైన స్థలం కూడా ఉంది. ఇప్పటికే ఇక్కడ టోకెన్ జారీ కౌంటర్లు ఏర్పాటుచేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ శ్యామలరావు పురావస్తుశాఖకు లేఖరాశారు. ఈ లేఖ చేరినా అనుమతులు రావడానికి మరికొంత ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ మార్గంలో రోజుకు 4వేలనుండి 5వేల దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తున్నారు. గతంలో శ్రీవారిమెట్టుమార్గంలోనే మొదట్లో టోకెన్లు అందుకున్న భక్తులు 1,200మెట్ల వద్ద స్కానింగ్ చేసుకుని,ముద్ర(స్టాంప్)వేసుకుని కొండకు చేరుకోవాల్సి ఉంది. అయితే గతంలో శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులను ఆటోడ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లు మాయమాటలతో నమ్మించి అధికఛార్జీలతోబాటు ఉచిత టోకెన్లకు డబ్బులు వసూలుచేసేవారని ఫిర్యాదులు రావడంతో మెట్లమార్గంలో కౌంటర్లు మూసివేశారు. తాత్కాలికంగా ఈ టోకెన్లుజారిని తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేశారు. అక్కడ నాలుగుకౌంటర్లలో రోజువారీగా మూడువేల నుండి ఐదువేల దివ్యదర్శనం టోకెన్లు జారీ అవుతున్నాయి. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు శ్రీవారిమెట్టువరకు ఉచితంగా ప్రయాణించేలా బస్సులు ఏర్పాటుచేశారు. అయినా చాలామంది భక్తులు శ్రీనివానమంగాపురం నుండి తిరుపతి అలిపిరి వరకు వచ్చి నిరీక్షించి టోకెన్లు అందుకునేందుకు అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసమంగాపురం ఆలయం వద్ద కౌంటర్లు ఏర్పాటుచేసి దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తే బావుంటుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడకు కర్నాటకరాష్ట్రం బెంగుళూరు,మైసూరు, తమిళనాడు వేలూరు,తిరు వణ్ణామలై, కుప్పం, చిత్తూ రు, అనంతపురం, మదనపల్లి వైపునుండి వచ్చే యాత్రికులు శ్రీవారిమెట్టు మార్గంలోనే కాలినడకన తిరుమలకు వస్తుంటారు. ఇలా రోజువారీగా 10వేల మంది వరకు యాత్రికులు ఈ ప్రాంతాల నుండి చంద్రగిరి శ్రీనివాసమంగాపురం మీదుగా శ్రీవారిమెట్టుమార్గంలో తిరుమలకు చేరుకు నేందుకు చూస్తుంటారు. ఇప్పుడు ఇంతమంది యాత్రికులు అలిపిరికి చేరుకుని టోకెన్లు అందుకోవడం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ టోకెన్లుజారీ కౌంటర్లను త్వరగా శ్రీనివాసమంగాపురం ఆలయంలో ఏర్పాటుచేస్తే బావుంటుందని చెబుతున్నారు. టిటిడి ఆధ్వర్యంలోని శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ స్వామివారికి రోజువారీగా జరిగే సేవలు,పూజలకు సంబంధించి దర్శన టిక్కెట్లు జారీ కౌంటర్లు ఆలయంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ ప్రత్యేక శిబిరంలో రెండు కౌంటర్లు ఏర్పాటుచేసిన టిటిడి భక్తులకు ఆయా సమయాల్లో సకాలంలో టిక్కెట్లు ఇస్తుంటారు. ఇక ఇప్పుడు కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీకి ప్రత్యేకంగా క్యూలైన్లతోబాటు ఆలయం ప్రాంగణంలోనే కౌంటర్లు ఏర్పాటు దిశగా చూస్తున్నారు. ఈ పనులు టిటిడి ఇప్పటికే చేపట్టినా పురావస్తుశాఖ నుండి అనుమతులు కోసం విజ్ఞప్తి చేసింది. టోకెన్లు కౌంటర్లను వీలైనంత త్వరలోనే శ్రీనివాసమంగాపురం ఆలయానికి తరలించే అవకాశాలు ఉన్నాయి. పురావస్తుశాఖ అనుమతులు వస్తే వెంటనే టోకెన్లు జారీని టిటిడి ప్రారంభించేందుకు సన్నాహాలు చేసింది. దీనివల్ల భక్తులు దోపిడీకి గురికావడం ఉండదు. దళారీలను నమ్మాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో జారీఅవుతున్న దివ్యదర్శనం టోకెన్లు కౌంటర్లను శ్రీనివాస మంగాపురం మార్పుచేసే వరకు అలిపిరిలోనే భక్తులు టోకెన్లు పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరుప్రెదవేగి, జూన్, 18:** ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షి ంచారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిద్యీకరణ ఆయిల్ పామ్ లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్ లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీర్ఘంగా ఆయిల్ ఫామ్ పంటసాగుపై సమీక్షి ంచడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్థానం నుంచి 3 వ స్థానంకు తీసుకువెళ్లేందుకు కృషిచేస్తున్నా మన్నారు. జిడిపి పెరిగేందుకు ఉధ్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై గౌ. ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్ గా నిర్ణయించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రబాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుతు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తర్ణాధికారులతో పాటు ప్రధానమైన 5 ప కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించా మన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్ కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు.

# హీలియం గ్యాస్ పెట్టుకుని వ్యక్తి ఆత్మహత్య

## ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ లేఖ

**సైబరాబాద్ ప్రతినిధి, జూన్ 18 ప్రభాతవార్త:** తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకుని, హీలియం గ్యాస్ పెట్టు కుని చార్టెడ్ అకౌంటెంట్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో బుధ వారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ ఘట నకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్‌జిల్లా వాడి మండలం ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన నిమ్మల సురేష్ రెడ్డి (28) గత కొంతకాలంగా చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తూ తన అన్నతో కలిసి మణికొండలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 16న అక్క దగ్గరకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటిలో నుండి బయటకు వెళ్లాడు. అదేరోజు గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీకి వచ్చిన సురేష్ రెడ్డి ఓ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో గదిని అద్దెకు తీసుకున్నాడు. ఒక్కరోజుకే గదిని అద్దెకు తీసుకున్న అతను రెండవ రోజు కూడా ఉండేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో బయటకు వెళ్లిన అతను హీలియం గ్యాస్ సిలిండర్ తీసుకుని గదికి వెళ్లాడు. గత కొంతకాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్న సురేష్ ఆ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు



సురేష్ రెడ్డి (ఫైల్ )



హీలియం గ్యాస్

పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్ రాసి తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకుని అందులో హీలియం గ్యాస్ పెట్టుకుని సురేష్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులుసూసైడ్ లేఖను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# విశ్రాంత ఉద్యోగిని హనీట్రాప్ చేసిన సైబర్‌నేరగాళ్లు

## కుటుంబ సమస్యలంటూ ఫేస్‌బుక్‌లో చాటింగ్

## బాధితుడి నుంచి 38.73లక్షలు వసూలు

**హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త:** నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి(70)ని సైబర్ నేరగాళ్లు హనీ ట్రాప్ చేసి రూ.38.73 లక్షలు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధుడికి ఫేస్‌బుక్‌లో ఓమహిళ పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టారు. తండ్రి తమను వదిలేసి వెళ్లిపో యాడని, తల్లి టైలర్ వృత్తి చేస్తోందని పరిచ యం చేసుకున్నారు. చాటింగ్ చేసేందుకు ఇం టర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని కేబుల్ ఆపరేటర్ నంబర్ ఇచ్చారు. దీంతో ఆమె ఇచ్చిన నంబర్‌కు ఫోన్ చేసి మాట్లాడిన బాధితుడు రూ.10వేలు పంపించాడు. అనంతరం మహిళ నుంచి ఫేస్ బుక్ స్పందన లేకపోవడంతో కేబుల్ ఆపరేటర్‌తో బాధితుడు చాటింగ్ చేశాడు. సదరు మహిళ జబ్బు పడిందని, ఆస్పత్రిలో ఉందని చెప్పడంతో రూ.10లక్షలు పంపిచాడు. ఆతర్వాత క్రెడిట్ ద్వారా రూ.2.65 లక్షలు చెల్లించాడు. కొన్ని రోజుల తర్వాత మహిళ దుబాయి వెళ్లిపోయిందని, ఆమె కాంటాక్ట్స్ ఏమీ లేవని కేబుల్ ఆపరేటర్ బాధితుడికి చెప్పాడు. తన తల్లి, సోదరి మీతో మాట్లాడాలని అనుకుంటున్నారని కేబుల్ ఆపరేటర్ చెప్పగా సరే అన్న బాధితుడు వారితో చాటింగ్ చేశాడు. అనంతరం తల్లి, మైనర్ చెల్లితో చాటింగ్ చేశావని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని కేబుల్ ఆపరేటర్ బెదిరించాడు. ఈ విషయాన్ని సెటిల్ చేసుకోవాలని పోలీస్ కానిస్టేబుల్ పేరుతో ఓ సందేశం బాధితుడికి వచ్చింది. బాలిక చదువు, తల్లి డ్వాక్రా రుణం చెల్లింపు నిమిత్తం రూ.12.5లక్షలు బాధితుడు చెల్లించాడు. సెటిల్ చేసిన కానిస్టేబుల్, ఎస్సైకి రూ. లక్ష ఇచ్చాడు. కొత్త ఎస్సైని వచ్చానని కేసు అవ్వకుండా ఉండాలంటే రూ.10లక్షలు ఇవ్వాలని మరో వ్యక్తి డిమాండ్ చేశాడు. దీంతో భయపడిన బాధి తుడు రూ. 7లక్షలు పంపించాడు. ఇలా మొత్తం రూ.38.73 లక్షలు బాధితుడి నుంచి సైబర్ నేరగాళ్లు కాజేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి: ఆర్.కృష్ణయ్య

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సెన్సెక్స్ జీవోను తక్షణమే మార్చాలి: విహెచ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 18, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ ఆధ్వర్యంలో 42శాతం రిజర్వేషన్ల హామీల అమలుకై మహా దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఆర్.కృష్ణయ్యతో పాటు కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హనుమంతరావు, సీపీఐ నాయ కులు నారాయణ, మాజీ స్పీకర్ మధు సూదనా చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ల అమలులో అయోమయానికి గురిచేస్తోందని ఆరోపించారు. కేంద్రానికి పంపామని రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవటం సమంజసం కాదని, రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, ఆద ర్శంగా నిలవాలని సూచించారు. వి.హనుమంత




బుధవారం జరిగిన మహాదీక్షలో నినాదాలు చేస్తున్న వివిధ పార్టీల నేతలు

రావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలుచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ, రేవం త్‌రెడ్డిలు అగ్రవర్ణాలు అయినప్పటికీ బీసీల గురించి ఆలోచన చేస్తున్నారని, ప్రధాని మోదీ బీసీ అయినప్పటికీ బీసీల సంక్షేమం గురించి పట్టించుకోవటం లేదని ఆరోపించారు. నిన్న కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రకారం క్యాస్ట్‌వైజ్ సెన్సెక్స్ కాకుండా కేవలం సెన్సెక్స్ అంటే బీసీ లకు న్యాయం జరగదని, తక్షణమే ఆ జీవోను మార్చాలని కుల జన గణన జరిగే విధంగా జీవో చేయాలని డిమాండ్ చేశారు.

# అమెరికా కాన్సస్ స్టేట్ వర్సిటీతో వ్యవసాయ వర్సిటీ అవగాహన

## ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఉపకులపతి అల్దాస్ జానయ్య, ప్రొ.వరప్రసాద్

**అత్తాపూర్ జూన్18,ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీతో ఎంతో కాలంగా ఉన్న సత్సంబంధాలను 12 ఏళ్ల విరామం తరవాత పునరుద్ధరించుకొంది. బుధ వారం పిజెటిఎయు పరిపాలన భవనంలో జరిగిన ఓ కార్యక్రమంలో కాన్సస్ విశ్వవిద్యాలయం ప్రముఖ ప్రొఫెసర్, పంటల పరిశోధనా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ వి.వరప్రసాద్,పిజె టిఎయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా అల్దాస్ జానయ్య మాట్లాడుతూ 1964లో ప్రస్తుత వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైన సమయంలో కాన్సస్ విశ్వవిద్యాలయం సహకరించిందని వివరించారు. అదేవిధంగా 70 ఏళ్ల క్రితం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళా శాల, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని 17 మంది ప్రొఫెసర్లకు పీహెచ్ డి చేసే అవకాశం కల్పించి మానవ వనరుల అభివృద్ధికి సాయం చేసిందని జానయ్య తెలిపారు. పునరుద్ధరిం చుకున్న ఒప్పందం ప్రకారం ఇటీవల పిజెటిఏయు లో ఏర్పాటుచేసిన డిజిటల్ వ్యవసాయ కేంద్రం, సహజ వనరులు, పర్యావరణ కేంద్రానికి సంబం ధించిన పరిశోధనాంశాలకు కాన్సస్ విశ్వవిద్యా లయం పూర్తి సహకారం అందిస్తుందని జానయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్ విద్యాసాగర్, అధికారులు, పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# కొమ్మిడి సుగుణ మృతికి మంత్రి సీతక్క సంతాపం

**హైదరాబాద్ జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర వనిత కొమ్మిడి సుగుణ మృతి పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతాపం ప్రకటించారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుగుణ మహిళా చైతన్యం,సమానహక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప త్యాగశీలి అని మంత్రి ఆమె సేవలను గుర్తు చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్రాహ్మణపల్లిలో జన్మించిన సుగుణ చిన్న వయసులోనే భువనగిరి ఆంధ్ర మహాసభలో వాలంటీర్‌గా పని చేశారన్నారు.

# ఫీఫా క్లబ్ వరల్డ్ కప్‌లో రివర్ ప్లేట్ విజయం



**న్యూఢిల్లీ:** ఫీఫా క్లబ్ ప్రపంచ కప్‌లో రివర్ ప్లేట్ 3-1 తేడాతో టోర్నమెంట్‌ను విజయంతో ప్రారంభించింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఆతిథ్యం ఇచ్చిన ఫీఫా క్లబ్ ప్రపంచ కప్-2025లో భాగంగా బుధవారం అర్జెంటీనా ప్రతినిధి రివర్ ప్లేట్ మరియు జపాన్ జట్టు ఉరావా రెడ్ డైమండ్స్ సియాటిల్‌లోని లుమెన్ ఫీల్డ్‌లో ఒకదానికొకటి తలపడ్డాయి. 12వ నిమిషంలో ఫకుండో కొలిడియో గోల్ చేయడంతో రివర్ ప్లేట్ 1-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈ ఫలితంతో మొదటి అర్ధభాగం ముగియగా, 48వ నిమిషంలో, ఉరావా రెడ్ డిఫెన్స్‌లో జరిగిన పెద్ద తప్పిదానికి సద్వినియోగం చేసుకున్న సెబాస్టియన్ డ్రూస్సీ, తన తలతో బంతిని నెట్‌లోకి పంపి, తేడాను 2కి పెంచాడు. మ్యాచ్ 58వ నిమిషంలో, యుసుకే మాట్సువో పెనాల్టీ గోల్‌తో స్కోరును 21కి తీసుకువచ్చాడు. 73వ నిమిషంలో, మార్కోస్ అకునా ఉపయోగించిన కార్నర్ కిక్‌లో, మాక్సిమిలియానో మెజా హెడర్‌తో నెట్‌ను కొట్టి అర్జెంటీనా జట్టుకు మళ్లీ 2విభిన్న ఆధిక్యాన్ని అందించాడు. మిగిలిన నిమిషాల్లో ఇతర గోల్స్ లేనప్పటికీ, రివర్ ప్లేట్ 3 పాయింట్లతో టోర్నమెంట్‌ను ప్రారంభించింది.

# మహిళల టి20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల

## 2026 జూన్ 14న భారత్, పాక్ మధ్య హైటెన్షన్ మ్యాచ్



**న్యూఢిల్లీ:** మహిళల టి20 ప్రపంచకప్-2026 షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు దీనికి సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంగ్లండ్ వేదికగా 2026 జూన్ 12వ తేదీన ఈ టోర్నమెంట్ ప్రారంభంకానుంది. తొలిసారిగా ఈ టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్‌లతో పాటు గ్లోబల్ క్వాలిఫయర్స్ ఫలితాల ఆధారంగా మరో నాలుగు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తాయి. జూన్ 12వ తేదీన తొలి మ్యాచ్ ఆతిథ్య ఇంగ్లండ్, శ్రీలంక మధ్య జరగనుంది. టోర్నమెంట్‌లో గ్రూప్1లో ఇండియా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, పాకిస్థాన్ ఉన్నాయి. గ్లోబల్ క్వాలిఫయర్‌లో అర్హత సాధించిన జట్లు ఈ గ్రూప్‌లో చోటు దక్కించుకుంటాయి. లీగ్ దశలో జూన్ 14 నుంచి 28 వరకూ ఇండియా ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో తొలి మ్యాచ్‌లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇక టోర్నమెంట్ సెమీఫైనల్స్ జూన్ 30, జూలై 2 తేదీల్లో ఓవెల్ వేదికగా జరుగుతాయి. లార్డ్స్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. టి20 ప్రపంచకప్ 2026లో ఇండియా షెడ్యూల్ చూస్తే జూన్ 14న ఇండియా వర్సెస్ పాకిస్థాన్, 17న ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, 21న ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా, 25న ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, 28న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లు ఉన్నాయి.

# ఆసియా కప్: ఫైనల్స్‌కు భారత్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026లో పురుషుల మరియు మహిళల ఫైనల్స్‌కు భారత కాంపౌండ్ ఆర్చర్లు దూసుకుపోయారు. ఆసియా కప్ లెగ్ 2లో భారత జూనియర్ కాంపౌండ్ ఆర్చరీ జట్టు తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కొనసాగిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఈవెంట్‌లో యువ భారత ఆర్చర్ల నైపుణ్యం, స్థిరత్వం మరియు రికార్డు స్థాయి ప్రదర్శనలు కనిపించాయి. కుశాల్ దలాల్ పురుషుల ఫైనల్లోకి దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌కు చెందిన హిము బచ్చర్‌పై 147-143 తేడాతో విజయం సాధించి టాప్ సీడ్ కుశాల్ దలాల్ పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో స్థానం సంపాదించాడు. ఈ రౌండ్లలో అతని స్థిరమైన షూటింగ్ ఇప్పటికే పురుషుల విభాగంలో



భారత్‌కు కనీసం రజత పతకాన్ని ఖాయం చేసింది. మరో సెమీఫైనల్‌లో, 10వ సీడ్‌గా ఎలిమినేషన్ రౌండ్లలోకి ప్రవేశించిన భారత్‌కే చెందిన సచిన్ చెచీ, ఆస్ట్రేలియాకు చెందిన జాషువా మాచన్ చేతిలో ఓడిపోయాడు. చెచీ ఇప్పుడు కాంస్య పతకం కోసం బంగ్లాదేశ్‌కు చెందిన బచ్చర్‌తో పోటీ పడనున్నాడు. ఇక మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో ఆల్ ఇండియన్ ఫైనల్ మహిళల కాంపౌండ్ ఆర్చరీలో భారత్ యొక్క బలమైన స్థానం షణ్ముఖి బుడ్డే మరియు తేజల్ సాల్వే ఫైనల్‌కు చేరుకుని, ఈ విభాగంలో భారతదేశానికి స్వర్ణం మరియు రజతం రెండూ లభించేలా చేశారు. 706 అర్హత స్కోరుతో టాప్ సీడ్ షణ్ముఖి, సెమీఫైనల్లో ఇండోనేషియాకు చెందిన యురికే నినా బోనిటా పెరీరాను 145-139 తేడాతో ఓడించింది. అలాగే క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 700 పాయింట్లు సాధించిన రెండవ సీడ్ తేజల్ సాల్వే, మలేషియాకు చెందిన ఫాతిన్ నూర్ఫతేహ్ మట్ సల్లెహ్‌ను 147-142 తేడాతో ఓడించి ఫైనల్ లైనప్‌ను పూర్తి చేశాడు. ఈటోర్నమెంట్ ప్రారంభంలో, భారత జట్టు జూనియర్ కాంపౌండ్ విభాగంలో రెండు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది. షణ్ముఖి, తేజల్ మరియు తనిష్క తోకల్‌లతో కూడిన మహిళల కాంపౌండ్ జట్టు మొత్తం 2101 పాయింట్లతో కొత్త ప్రపంచ రికార్డును నమోదు చేసింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో, కుశాల్, షణ్ముఖి అర్హతలో 1420 పాయింట్లతో మరో ప్రపంచ రికార్డును సృష్టించడం ద్వారా భారత్ కీర్తికి జోడించారు.



ఆట

# ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో.. భారత్ స్టార్లకు రికార్డుల ఛాన్స్

## శుభ్‌మన్ కెప్టెన్సీపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. తొలి టెస్టు మ్యాచ్ 20 నుంచి 24 వరకు లీడ్స్‌లో జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లాండ్ చేరుకున్న టీమ్‌ఇండియా ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన తరువాత భారత జట్టు ఆడనున్న తొలి సిరీస్ ఇదే. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు ఎలా రాణిస్తుందోనన్న అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, సిరాజ్‌లు పలు రికార్డులు అందుకునే అవకాశం ఉంది. టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టుల్లో 2వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు మరో 107 పరుగులు అవసరం. ఇప్పటి వరకు గిల్ 32 మ్యాచ్‌ల్లో 35.05 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఇంగ్లాండ్‌లో గిల్ రికార్డు ఏమంత గొప్పగా లేదు. 6 ఇన్నింగ్స్‌ల్లో 88 పరుగులు మాత్రమే చేశాడు. ఇక టీమ్‌ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టుల్లో 2వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు మరో 202 పరుగులు అవసరం. ఇప్పటి వరకు యశస్వి 19 టెస్టుల్లో 52.88 సగటుతో 1798 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు శతకాలు, 10 అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో 9వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు కేఎల్ రాహుల్ దగ్గరగా ఉన్నాడు. ఇప్పటి వరకు రాహుల్ 215 మ్యాచ్‌ల్లో 8565 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీమ్‌ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ టెస్టుల్లో 3వేల పరుగులు పూర్తి చేసేందుకు మరో 52 పరుగులు అవసరం. ఇప్పటి వరకు పంత్ 47 టెస్టుల్లో 42.1 సగటుతో 2948 పరుగులు చేశాడు. ఇందులో 6 శతకాలు, 15 అర్ధశతకాలు ఉన్నాయి. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఓ ప్రత్యేక మైలురాయిని చేరుకోవాలని చూస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 7వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు జడేజాకు ఇంకా 309 పరుగలు అవసరం. అలాగే పేసర్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల క్లబ్‌లో చేరేందుకు కేవలం 15 వికెట్ల దూరంలో ఉన్నాడు. వీరంతా రాణిస్తే ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అవార్డుల పంట పండించే ఛాన్స్ కలుగుతుంది.

# మహిళల వన్ డే సిరీస్ దక్షిణాఫ్రికాదే

## వెస్టిండీస్‌పై 166 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల వన్ డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బార్బడోస్‌లోని కేవ్ హిల్‌లో నిర్ణయాత్మక మ్యాచ్‌లో వర్ష ప్రభావంతో దక్షిణాఫ్రికా మహిళలు వెస్టిండీస్ మహిళలపై డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 166 పరుగుల భారీ విజయాన్ని సాధించి సిరీస్‌ను గెలుచుకుంది. బుధవారం టాస్ ఓడి దక్షిణాఫ్రికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించి ంది. కానీ లారా వోల్వార్డ్ మరియు టాజ్మిన్ బ్రిట్స్ మధ్య మొదటి వికెట్‌కు 184 పరుగుల ఆధిపత్య భాగస్వామ్యంతో పరిస్థితిని తలకిందులు చేశారు. జైదా జేమ్స్‌పై బౌండరీలు సాధించి, జానిలియా గ్లాస్గో బౌలింగ్‌లో ఒక సిక్స్ మరియు ఫోర్ బాదిన బ్రిట్స్ జట్టు ఈ చొరవను ఆరంభంలోనే అందిపుచ్చుకుంది. బ్రిట్స్,




వోల్వార్డ్ అర్ధ సెంచరీలు చేశారు. ఇద్దరూ కలిసి 100 పరుగుల భాగస్వామ్యాన్ని 13వ ఓవర్‌కు పెంచారు. బ్రిట్స్ 89 బంతుల్లో సెంచరీతో రాణించి, 91 బంతుల్లో 101 పరుగుల వద్ద అఫీ ఫ్లెచర్ చేతిలో, వోల్వార్డ్ 75 పరుగుల వద్ద ఔటయ్యారు. ఫ్లెచర్ కూడా 53 పరుగులకు 3 వికెట్లు పడగొట్టింది. దక్షిణాఫ్రికా తడబడినప్పుడు ఇన్నింగ్స్ మధ్యలో 200 పరుగులకే 1 వికెట్ నష్టానికి 6 వికెట్లకు 264 పరుగులు చేసినప్పటికీ, మారి జాన్ కాప్ దానిని సమర్థంగా ఎదుర్కొంది. ఆమె అజేయంగా 34 పరుగులు చేయడం తో దక్షిణాఫ్రికా 45.5 ఓవర్లలో 6 వికెట్లకు 278 పరుగుల వద్ద నిలిచింది, వర్షంతో ఇన్నింగ్స్‌ను ముందుగానే ముగించింది. డిఎల్ఎస్ ప్రకారం 288 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిండీస్ జట్టు కష్టాల్లో పడింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ హేలీ మాథ్యూస్ 8 పరుగులకే ఔటైంది. మసాబాట క్లాస్ తొలి దశలోనే బౌలింగ్ ప్రారంభించి మొదటి రెండు ఓవర్లలోనే మూడు వికెట్లు పడగొట్టింది, దానికి నోన్కులులెకో మ్లాబా మరో రెండు వికెట్లు జోడించడంతో వెస్టిండీస్ 6 వికెట్లకు 40 పరుగులు చేసింది. ఏడో వికెట్‌కు 65 పరుగులు అందించిన ఆలియా అల్లీన్ (34) మరియు జహ్జారా క్లాక్స్టన్ కొద్దిసేపు పోరాడారు. కానీ క్లాస్ అసోసియేషన్‌ను దెబ్బతీసి 21 పరుగులకు 4 వికెట్లు పడగొట్టింది. వెస్టిండీస్‌ను 27.5 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌట్ చేయడం ద్వారా సిరీస్ విజయాన్ని సాధించాడు.

---

# వాణిజ్యం

# అత్యంత సంపన్న కుటుంబాల్లో అంబానీయే టాప్!

**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోఅత్యంత ధనవంతులుగా అంబానీ కుటుంబం నిలిచింది. అంబానీ కుమారులు ఆకాశ్, అనంత్ అంబానీలు ఒక్కొక్కరు రూ. 3.6లక్షల కోట్ల నికరవిలువతో భారతదేశంలో అత్యంత ధనవంతులుగా నిలిచారు. క్రిసిల్ సహకారంతో దేశంలోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న అత్యంత సంపన్నుల జాబితాను 360 వన్ వెల్త్ తయారు చేసింది. ఈ జాబితాలో అంబానీ కుటుంబమే అగ్రస్థానంలో నిలిచింది మన దేశంలో ఈ నివేదికలో 2,013 మంది భారతీయ సంపద సృష్టికర్తల గురించి వివరించారు. వీరి మొత్తం నికరవిలువ సుమారు రూ.100 లక్షల కోట్లుగా ఉంది. ఈ నివేదిక కనీసం రూ.5 బిలియన్ల నికర విలువ కలిగిన ధనవంతులను పరిగణలోకి తీసుకుంది. వీరిలో వ్యవస్థాపకులు, నిపుణులు, పెట్టుబడిదారులు, టాప్ కంపెనీల వారసులు ఉన్నారు. వీరి సగటు నికర విలువ రూ.14.2 బిలియన్లు. ట్రాక్ చేయబడిన సంపదలో భారతదేశంలోని టాప్50 వ్యాపార సంస్థలు 59శాతం వాటా కలిగి ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్ ప్రైజెస్ మాత్రమే 12 శాతం నియంత్రణలో ఉన్నాయి. ఈ అధ్యయనం ప్రకారం సమగ్ర జాబితాలో కనీసం రూ.500 కోట్ల నికర విలువ కలిగిన 2,013 మంది ధనవంతులు ఉన్నారు. వీరి సంపద దాదాపు రూ.100 లక్షల కోట్లుగా ఉందని వెల్త్ నివేదిక తెలిపింది. దేశంలో 161 మంది వ్యక్తులు రూ.10,000 కోట్లకు మించి ఆస్తులను కలిగి ఉండగా, 169 మంది వ్యక్తులు రూ.5,000 రూ.10,000 కోట్ల మధ్య సంపద కలిగి ఉన్నారని ఈ తాజా అధ్యయనం తెలిపింది. దేశంలోని తిరుగులేని ఆర్థిక కేంద్రంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై అవతరించింది. ముంబైలో దేశంలోనే మొత్తం సంపదలో 40శాతం వాటాను కలిగి ఉంది. ఆర్థిక రాజధానిలో 577 మంది సంపద సృష్టికర్తలు ఉన్నారు. ముంబై తర్వాత న్యూఢిల్లీ, బెంగళూరు వరుసగా 17శాతం, 8శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.బ్యాంకింగ్, టెలికాం, విమానయాన రంగాలు సగటు వ్యక్తిగత సంపదలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఇవి రూ.7,900 కోట్ల నుండి రూ.8,500 కోట్ల వరకు ఉన్నాయి. ఫార్మా స్యూటికల్స్ రంగం ముందంజలోఉంది. దీని తరువాత ఆర్థికపరమైన సేవలు, ఐటీ రంగం ఉన్నాయి. మహిళలు ముందంజలో ఉన్నారు.



# మెటా భారీ ఆఫర్లకు ఓపెన్‌ఏఐ గట్టి షాక్ !

**వాషింగ్టన్, జూన్ 18:** ప్రముఖ టెక్ సంస్థ మెటాపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సంస్థలోని ఏఐ నిపుణులను ఆకర్షించేందుకు మెటా భారీ ఆఫర్లు ప్రకటించిందన్నారు. అత్యధిక వార్షిక ప్యాకేజీతో పాటు, 100 మిలియన్ డాలర్ల వరకు సైన్‌ఆన్ బోనస్‌లను ఆశజూపినట్లు తెలిపారు. తాజాగా తన సోదరుడు జాక్ ఆల్ట్‌మన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెటా తమను పోటీదారుగా భావిస్తోందని శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. అందుకే నిపుణులైన ఇంజినీర్లను ఆకర్షించడానికి 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ.864 కోట్లు) ఇచ్చేందుకు సిద్ధమైందని వెల్లడించారు. అయితే తమ సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తోందని తెలిపారు. దీంతో ఒక్క ఉద్యోగి కూడా మెటా ఆఫర్‌ను స్వీకరించలేదని వివరించారు. భారీ వేతనంతో ఉద్యోగులను ఆకర్షించే మెటా వ్యూహం దీర్ఘకాలికంగా కొనసాగలేదని, డబ్బు మాత్రమే ఏఐ రేసులో విజయాన్ని తెచ్చిపెట్టదన్నారు. మెటా తన ఏఐ లక్ష్యాలను సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇటీవల స్కేల్



ఏఐ మాజీ సీఈఓ అలెగ్జాండర్ వాంగ్ నేతృత్వంలో సూపర్ ఇంటెలిజెన్స్ బృందాన్ని ఏర్పాటు చేసింది. అంతే కాదు ఏఐ కోసం 14 బిలియన్ డాలర్లుపైగా పెట్టుబడి పెట్టింది. మరో వైపు.. ఓపెన్‌ఏఐ, గూగుల్‌డీప్‌మైండ్ నుంచి ప్రతిభావంతుల్ని ఆకర్షించేందుకు మెటా అత్యధిక వేతన ఆఫర్లను అందిస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# 'ఇవి' కారు వాడే వారికి అలర్ట్..

**ముంబై, జూన్ 18:** ఎండలు అధికంగా ఉన్న సమయంలో మీ ఎలక్ట్రిక్ కారును ఫుల్ కండిషన్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా బ్యాటరీ సామర్థ్యం తగ్గే అవకాశం ఉంది. వేసవిలో 'ఇవి' పరిధిని పెంచడానికి నిపుణులు చెప్పే సులభమైన చిట్కాల గురించి మరిన్ని విషయాలను తెలుసుకుందాం. వేసవిలో ఏసీ వాడడం వల్ల బ్యాటరీ వినియోగం పెరుగుతుంది. దూరం ఆదా చేయడానికి, కారును నీడలో పార్క్ చేసి, కారు ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు ప్రీకూలింగ్ ఫీచర్‌ను ఉపయోగించండి. ఏసీను తక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలి లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫ్యాన్‌ను మాత్రమే ఉపయోగించాలి. ఎండలు అధికంగా ఉంటే టైర్ ప్రెజర్ పెరుగుతుంది. ఇది రోలింగ్ నిరోధకతను ప్రభావితం చేస్తుంది. కాబట్టి మీ కారు కంపెనీ సిఫార్సు చేసిన విధంగా టైర్ ప్రెజర్ ఉందని నిర్ధారించుకోవాలి. సరైన టైర్ ప్రెజర్ మైలేజ్‌ను 5 నుండి 10 శాతం పెంచుతుంది. స్పీడ్ డ్రైవింగ్, ఆకస్మిక బ్రేకింగ్ బ్యాటరీని డ్రెయిన్ చేస్తాయి. కాబట్టి కారు వేగాన్ని స్థిరంగా ఉంచాలి. అలాగే పునరుత్పత్తి బ్రేకింగ్‌ను గరిష్టంగా ఉపయోగించుకోవాలి. ఇది బ్యాటరీకి కొంత శక్తిని తిరిగి ఇస్తుంది. క్రూయిజ్ కంట్రోల్‌ని ఉపయోగించడం వల్ల కూడా పరిధి మెరుగుపడుతుంది. బ్యాటరీ టెంపరేచర్ అధిక ఉష్ణోగ్రతలు బ్యాటరీ జీవితకాలం, పరిధిని తగ్గిస్తాయి. కాబట్టి మీ కారు నీడలో లేదా గ్యారేజీలో పార్క్ చేయడం మంచిది.



వాహనంలో బ్యాటరీ థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉంటే దానిని యాక్టివ్‌గా ఉంచాలి. ఛార్జింగ్ సమయంలో బ్యాటరీని 80కి పరిమితం చేయండి. ఎందుకంటే పూర్తిగా ఛార్జ్ చేయడం వల్ల వచ్చే వేడి బ్యాటరీపై ఒత్తిడి పెంచుతుంది. పైకప్పు రాక్‌లు లేదా అదనపు సామగ్రి గాలి నిరోధకతను పెంచుతాయి. ఇలా జరగడం వల్ల మైలేజ్‌పై తీవ్ర ప్రభావం చూపతుంది. వాహనం నుంచి అనవసరమైన బరువును తొలగించడంతో పాటు ఏరోడైనమిక్స్‌ను మెరుగుపరచడం ద్వారా ఈవీ పరిధిని పెంచవచ్చు. వేసవిలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నప్పుడు రాత్రిపూట లేదా తెల్లవారుజామున ఛార్జ్ చేయాలి. బ్యాటరీ వేడెక్కుతుంది కాబట్టి ఫాస్ట్ ఛార్జింగ్‌ను తక్కువగా ఉపయోగించండి. మీ ట్రిప్‌ను ప్లాన్ చేసుకునే ముందు ఛార్జింగ్ స్టేషన్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవాలని సూచిస్తున్నారు.

# కొత్త ఫాస్టాగ్ వార్షిక పాస్ తెచ్చిన కేంద్రం

**న్యూఢిల్లీ, జూన్ 18:** జాతీయ రహదారులపై ప్రయాణం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15 నుంచి ఈ యాన్యువల్ పాస్ అందుబాటులోకి రానుంది. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు ఇది వర్తిస్తుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై ఇది పనిచేస్తుందని నితిన్ గడ్కరీ తెలిపారు. దీని యాక్టివేషన్ కోసం త్వరలోనే ఓ లింక్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాజ్‌మార్గ్ యాప్‌లో ఈ లింక్ అందుబాటులోకి వస్తుందన్నారు. వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ పాస్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని, వివాదాలు తగ్గించేందుకు ఇది ఉపకరిస్తుందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఫైనాన్షియల్, ఆటో స్టాక్స్ రాణించడం సూచీలకు కొంతమేర కలిసొచ్చింది. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం వెలువనుండడంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. రూపాయి మారకం విలువ బంగారం ధర సెన్సెక్స్ ఉదయం 81,314.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,583.30) నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చినప్పటికీ ఎంతో సేపు నిలవలేదు. ఇంట్రాడేలో 81,237.01 81,858.97 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 138 పాయింట్ల నష్టంతో 81,444.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 41 పాయింట్లు కోల్పోయి 24,812.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.48గా ఉంది. టీసీఎస్, అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3397 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం వెలువడనుంది. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల విషయంలో స్పష్టత కోసం ఇన్వెస్టర్లు వేచి చూస్తున్నారు. ఫలితంగా కమోడిటీ మార్కెట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో తక్కువ ట్రేడింగ్ కనిపించింది. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, అంతర్జాతీయ వడ్డీ రేట్లు, రూపాయి బలహీనత వంటి అంశాలు దగ్గరగా గమనించాల్సిన అంశాలు. ఇన్వెస్టర్లు తక్కువ మౌలికత కలిగిన స్టాక్స్‌కు దూరంగా ఉండడం మంచిదని విశ్లేషకులు సూచిస్తున్నారు.



# 16శాతం తగ్గిన రత్నాభరణాల ఎగుమతులు

**ముంబై, జూన్ 18:** మనదేశం నుంచి రత్నాభరనాల ఎగుమతులు ఈ యేడాది మే నెలలో 2,263.42 మిలియన్ డాలర్ల అంటే రూ.19,260.81 కోట్లకు పరిమితమయ్యాయని రత్నాభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి వెల్లడించింది. గతేడాది ఇదే నెలలో ఎగుమతులు 2688.38 మిలియన్ల అంటే రూ.22,414.02 కోట్లతో పోలిస్తే 15.81శాతం పడిపోయాయి. ఇదే నెలలో మన దేశంలోకి రూ.14,393.12 కోట్ల విలువైన రత్నాభరణాలు దిగుమతి అయ్యాయి. గతేడాది ఇదే నెలలో వచ్చిన రూ.16,184.80 కోట్ల కంటే 12.96 శాతం తగ్గాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్ కారణంగా అంతర్జాతీయ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చితి వల్ల డిమాండ్ బలహీనపడిందని, దీనికి తోడు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత ఒత్తిడిని పెంచాయని కూడా అభిప్రాయపడింది. సమీక్షించిన నెలలో కట్ అండ్ పాలిషన వజ్రాల ఎగుమతులు 35.49 శాతం పడిపోయాయి. ప్రధాన మార్కెట్లు అయిన అమెరికా, చైనాలలో డిమార్ తగ్గడంతో వీటి ఎగుమతుల విలువ రూ.12,272 కోట్ల నుంచి రూ.8,889.81 కోట్లకు తగ్గాయి. ఇదే నెలలో కట్ అండ్ పాలిషన చేసిన వజ్రాల దిగుమతులు 38.76శాతం పడిపోయాయి. ముడి వజ్రాల దిగుమతులు 5.46 శాతం తక్కువగా రూ.19,949.36 కోట్ల విలువైన దిగుమతులు జరిగాయి. అమెరికా, చైనా మార్కెట్ల ప్రభావంతో పాటు ధరలు తగ్గిపోవడం, సరఫరా దెబ్బతినడం వంటి అంశాలు వ్యాపారులకు ఇబ్బందిగా పరిణమించాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14